Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 11 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 05-01-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375




## బాబు మోసాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి

**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసే మోసాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని ఎపి మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేశారు. తల్లికి వందనం పథకం అమలు చేస్తామని చెప్పి బాబు మోసం చేశారని మండిపడ్డారు. శనివారం జగన్ మీడియాతో మాట్లాడారు. వాగ్దానాలను తుంగలో తొక్కడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. తాము ఇచ్చే అమ్మ ఒడి పథకాన్ని కూడా చంద్రబాబు ప్రభుత్వం ఆపేసిందని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ రూ. 15 వేలు చొప్పున ఇస్తామన్నారని. కానీ ఇప్పటివరకు ఈ పథకాన్ని అమలు చేయలేదని ధ్వజమెత్తారు. ఈ ఏడాది కూడా పథకాలు అమలు చేయకపోవడంతో కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని జగన్ విమర్శలు గుప్పించారు.

# తమ విధానాలతోనే గ్రామాలలో వికాసం ప్రధాని మోదీ

- పేదరికాన్ని గణనీయంగా తగ్గించామన్న ప్రధాని
- దేశానికి పట్టుకొమ్మలైన గ్రామీణాన్ని పట్టించుకోని గత ప్రభుత్వాలు
- గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘనత బిజెపిదే
- అందుబాటులో పల్లెవాసులకు డిజిటల్, వైద్య సేవలు
- రైతన్నలకు ప్రతి ఏటా మూడు లక్షల కోట్ల ఆర్థికసాయం



**న్యూఢిల్లీ :** దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని అయితే అటువంటి. గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ.. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలతో గ్రామీణ భారతంలో పేదరికం తగ్గిందన్నారు. ఢిల్లీలో నేడు నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ, వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే, దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు

మిగతా 2లో



## ఉత్తరాది రాష్ట్రాలను వణికిస్తున్న చలి

- మంచు తెరల చాటున ఉత్తర భారతం.. రవాణా వ్యవస్థ అస్తవ్యస్తం
- కనిష్ఠ స్థాయికి పడిపోయిన విజిబిలిటీ
- ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పెద్ద సంఖ్యలో విమానాల రద్దు
- కొన్ని ఫ్లైట్స్‌ను దారి మళ్లిస్తున్న ఎయిర్‌లైన్స్
- రైలు సర్వీసులపైనా పొగమంచు ప్రభావం

2

## కేటీఆర్ విచారణకు హాజరవుతారా...?

- ఫార్ములా-ఈ రేస్ కేసులో దూకుడు.
- ఓవైపు ఏసీబీ.. మరోవైపు ఈడీ..



**హైదరాబాద్ :** ఫార్ములా-ఈ రేసు వ్యవహారంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టిన ఏసీబీ, ఈడీ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సమన్లు జారీ చేసింది. జనవరి 6వ తేదీన హాజరు కావాలంటూ ఏసీబీ, జనవరి 7వ తేదీన విచారణకు హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఆదేశించింది. ఈ కేసులో సహ నిందితులుగా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ మాజీ సీఈ బీఎల్ఎన్ రెడ్డిలకు కూడా సమన్లు జారీ చేసింది.కమ్ముకొస్తున్న ఈ-రేసు కేసు.. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎటూ కదలనివ్వకుండా చెక్ పెట్టేస్తోంది. ఒకవైపు నుంచి ఏసీబీ.. మరోవైపు నుంచి ఈడీ తరుముకొస్తున్నాయి. అరెస్టుకు అరడుగు దూరంలో నిలబడ్డారా అనే సందేహాల నడుమ మొన్న క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు కాస్త రిలీఫ్ ఇవ్వగా తాజాగా విచారణకు రావాలంటూ ఏసీబీ నోటీసులివ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. ఆ మర్నాడే ఈడీ

మిగతా 2లో

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు .. ఆరుగురు మృతి



**చెన్నై :** తమిళనాడు రాష్ట్రం విరుదునగర్ జిల్లా సత్తూరు సమీపాన ఉన్న బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. ఈ పేలుడులో ఆరుగురు కార్మికులు మృతి చెందారు. మరో ఏడుగురు గాయపడ్డారు. పేలుడు ధాటికి ఆరు ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాద వార్త తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని శిథిలాల్లో చిక్కుకున్న ఒకరిని రక్షించారు. అయితే ఆయన కూడా చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మృతి చెందాడు.సత్తూరు సమీపాన ఉన్న అప్పయ్య నాయకన్‌పట్టిలోని సాయినాథ్ అనే ప్రైవేట్ పటాసులు ఫ్యాక్టరీలో ఈ ఘటన చోటు చేసుకుంది. బాణాసంచా తయారీ సమయంలో షార్ట్ సర్క్యూట్ తో పేలుడుకు కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. పేలుడు ధాటికి నాలుగు గదులు నేలమట్టమయ్యాయి. అందులో పనిచేస్తున్న

మిగతా 2లో

## ఎపిలో రూ.700 కోట్ల ల్యాండ్ స్కామ్ - జబర్దస్త్ ఫేమ్ రీతూ చౌదరి హస్తం

- వైసిపి గ్యాంగ్ పేనే నంటూ సబ్ రిజిస్ట్రార్ ఫిర్యాదు
- తనను కిడ్నాప్ చేసి రిజిస్ట్రేషన్ చేయించారని సిఐంకు మొర
- పూర్తి స్థాయి విచారణకు చంద్రబాబు ఆదేశం
- రంగంలోకి దిగిన ఎసిబి..



2

## డ్రగ్స్, మాదక ద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండండి

- విద్యార్థులకు లోకేష్ హితవు



2

## వాడుక భాషలో 70 శాతం ఆంగ్లపదాలే... తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి: కిషన్ రెడ్డి

2లో

సత్యమేవ జయతే బార్‌కోడ్

# కేటీఆర్ విచారణకు హాజరవుతారా...?

విచారణ ఉండనే ఉంది. దీంతో ఇప్పుడందరి చూపు ఫార్ములా ఈ-రేస్ కేసు వైపే. మరి కేటీఆర్ విచారణకు హాజరవుతారా? ఆయన లీగల్ టీమ్ ఏమంటోంది? అన్నది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.తెలంగాణలో ఫార్ములా ఈ-రేస్ కేసు సెన్సేషన్ క్రియేట్ చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చుట్టూ ఎంక్వైరీలు మోహరిస్తున్నాయి. ఓవైపు ఏసీబీ.. మరోవైపు ఈడీ దూకుడుమీదున్నాయి. విచారణ గడువులు దూసుకొస్తున్నాయి. ఒక్కరోజు వ్యవధిలోనే ఏసీబీ, ఈడీ విచారణకు రావాలంటూ నోటీసులివ్వడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. ఈ కేసులతో కేటీఆర్ ఫ్యూచర్‌పై సస్పెన్స్ కొనసాగుతుండటం చర్చనీయాంశమైంది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై మొన్ననే వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేసింది తెలంగాణ హైకోర్టు. ఇంతలోనే కేటీఆర్‌ను ఏ1గా చేర్చిన ఏసీబీవిచారణకు రావాలంటూ లేటెస్ట్‌గా నోటీసులివ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈనెల ఆరో తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు రావాలంటూ నోటీసుల్లో పేర్కొంది. ప్రాథమిక విచారణ జరపకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమన్న కేటీఆర్ వాదన కూడా అర్థరహితమంటోంది ఏసీబీ. ఫార్ములా-ఈ కేసు వెనుక రాజకీయ కక్షసాధింపులున్నాయన్న ఆరోపణల్ని కూడా కొట్టిపారేస్తోంది. అటు.. కేటీఆర్‌పై ఫిర్యాదు చేసిన మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నుంచి వాంగ్మూలం తీసుకుని సిద్ధంగా ఉంచుకుంది ఏసీబీ. విచారణకు సంబంధించిన క్వశ్చనరీని సిద్ధం చేస్తోంది.ఇటు ఈడీ కూడా కాచుకు కూర్చింది. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ని ఆధారంగా చేసుకుని.. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేటీఆర్‌కు ఇప్పటికే నోటీసులు జారీ చేసింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.

ఈనెల 7న అంటే ఏసీబీ విచారణకు పిలిచిన తర్వాత రోజే ఈడీ విచారణకు కేటీఆర్ హాజరుకావాల్సి ఉంటుంది. మరోవైపు ఇదే కేసులో జనవరి 2న ఐఏఎస్ అధికారి అరవింద్, జనవరి 3న HDMA రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ BLN రెడ్డి ఈడీ విచారణకు హాజరవ్వాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు వారు గైర్హాజరయ్యారు. గడువు కావాలని కోరారు. దీంతో కేటీఆర్ విచారణ మర్నాడు బీఎల్ఎన్ రెడ్డిని, ఆ తర్వాతి రోజు అర్విందకుమార్‌ను విచారించనున్నారు ఈడీ అధికారులు.

మొత్తంగా ఓవైపు ఏసీబీ విచారణ ఇలా స్పీడందుకోగానే.. ఈడీ కూడా సిద్ధమంటోంది. జనవరి 6న ఏసీబీ విచారణకు ఆ తర్వాతి రోజున ఈడీ విచారణకు కేటీఆర్ హాజరుకావాల్సి ఉంది. మరి కేటీఆర్ విచారణకు హాజరవుతారా? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే అసలు కేసునే కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ వేసిన నేపథ్యంలో ఆ రిజల్ట్ వచ్చాకే విచారణకు హాజరుకావాలంటూ కేటీఆర్ లీగల్ టీమ్ చెబుతున్నట్లు పొలిటికల్ సర్కిల్‌లో చర్చ జరుగుతోంది. మరి చూడాలి ఏం జరుగుతుందో..!

# ఉత్తరాది రాష్ట్రాలను వణికిస్తున్న చలి

గత రెండు రోజులుగా మంచు తెరల చాటున ఉన్న ఉత్తర భారతదేశంలో పరిస్థితులు అదే విధంగా కొనసాగుతున్నాయి. ఇవాళ (శనివారం) కూడా తీవ్రమైన చలితో పాటు దట్టమైన పొగమంచు కురుస్తోంది. శనివారం ఉదయం విజిబిలిటీ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. రెండు మూడు మీటర్ల దూరం కూడా స్పష్టంగా కనిపించే పరిస్థితి లేదు. దీంతో ఉత్తర భారత రాష్ట్రాలలో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తమైంది.ఎయిర్‌పోర్టులో రన్‌వేపై విజిబిలిటి మూడు మీటర్ల కంటే ఎక్కువ లేకపోవడంతో వందలాది విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ఈ అనివార్య పరిస్థితుల్లో ఢిల్లీ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరాల్సిన విమానాలను ఎయిర్‌లైన్స్ సంస్థలు పెద్ద సంఖ్యలో తాత్కాలికంగా రద్దు చేస్తున్నాయి. మరికొన్నింటిని దారి మళ్లిస్తున్నాయి. రాత్రి 12.15 గంటల నుంచి 1.30 గంటల సమయంలో 15 విమానాలను వేరే విమానాశ్రయాలకు పంపించాల్సి వచ్చింది. రాత్రి నుంచి ఉదయం వరకు దాదాపు 43 సర్వీసులు రద్దయ్యాయి. 255 ఫ్లైట్స్ ఆలస్యమయ్యాయి. దీనిని బట్టి అక్కడ పొగమంచు ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఉత్తర భారతదేశంలో నుంచి ఇవే పరిస్థితులు కొనసాగుతున్నాయి. మూడు రోజుల్లో 400లకు పైగా ఫ్లైట్స్ ఆలస్యమయ్యాయి. రైలు సర్వీసుల విషయంలో కూడా ఇవే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విజిబిలిటీ సరిగా లేకపోవడంతో ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.%తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మునుపెన్నడూ లేనంతగా చలి తీవ్రత మరింత పెరిగింది. మరి ముఖ్యంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా చలి వణికిస్తోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే.. గత రెండు రోజులుగా అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏపీలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.. ఏజెన్సీలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి.. రెండురోజులుగా చలి తీవ్రత పెరగడంతో ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు. చలితో వృద్ధులు, చిన్నారులు గజగజ వణుకుతున్నారు.

తెలంగాణలో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.. రెండు రోజులుగా అత్యంత కనిష్ఠానికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి.. దీంతో ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ హై అలెర్ట్ జారీ చేసింది.

కొమరం భీమ్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.. గరిష్టంగా నల్లగొండ లో 17%ఎ% నమోదు కాగా.. కనిష్టంగా ఆదిలాబాద్ లో 7.2 %ఎ% ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది.

# ఎపిలో రూ.700 కోట్ల ల్యాండ్ స్కామ్

# - జబర్దస్త్ ఫేమ్ రీతూ చౌదరి హస్తం

**అమరావతి:** జబర్దస్త్ బ్యూటీ రీతూ చౌదరి ఏపీలోని భారీ ల్యాండ్ స్కామ్ లో ఇరుక్కుంది.. ఏపీలో 700 కోట్లు విలువ చేసే ల్యాండ్ స్కామ్ ఇప్పుడు సంచలనంగా మారింది. విజయవాడ, ఇబ్రహీంపట్నం కేంద్రంగా 700 కోట్లు ఓ ముఠా కొట్టేసిందని వార్త కలకలం రేపుతుంది. కిడ్నాప్ చేసి గోవాలో బంధించి బలవంతంగా సంతకాలు చేయించారని సబ్ రిజిస్ట్రర్ ధర్మ సింగ్ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదులో ఆంధ్రప్రదేశ్, ఇబ్రహీంపట్నంకు చెందిన రూ.700 కోట్ల విలువైన ఆస్తులకు సంబంధించి స్కామ్‌లో రీతు చౌదరి పేరు కూడా బయటకు వచ్చింది. ఒక దొంగల ముఠా ఆస్తిని కొట్టేసినట్లు తెలుస్తోంది. ఇందులో పలువురు పెద్ద తలకాయలు కూడా ఉన్నట్లు సమాచారం. మాజీ సీఎం వైఎస్‌జగన్ సోదరుడు వైఎస్ సునీల్, జగన్ పిఏ నాగేశ్వర్ రెడ్డి పేర్లు కూడా బయటకు వచ్చాయి. ఇందులో నటి రీతూ చౌదరి, చీమకుర్తి శ్రీకాంత్‌పై కూడా ఆరోపణలు ఉన్నాయి. రీతు చౌదరి శ్రీకాంత్ కు రెండో భార్య. ఇక కిడ్నాప్ చేసి గోవాలో బంధించి బలవంతంగా రూ. 700 కోట్ల ఆస్తులను రిజిస్టర్ చేయించుకున్నట్లు సబ్ రిజిస్ట్రర్ ధర్మ సింగ్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేశాడు. అయితే కేసు కూడా నమోదు అయినట్లు సమాచారం. ఈ విషయంపై ఏపీ ప్రభుత్వం సీరియస్ గా ఉంది.

ఇక సబ్ రిజిస్ట్రర్ ధర్మ సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ లో జరిగిన భారీ స్కామ్ గురించి బయట పెట్టారు. ఏపీ మాజీ సీఎం జగన్ అనుచరులు, చీమకుర్తీ శ్రీకాంత్, ఆయన భార్య రీతూ చౌదరి పేరు మీద భారీగా ఆస్తులు ఉన్నట్లు ఆయన అన్నారు. రీతూ అసలు పేరు వనం దివ్య.. చీమకుర్తి శ్రీకాంత్ కు రెండో భార్య.. వీరిద్దరి తో పాటుగా మరికొంత మంది పేరు మీద భూములు రిజిస్ట్రేషన్ అయ్యినట్లు వార్తలు సింగ్ మీడియా ముఖంగా చెప్పారు.

**అది అంతా అబద్ధం ..శ్రీకాంత్**

ఈ స్కామ్ గురించి తాజాగా చీమకుర్తి శ్రీకాంత్ బిగ్ టీవీ తో మాట్లాడారు.. అసలు నిజాలను బయటకు పెట్టారు. ఆయన మాట్లాడుతూ.. "ధర్మా సింగ్ అనే వ్యక్తి ఒక ఫ్రాడ్.. రిజిస్టర్ గా ఉంటూనే అనేక సార్లు లంచాలు తీసుకున్నారని అన్నారు.. ఆయన నా పేరు మీద 700 కోట్ల భూములు ఉన్నట్లు చెప్పారు. నా పేరు మీద ఎక్కడ ఉన్నాయి? ఎవరు పెట్టారు చెప్పండి. ఒకవేళ మీరు ఉన్నాయని నిరూపిస్తే వాటిని ఎవరి పేరు మీద రాయమంటే వారి పేరు మీద రాయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. సింగ్ లంచగొండి.. ఆయన పేరు మీద ఆస్తులు ఉన్నాయి.

ఆయన భార్య పేరు మీద 3.5 కోట్ల ఫిక్స్ డిపాజిట్ ఉంది. ఎక్కడ నుంచి వచ్చాయి. అలాగే నన్ను జగన్ బినామీ అని భారతి బినామీ అని అన్నారు కదా.. జగన్ ప్రభుత్వం ఉన్నప్పుడే ఏసీబీకి కేసులు పెట్టారు.. ఆ కేసులు ఇప్పటికీ నామీద ఉన్నాయని అందరికీ తెలుసు కానీ నేనెలా జగన్ కి బినామీగా ఉంటాను. నేను నా భార్య దేనికైనా సిద్ధంగానే ఉన్నాం. అసలు నిజా నిజాలు ఏంటో పోలీసులు, ఏసీబీ అధికారులు తెలుసుకోవాలి.

నేను కష్టపడి సంపాదించుకున్న ఆస్తులతో పాటుగా అనేక వ్యాపారాలు చేసి కూడబెట్టుకున్న సొమ్మునే ఏసీబీ అధికారులు ఫ్రీజ్ చేశారు వాటినే ఇంతవరకు రిలీజ్ చేయలేదు ఇప్పుడు 700 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో నిరూపించాలి" అని సవాల్ విసిరారు.. మరి దీనిపై ఏసీబీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్నది ఆసక్తిగా మారింది.

# తమ విధానాలతోనే గ్రామాలలో వికాసం ప్రధాని మోదీ

సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు.ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామన్నారు.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు.

# బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు .. ఆరుగురు మృతి

కార్మికులు ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. శిథిలాల్లో చిక్కున్న ఓ వ్యక్తిని అగ్నిమాపక సిబ్బంది రక్షించి ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటనతో విరుదునగర్‌లోని బాణసంచా కర్మాగారాల్లో భద్రతా లోపాలు ఉన్నాయని మరోసారి వెల్లడైంది. గత ఏడాది సత్తూరులోని బాణాసంచా తయారీ ప్లాంట్‌లో భద్రతా నిబంధనలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తనిఖీ చేసినప్పటికీ.. వరుస ప్రమాదాలు కొనసాగుతునే ఉన్నాయి. సేఫ్టీ ప్రోటోకాల్స్‌ను అమలు చేయడంతో పాటు బాణసంచా పరిశ్రమను సమర్థవంతంగా నియంత్రించడంలో అధికార యంత్రాంగం విఫలమైనట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వాడుక భాషలో 70 శాతం ఆంగ్లపదాలే...

## తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి: కిషన్ రెడ్డి



**హైదరాబాద్ :** వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉందని, 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయని, మనకు తెలియకు ండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబా ద్‌లో కొనసాగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో పాల్గొన్న ఆయన మాట్లాడు తూ... మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగల మన్నారు. పిల్లలతో నిత్యం బాలసాహిత్యం చదివించాలన్నారు. తెలుగు భాష కనుమరుగు కాకముందే రక్షించుకోవాలన్నారు. తెలుగు భాషను బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలన్నారు. పాలన, అధికార వ్యవహారాలు తెలుగు భాషలో జరగాలని సూచించారు. ప్రాథమికస్థాయి వరకు విద్య కూడా తెలుగులో ఉండాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ప్రాంతీయ భాషల పరిరక్షణకు పెద్దల సహకారం అవసరమన్నారు.కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలని, కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులోనే ఉండాలన్నారు. వికీపీడియాలో తెలుగు వ్యాసాలు రోజురోజుకు పెరుగుతున్నట్లు చెప్పారు. కథలు, వ్యాసాలు ఆడియోల రూపంలో అందుబాటులో ఉన్నాయన్నారు. తెలుగు భాషను డిజిటల్ విభాగంలోనూ క్రోడీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగం పరంగానూ మాతృభాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలన్నారు. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వాహకులు సన్మానించారు.

# డ్రగ్స్, మాదక ద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండండి

- ప్రభుత్వ కళాశాలలపై నమ్మకాన్ని పెంపొందిస్తాం!..
- ఎపి మోడల్ ఎడ్యుకేషన్ తో పాఠశాలలకు గతవైభవం!..
- ఇంటర్మీడియట్ పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు..
- మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారిస్తున్నాం..
- రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం.
- ప్రజాచైతన్యంతో డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతాం.. మంత్రి నారా లోకేష్..
- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించిన మంత్రి లోకేష్..

**అమరావతి:** ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల టీచర్ల కంటే బాగా ప్రభుత్వ పాఠశాలల, కాలేజీల టీచర్లు పాఠాలు చెబుతారని, కానీ ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని. దీనికి కారణం ప్రభుత్వ విద్యా వ్యవస్థ పై నమ్మకం లేకపోవడమేనని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడ పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఇంటర్మీడియేట్ కాలేజీల్లో చదువుతున్న వారి సంఖ్య చాలా తక్కువుగా ఉందన్నారు.ఎక్కువ శాతం ప్రైవేట్ కాలేజీల్లో చేరిపోతున్నారని, కొంత మంది చదువు మానేస్తున్నారని, దీనికి కారణం ప్రభుత్వ ఇంటర్మీడియేట్ కాలేజీల పై తల్లిదండ్రులకు నమ్మకం లేకపోవడమేనన్నారు. ఆ నమ్మకం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం మన్నారు. ఇంటర్ కాలేజీలు బలోపేతానికి ముందు ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చెయ్యాలిల్సి, అందుకే ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నాట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంపొందించి, పూర్వ వైభవం తీసుకురావడం నా బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లితండ్రులు, టీచర్లే నా బ్రాండ్ అంబాసిడర్లు. దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛందసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అంతా కలిసి పాఠశాలను, కాలేజీలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు, స్కూళ్లను తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని చెప్పరు.

**సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్లుంది**

ఇక్కడ కళాశాలలో వాతావరణం చూస్తుంటే సంక్రాంతి పండుగ వారం ముందే వచ్చిన్నట్టుగా ఉందని మంత్రి లోకేష్ చెప్పరు. విద్యా శాఖ మంత్రి గా నాకు ఒక కోరిక ఉందని, టెన్త్, ఇంటర్ రిజల్ట్స్ ఏప్రిల్ లో వస్తాయని, రిజల్ట్స్ వచ్చిన వెంటనే ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు ఇచ్చే ర్యాంకుల యాడ్స్ మాదిరిగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో చదువుతున్న పిల్లల ర్యాంకుల యాడ్స్ వస్తే చూడాలని ఉందన్నారు.ఆరోజు మా పిల్లలు సూపర్ అని నేను కాలర్ ఎగరేసి చెబుతా, ఈ ఛాలెంజ్ ని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా స్వీకరించాలన్నారు. చదువు సమాజాన్ని మారుస్తుంది అని నేను బలంగా నమ్ముతానని, స్టూడెంట్ లైఫ్ అంటే నాకు చాలా ఇష్టం అన్నరు. మిమ్మల్ని చూస్తుంటే నా ఇంటర్ రోజులు గుర్తొస్తున్నాయని, ఆ రోజులు మళ్లీ రావన్నారు. ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేయడంతోపాటు బాగా చదువుకొండి అనీ సూచించారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమైందని, ఈరోజుల్లో మినిమమ్ డిగ్రీ ఉంటే కానీ మంచి ఉద్యోగం దొరకదన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియేట్ లో చదివే విద్యార్థులు చదువులు మధ్యలో ఆగిపోకూడదని,. ఉన్నత విద్య వరకూ కొనసాగాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది. ఎంతో మంది జీవితాల్లో చీకటి తొలగించి వెలుగులు నింపుతారన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దలను గౌరవించాలన్నారు.

**నేను కూడా ఒకప్పుడు యావరేజి విద్యార్థినే**

మంత్రివర్గ కూర్పు సమయంలో సిఎం అడిగితే విద్యాశాఖ మంత్రిగా కావాలని కోరుకున్నాట్లు మంత్రి లోకేష్ చెప్పారు. కష్టమైన శాఖ ఎందుకు అన్నారని,, మార్పు తేవాలంటే అయిదేళ్లు చాలదు, పదేళ్లు పడుతుందన్నారు. చాలామంది మిత్రులు, సహచరులు పరిశ్రమలు, ఐటి వంటి శాఖలు తీసుకోమని సలహా ఇచ్చారని, కానీ విద్యాశాఖను సవాలుగా స్వీకరించి మార్పు కోసం పనిచేస్తున్నాట్లు చెప్పరు. తాను రాజకీయాల్లోకి వచ్చాక తొలిసారి ఎప్పుడూ గెలవని మంగళగిరి నియోజకవర్గంలో పోటీచేశానని, 1985 తర్వాత గెలవని మంగళగిరిలో తొలిసారి ఓడిపోయా. పట్టుదలతో పనిచేసి రెండో సారి పోటీచేసి రాష్ట్రంలో 3వ అతిపెద్ద మెజారిటీ సాధించినట్లు గుర్తు చేశారు. దేవుడి ప్రతిఒక్కరికీ పరీక్ష పెడతారని,, జయించే శక్తి కూడా భగవంతుడే ఇస్తాడన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయితే ఆత్మహత్య చేసుకుంటున్నారని, సప్లిమెంట్ రాసుకొని పాస్ కావచ్చు.టెన్త్ వరకు నేను కూడా యావరేజి విద్యార్థిని. 10వతరగతి పాసయ్యాక ఇప్పటి మంత్రి నారాయణను పిలచి నన్ను మెరుగ్గా తీర్చిదిద్దాలని చెప్పారని, ఆయన నన్ను ఉదయం నుంచి రాత్రి వరకు చదివించి నన్ను ఉత్తమంగా తీర్చిదిద్దనట్లు చెప్పరు. పట్టుదలతో విద్యార్థులు చదువు కొనసాగించి జీవితంలో ఉన్నతస్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే ఏప్రిల్ మీతోపాటు నాకు కూడా పరీక్ష లాంటిదని,. మెరుగైన ఫలితాలు సాధించి మంచిపేరు తీసుకురండన్నారు.

**ఇంటర్మీడియట్ పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు**

ఇంటర్మీడియట్ పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు తెస్తున్నట్లు మంత్రి లోకేష్ చెప్పారు. ఇంటర్నల్ అస్సెస్మెంట్ పక్కాగా చేస్తున్నాం అని, ఎంసెట్, నీట్ మెటీరియల్ కూడా వచ్చే ఏడాది నుండి ఇస్తున్నట్లు తెలిపారు. పాస్ పర్సంటేజ్ పెంచడానికి కాలేజ్ టైమింగ్ గంటన్నర పెంచాం అని, విద్యార్థుల సామర్థ్యాలను బట్టి మూడు గ్రూపులుగా విభజించి ఒక కేర్ టేకర్ ను ఏర్పాటు చేసి స్టడీ అవర్స్ పెడుతున్నట్లు చెప్పారు.క్వశ్చన్ బ్యాంక్స్ అందజేశాఅని,. ఐఐటి మద్రాస్ వారి సహకారంతో పైలెట్ ప్రాజెక్టు చేస్తున్నట్లు చెప్పరు. 29 ఇంటర్మీడియేట్ కాలేజీల్లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్ లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం. క్రమం తప్పకుండా పేరెంట్ - టీచర్స్ మీటింగ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పరు. టీచింగ్ క్వాలిటీ పెంచడానికి అకడమిక్ గైడెన్స్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు,. కాలేజీలకు మౌలిక వసతులు, అకడమిక్ పెరఫామెన్స్ ఆధారంగా ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తున్నాం విద్యార్థులు బాగా చదువుకొని ఉద్యోగం సాధిస్తే కుటుంబం పరిస్థితి మారిపోతుందన్నారు.

**రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థ**

విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నేను మొదటి నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. తాను మంత్రి అయిన వెంటనే రాజకీయ నాయకుల ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తు చేశారు. స్కూల్స్ లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకుని,. రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకోని వెళ్ళకూడద ని గట్టిగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళు తున్నట్లు తెలిపారు. 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ. 944 కోట్లతో ఉచితంగా"సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్పంపిణీ చేశాం అని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం క్రింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నట్లుతెలిపారు. టీచర్లు చదువు మాత్రమే చెప్పాలనీ, ఇతర పనులు, పనికిమాలిన యాప్స్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

**పారదర్శకంగా మెగా డిఎస్సీ నిర్వహిస్తాం**

అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. ఇటీవల టీచర్ ఎలిజబులిటీ టెస్ట్ (టెట్) కూడా నిర్వహించాం అని, ఈ క్రమంలో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. కేజీ టూ పీజీ పాఠ్యాంశాల్లో సమూల మార్పులు తెస్తున్నట్లు, చదువుతో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం అని,. మహిళల్ని గౌరవించడం చిన్న వయస్సు నుండే నేర్పించాలన్నారు. అంతకుముందు సమాజంలో మార్పు రావాలనీ, మహిళలను తక్కువచేసి మాట్లాడే పోకడలు పోవాలన్నారు. ఆడ, మగ సమానం అనే భావన కలిగేలా ప్రత్యేక పాఠాలు తీసుకొస్తాం అన్నారు. పిల్లల్లో నైతిక విలువలు పెంచడం కోసం నైతిక విలువల సలహాదారునిగా చాగంటి కోటేశ్వర రావు గారిని నియమించాం అన్నరు. వారి మార్గనిర్దేశకత్వంలో ప్రత్యేక పాఠాలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. లైఫ్ స్కిల్స్, సివిక్ అవేర్నెస్, ఆటలు, పాటలు నేర్పించాలని నిర్ణయం తీసుకున్నమని,. విద్యార్థులు చదువుతో పాటు అన్ని విషయాల్లో నంబర్ 1 గా ఉండాలి అనేది మన లక్ష్యం కావాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చెయ్యబోతున్నట్లు చెప్పర. ఒకప్పుడు విజన్ 2020 అంటే నవ్వుకున్నాం అని, ఈరోజు అదే నిజమైందన్నారు. విజన్ 2047 తీసుకొచ్చారనీ,. ఆ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా టిసిఎల్, గూగుల్ వంటి ఐటి కంపెనీలు, రాయలసీమకు ఎలక్ట్రానిక్స్ కంపెనీలు తెస్తున్నట్లు గుర్తు చేశారు. ఆ కంపెనీల్లో పనిచేసే మానవవనరులు అవసరం . జాబ్ సీకర్స్ గా గాకుండా జాబ్ క్రియేటర్స్ గా మీరంతా తయారు కావాలనీ ఆకాంక్షించారు. ఎంటర్ ప్రెన్యూర్స్ ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు.

**లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి**

స్టూడెంట్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి పెట్టినట్లు నారా లోకేష్ వెల్లడించారు. అన్ని స్కూల్స్, కాలేజిల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యతనిస్తున్నామని. టేబుల్స్ , లీక్ ప్రూఫ్ క్లాస్ రూమ్స్, త్రాగునీరు, మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పర. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్ లో ప్రభుత్వ కాలేజీల్లో చేరాలనేది తన కోరికగా వెల్లడించారు. ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ ను సమూల ప్రక్షాళన చేస్తున్నామని,. గత ప్రభుత్వం ఇంటర్మీడియేట్ విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ ఇవ్వడం ఆపేసిందనీ, మధ్యాహ్న భోజన పథకం ఆపేసిందన్నారు. తాను మంత్రి అయ్యిన వెంటనే నిరుపేద కుటుంబాల పిల్లలు మన ప్రభుత్వ ఇంటర్మీడియేట్ కాలేజీల్లో చదువుతున్నారనీ,. ఖచ్చితంగా వారికి టెక్స్ట్ బుక్స్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు ప్రకటించారు. సుమారుగా 30 కోట్లు ఖర్చు చేసి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేసామన్నారు. ఇప్పుడు 475 ప్రభుత్వ ఇంటర్మీడియేట్ కాలేజీల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం కోసం ప్రతి ఏడాది సుమారుగా 86 కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరిణామాలను వివరిస్తూ డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. డ్రగ్స్ కు అలవాటుపడితే సినిమా ట్రైలర్ లో ముఖేష్ మాదిరిగా బతుకు దుర్భరంగా మారుతుందనీ, అనేక సందర్భాల్లో పిల్లలు తల్లిదండ్రులపై తిరగబడి దాడిచేస్తున్నారనీ, చంద్రగిరిలో పాదయాత్ర సమయంలో ఓ తల్లి తన బిడ్డ గంజాయికి బానిసైందని కన్నీళ్ల పర్యంతమైందనీ గుర్తు చేశారు. అందుకే ప్రభుత్వం వచ్చాక ఈగల్ టాస్క్ ఫోర్సు పెట్టాం మని,. మీరంతా భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజాచైతన్యంతో డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతాం అని, డ్రగ్స్ వాడేవారిని చైతన్యపర్చుండన్నారు. డ్రగ్స్, గంజాయి కి ఎడిక్ట్ అవ్వడం వలన ఒక తరం నాశనం అయ్యే ప్రమాదం ఉందన్నారు. అందుకే డ్రగ్స్ పై యుద్ధం చేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సర్వశిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాస రావు, కలెక్టర్ లక్ష్మీషా, విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ సిఎస్ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వుతారా...?

## ఎడిటోరియల్

# అంధుల అక్షర శిల్పి



ప్రపంచంలోని అంధులందరికి అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన లూయిస్ బ్రెయిలీ ప్రమాదవశాత్తూ చిన్నతనంలోనే చూపు కోల్పోయాడు. ఆ చిన్నారిలో వున్న అద్భుత ప్రతిభను గమనించిన తండ్రిచెక్కపై మేకులను అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా లూయిస్ బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీస్ హవే ప్రారంభించిన అంధుల పాఠశాలలో పుస్తకాలన్నిటినీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి తడమడం ద్వారా విద్యా బోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం అందరికీ సాధ్యపడేది కాదు. దీనితో లూయిస్ బ్రెయిలీ సంతృప్తి చెందలేదు. 1821లో చార్లెస్ బార్‌బెరియన్ అనే సైన్యాధికారి రూపొందించిన పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే శిక్షణను ఇచ్చేవారు. దానితో కూడా సంతృప్తి చెందకుండా అనేక పరిశోధనలు చేయ సాగాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి ఆయన పేరు మీదగానే నామకరణం చేయడంతో బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమించే వాడు. అలా 1839లో సున్నితమైన సులభతరమైన డెకా పాయింట్ అనే కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధిపరిచాడు. ఎంతో మంది అంధులను విద్యావేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, పత్రికాధిపతులుగా, సంగీత కళాకారులుగా, చిత్రకారులుగా అనేక రంగాల్లో బ్రెయిలీ లిపితో అగ్రభాగాన నిలిచేట్లు చేసిన లూయిస్ బ్రెయిలీ అంధుల అక్షర ప్రదాతగా ఎన్నటికీ వెలుగొందుతూనే ఉంటాడు. 'చుట్టూరా ఆవరించి ఉన్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే, ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నైనా వెలిగించడం ఎంతో మంచిది" అన్న ఒక మహాకవి మాటలు చాలా మందిమి అలవోకగా అనేస్తుంటాం. దానిని మాట వరసకే పరిమితం చేస్తాం. కానీ ఒక మహానుభావుడు తన చుట్టూ అలుముకున్న అంధకారాన్ని పారదోలి, ఒక అఖండ విజ్ఞాన జ్యోతిని వెలిగించి కోట్లాది మందికి వెలుగుబాట వేసి బతుకు బాట చూపాడు. ఆయన ఎవరో కాదు అంధుల చదువు కోసం ఒక ప్రత్యేకమైన లిపిని వృద్ధి చేసి, దానితో అంధులలో ఉన్న నిరాశను, నిరాసక్తతను పారదోలి మొత్తం మానవాళికే మహత్తర ఉపకారం చేసిన గొప్ప దార్శనికుడు.లూయిస్ బ్రెయిలీ ఫ్రాన్స్‌లోని కూప్‌వ్రేలో 1809 జనవరి 4వ తేదీన జన్మించారు.పారిస్‌కు ఇది 30 మైళ్ల దూరంలో ఉన్న పట్టణం. లూయిస్ బ్రెయిలీ కుటుంబానికి గుర్రాల జీనులను తయారు చేసే దుకాణం ఉండేది. నాలుగేళ్ల వయస్సులో ఉన్న బ్రెయిలీ ఒక రోజు జీనులను తయారు చేసే తోలు లోపలికి రంధ్రం చేయడానికి ఒక మొలతో ప్రయత్నం చేస్తుండగా, తన శక్తి సరిపోక ఎగిరి వచ్చి కన్నుకు తగిలింది. కన్ను మొత్తం రక్తమయమైపోయింది. అక్కడ ఆధునిక వైద్యశాల లేదు. ఆధునిక వైద్యం కోసం వెళ్లాలంటే చాలా దూరం పోవాలి. అక్కడ ఉన్న ఒక సాంప్రదాయక వైద్యుని దగ్గరికి వెళ్తే ఆయన కన్నులో పసరు పోసి కట్టుకట్టారు. అయితే వారాలు గడిచినా ఆ గాయం మానకపోగా, కన్ను ఇన్‌ఫెక్షన్ అయింది. అంతేకాకుండా ఆ ఇన్‌ఫెక్షన్ రెండో కంటికి పాకింది. పారిస్‌లో సర్జన్‌ను సంప్రదించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఇట్లా గడిచి అయిదేళ్లు వచ్చేసరికి పూర్తిగా అంధుడయ్యాడు. తల్లిదండ్రులు ఎంత ప్రయత్నించినప్పటికీ ఆయన అంధత్వాన్ని తొలగించలేకపోయారు.అదే అంధత్వంతో ఆయన చదువును సాగించాడు. పదేళ్ల వరకు బ్రెయిలీ తన గ్రామంలోనే చదువుకున్నారు. అయితే ఆ గ్రామంలోని స్థానిక ఉపాధ్యాయులు, మత గురువులు బ్రెయిలీని పారిస్‌లోని రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్లైండ్ యూత్‌లో చేర్పించారు. దానిని ఆ తర్వాత నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆప్ బ్లైండ్ యూత్‌గా మార్చారు. అయితే ఆ స్కూల్ వ్యవస్థాపకులు వెలెంటెన్ హమ్ అంధుల కోసం తన జీవితాన్ని పూర్తిగా వెచ్చించారు. ఆయన ఒక విధానాన్ని తయారు చేశారు. పెద్ద పెద్ద కాగితాల మీద లాటిన్ అక్షరాలను ఎంబోజ్ చేసి చదివించేవాళ్ళు. అది చాలా కష్టంగా ఉండేది. లూయిస్ బ్రెయిలీ ఆ విధానంలోనే చదివారు.అయితే నెపోలియన్ సైన్యంలో సైనికాధికారిగా పని చేసిన చార్లెస్ బార్ బెయిల్ తమ సైనికులు రాత్రిళ్లు వెలుగు లేకుండా చదవడం కోసం ఒక లిపిని రూపొందించారు. అది చుక్కల ద్వారా, సంజ్ఞలతో కూడుకొని ఉండేది. ఇది ఎక్కువ పేజీలు అవసరం లేకుండానే చేయవచ్చును అని రుజువైంది. దీనిని స్ఫూర్తిగా తీసుకొని లూయిస్ బ్రెయిలీ ఈ రోజు మనం చూస్తున్న బ్రెయిలీ లిపిని రూపొందించారు. అయితే దీనిని అంత తేలికగా ఆనాటి ప్రభుత్వం అంగీకరించలేదు. 1824 వరకు బ్రెయిలీ ఈ అక్షర విధానాన్ని రూపొందించారు.ఆ ప్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ అలెగ్జాండర్ రినే పిగ్నెయిర్ లూయిస్ బ్రెయిలీకి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఆ తర్వాత ప్రిన్సిపాల్‌గా వచ్చిన యువ అధ్యాపకుడు పెయిర్రో అర్మాండ్ దీనిని వ్యతిరేకించారు. అయితే మరొక ఉపాధ్యాయుడు జోసఫ్ గేడెట్ లూయిస్ బ్రెయిలీకి అండగా నిలిచారు. దానితో 1844లో మళ్లీ బ్రెయిలీ అక్షర క్రమాన్ని బోధించడం ప్రారంభించారు. ఇంత ప్రయోజనం ఉన్నప్పటికీ అప్పటి ఫ్రెంచ్ ప్రభుత్వం దీనిని ప్రభుత్వ విధానంగా అంగీకరించలేదు. ఆ పాఠశాల వరకు వాళ్ళు అనుమతించారు. కానీ దీనిని జాతీయ విధానంగా ఒప్పుకోలేదు. అయితే చాలా మంది అంధులు, ఇతర సంఘ సేవకులు, కార్యకర్తల ఒత్తిడి ప్రతిఘటన వల్ల 1854లో ఫ్రెంచి ప్రభుత్వం దీనిని జాతీయ విధానంగా ప్రకటించారు. కాని అప్పటికి రెండు సంవత్సరాల క్రితం 1852లో లూయిస్ బ్రెయిలీ తుది శ్వాస విడిచారు. ఆయన జీవించిన కాలంలో దానికి ఆ గుర్తింపు రాలేదు.

ఆ తర్వాత ఫ్రెంచి మాట్లాడే ప్రాంతమంతటికీ బ్రెయిల్ చదువు వ్యాపించింది.దానితో పాటు, 1873లో జరిగిన ప్రథమ యూరోపియన్ అధ్యాపకుల సదస్సులో దీనికి చాలా మద్దతు దొరికింది. దానితో యూరప్ అంతటికీ బ్రెయిలీ లిపి విస్తరించింది. దీనికి డా. థామస్ రోడెస్ కృషి మరువలేనిది. ఇది 1916లో అమెరికాలో కూడా ఆమోదించారు. అంతమంగా 1932లో ఇంగ్లీషు అక్షర మాలలో కూడా దీనిని రూపొందించడంతో ప్రపంచ వ్యాప్తమైంది. ఇప్పటికి ప్రపంచంలో 15 కోట్ల మందికి పైగా లూయిస్ బ్రెయిలీ లిపితో ప్రయోజనం పొందుతున్నారు.బ్రెయిల్ ఎన్నో పుస్తకాలను రచించారు. ఇందులో "మెథడ్ ఆఫ్ వర్డ్, మ్యూజిక్ అండ్ ప్లెయిన్‌సాంగ్", లిటిల్ సినాప్సిస్ ఫర్ బెగినర్స్"తో పాటు, అంధుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "డాట్స్ ది ఫామ్ ఆఫ్ లెటర్స్, మ్యాప్స్, జియోమెట్రిక్ ఫిగర్స్, మ్యూజికల్ సింబల్స్"ను రచించి ప్రపంచానికి తన విజ్ఞాన జ్యోతిని అందించారు. ఆయన జన్మస్థలం కూప్‌వ్రేలో ఆయన రచించిన రాత ప్రతులు మ్యూజియంలో ఉన్నాయి. కేవలం 43 సంవత్సరాలు మాత్రమే జీవించిన లూయిస్ బ్రెయిలీ ఈ ప్రపంచం మనుగడలో ఉన్నంత కాలం బ్రెయిలీ లిపి రూపంలో ఒక ప్రచండ జ్యోతిగా, అద్భుత శక్తిగా ప్రజల మనస్సుల్లో కొలువై ఉంటాడనడంలో సందేహం లేదు.ప్రపంచంలోనే అత్యంత స్ఫూర్తి, ఎంతో ప్రయోజనం అందించిన లూయిస్ బ్రెయిలీ జయంతిని ప్రతి సంవత్సరం జనవరి 4వ తేదీన ప్రపంచమంతా జరుపుకుంటారు. మన దేశంలో కూడా అటువంటి కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయి.లూయిస్ బ్రెయిలీని స్మరించుకొని, ఆయన సేవలను, కృషిని ప్రశంసించడమంటే కేవలం బ్రెయిలీ లిపిని గుర్తించడమొక్కటే కాదు. ప్రస్తుతం దృష్టి లోపం ఉన్న ఎన్నో కోట్ల మంది జీవితాల్లో మార్పులు తేవాలి. అంతేకాకుండా దృష్టిలోపం కలుగకుండా ఉండడానికి చర్యలు తీసుకోవాలి.

చికిత్స మాత్రమే కాదు, నివారణ కూడా రోగానికి, సమస్యకు చాలా ముఖ్యం. మన దేశంలో సంపూర్ణంగా సంపూర్ణ దృష్టిలోపం ఉన్నవాళ్లు దాదాపు పది మిలియన్లు ఉంటారని అంచనా. ప్రపంచంలోనే అంధుల సంఖ్యలో మనమే టాప్. రెండవ స్థానంలో చైనా 9 మిలియన్లుగా చెబుతున్నారు. మూడవ స్థానంలో ఇండోనేషియా, వరుసగా రష్యా, బ్రెజిల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, నైజీరియా, అమెరికా, మెక్సికో ఉన్నాయి. సంఖ్యలోనే కాక దృష్టి లోపం జనాభాలో శాతాన్ని బట్టి లెక్క వేసినా మనం అయిదవ స్థానంలో ఉన్నాం. ప్రపంచంలో ఉన్న ముగ్గురు అంధులలో మన దేశంలో ఒకరు ఉన్నారు.

# 2025 : పోరాటాలు, ప్రతిఘటనల రంగస్థలం



ముగిసిపోయిన 2024వ సంవత్సరం జాతీయంగానూ అంతర్జాతీయంగానూ అత్యంత కల్లోలితంగా సాగింది. భారత దేశంలోనైతే అయోధ్యలోని కొత్తగా నిర్మించిన అసంపూర్ణ రామాలయంలో ప్రభుత్వ ప్రాయోజిత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో ఈ ఏడాది మొదలైంది. హిందూ రాజ్య శకం మొదలైందని బిజెపి నేతలు ఇచ్చిన సంకేతమది. దీన్ని వెంట వెంటనే ప్రతిపక్ష నాయకులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు వివిధ రకాల దాడులు చేశాయి. ఇద్దరు ముఖ్యమంత్రులను అరెస్టు చేశాయి.కీలకమైన 18వ లోక్‌సభ ఎన్నికలకు రంగం సిద్ధం చేయబడింది. బిజెపి, ఆరెస్సెస్‌లు వారి అనుంగు అనుచరులు ఒకవైపు, ఇండియా వేదిక పార్టీలు మరోవైపుగా బరి గీయబడింది. ఫలితాలు బిజెపికి ఎదురుదెబ్బగా మారాయి. 400 సీట్లపైన తెచ్చుకుంటామన్న బిజెపికి మెజార్టీకన్నా తక్కువగా 240 స్థానాలు మాత్రమే వచ్చాయి.మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన రాజకీయ పరిస్థితిని ఇలా క్రోడీకరించవచ్చు: మోడీ సర్కారు హిందూత్వ కార్పొరేట్ ఎజెండాతో ముందుకు పోవాలని గట్టి పట్టుదలతో వుంది. నయా ఉదారవాద విధానాలనే కొనసాగించడం వల్ల ప్రజలపై భారాలు గుమ్మరించ బడుతున్నాయి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేదల బాధావేదనలుప్రతిపక్షం బలోపేతమైన కారణంగా హిందూత్వ నిరంకుశ శక్తులకు మరింత విస్తృతమైన ప్రతిఘటన పెంచేందుకు అవకాశం ఏర్పడింది.

పార్లమెంటులో బిజెపి బలహీన పడిందంటే అర్థం ప్రభుత్వం అధికారం చలాయించడంలో ప్రమాదకర స్వభావం తగ్గిపోతుందని కాదు. ప్రభుత్వ వ్యవస్థలను చేజిక్కించుకోవడం ద్వారా అన్ని రంగాల్లో అంటే విద్యా సామాజిక సాంస్కృతిక రంగాలలో హిందూత్వ భావజాలాన్ని జొప్పించే పని కొనసాగుతున్నది. ప్రజలలో సమాజంలో ముస్లిములపై రెచ్చగొట్టే తరహాలో ముస్లిం వ్యతిరేక ప్రచారంతో చిచ్చు పెట్టి శాశ్వత మత విభజన తీసుకురావాలనే ప్రయత్నం నిరంతరాయంగా సాగిపోతున్నది. సంబాల్, అజ్మీర్ మసీదుల కింద సర్వే చేసి గుళ్లను కనిపెట్టాలనే డిమాండు ఈ వ్యూహంలో భాగమే. ఇదొక ప్రమాదం. వామపక్ష ప్రజాస్వామిక శక్తులు మరింత మహత్తరమైన సంకల్పంతో ఎదుర్కోవాలి. సైద్ధాంతిక పోరాటం సాగించాలి. 2024లో మత శక్తులు కార్పొరేట్ల కూటమి మరింత విస్తరించింది. మోడీ ప్రభుత్వానికి అత్యంత ఇష్టులైన బడా పెట్టుబడిదారులు ఇతోధికంగా సంపదలను పోగేసుకున్నారు. అత్యధిక లాభాలు గుంజారు. వీరిలో అయిదుగురు కార్పొరేట్లు అంబానీ, అదానీ, టాటా, బిర్లా, భారతి మిట్టల్ ద్రవ్యేతర కార్పొరేట్ రంగ ఆస్తులలో అయిదో వంతు స్వంతం చేసుకున్నారు. మోడీ ప్రభుత్వ మూడో దఫా పాలనలో ప్రైవేటీకరణ మరింత దూకుడు పెరిగింది. విద్యుత్ పంపిణీ రంగంలో డిస్కామ్‌లు ప్రైవేటు పరం చేయబడ్డాయి. కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌లో లాభాలతో నడిచే ఒక డిస్కమ్‌ను అమ్మి ప్రైవేటు పరం చేయడానికి వ్యతిరేకంగా భారీ పోరాటం నడుస్తున్నది. మరో లాభదాయకమైన ప్రభుత్వ రంగ సంస్థ ఫెర్రో స్క్రాప్ నిగమ్ లిమిటెడ్ కూడా అటూ ఇటుగా వుంది.ఈ విధానాలు గానీ ప్రజలపై వాటి ప్రభావాలు గానీ ఏ సవాళ్లు లేకుండా నల్లేరు మీద బండిలా నడిచిపోవడం లేదు. శ్రామిక ప్రజల్లో భిన్న తరగతులు ఈ కాలంలో అనేక పోరాటాలు చేశారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం వంటి స్కీమ్ వర్కర్ల సమ్మెలు, పోరాటాలు వీటిలో చాలా విస్తృతమైనవి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అత్యంత సుదీర్ఘంగా చేస్తున్న పోరాటం కొనసాగుతూనే వుంది. రంగాలవారీగా చూస్తే విద్యుత్, బొగ్గు, తంతి తపాలా, బ్యాంకులు బీమా ఉద్యోగులు సమ్మెలు చేశారు. తమిళనాడులోని కాంచీపురంలో శాంసంగ్ కార్మికులు 37 రోజుల పాటు సాగించిన సమ్మె అత్యంత ప్రముఖమైంది. ఈ బహుళజాతి సంస్థ కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు కోసం జయప్రదంగా పోరాటం నడిపి విజయం సాధించారు.కేంద్ర కార్మిక సంఘాలు (సిటియులు), సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఉమ్మడి కార్యాచరణలు నడిపాయి. మహిళలపై తీవ్రమవుతున్న నేరాలు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయి. లోప భూయిష్టమైన పోటీ పరీక్షలు, ప్రశ్నా పత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా కొన్ని రాష్ట్రాలలో యువత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. ఫీజుల పెంపుదలకూ నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ నూతన సంవత్సరంలో మరిన్ని పోరాటాలు, ప్రతిఘటనా కేంద్రాలు మొదలవుతాయి.అంతర్జాతీయంగా చూస్తే 2024 అన్నిటినీ మించి ముమ్మందుగా గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సాగించిన జాతి హత్యాకాండ ముమ్మందుగా గుర్తుండి పోతుంది. 21వ శతాబ్దంలోనే అతి ఘోరమైన జాతి మేధం అది. 2023 అక్టోబరులో మొదలైన ఈ క్రూర దాడి 2024 పొడుగునా కొనసాగింది. నూతన సంవత్సరం మొదలవు తున్నా ఉపశమన సూచనలు లేవు. పౌరులనే లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు, డ్రోన్లు, మందుగుండు ప్రయోగాలు సాగుతున్నాయి. మరీ ప్రత్యేకించి ఆస్పత్రులను స్కూళ్లను దాడికి లక్ష్యంగా చేసుకుంటున్నారు. గాజాకు ఆహార సరఫరాలను నిలిపేయడంతో ఆకలి మంటలు కూడా జాతి నరమేధానికి ఆయుధంగా మారాయి. ఈ అమెరికా అండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ దురాక్రమణను ఆపేందుకోసం జోక్యం చేసుకోవడంలో వైఫల్యం ప్రపంచమంతటా నిస్పృహ వ్యక్తమవుతున్నది. అదే సమయంలో ఈ మారణహోమాన్ని తట్టుకుని అసాధారణమైన ధైర్యంతో ప్రతిఘటిస్తున్న పాలస్తీనా ప్రజలపై ప్రశంసలతోపాటు సంఘీభావం కూడా వ్యక్తమవుతున్నది.2024లో యూరప్‌లో పచ్చి మితవాద శక్తులు ముందుకొచ్చాయి. మధ్యేవాద సోషల్ డెమోక్రాట్లు నయా ఉదారవాద విధానాలను ఆలింగనం చేసుకున్న మితవాదం వైపు మొగ్గే పరిణామ క్రమానికి ఇది పరాకాష్ట. నికరమైన వామపక్ష శక్తి లేని ఈ దేశాల్లో ప్రతిపక్ష స్థానాన్ని మితవాదులు ఆక్రమిస్తున్నారు. వామపక్షం ఒక సమర్థమైన ప్రత్యామ్నా యాన్ని ముందుకు తేగలిగిన చోట్ల పచ్చి మితవాద శక్తులకు అది పోటీ ఇవ్వగలుగుతున్నది. ఫ్రాన్స్‌లో వామపక్ష కూటమిగా వున్న పాపులర్ ఫ్రంట్ పార్లమెంటు ఎన్నికల్లో అతి పెద్ద శక్తిగా వచ్చి అభివృద్ధి నిరోధకులను నిలవరించగలిగింది. బెల్జియం వామపక్షం గత ఏడాది యూరోపియన్ పార్లమెంటు ఎన్నికల్లోనూ జాతీయ స్థానిక ఎన్నికల్లోనూ చెప్పుకోదగిన విజయాలు సాధించింది.భారత దేశంలో కూడా వామపక్షం శక్తి సామర్థ్యాలు రానున్న రోజుల్లో ఆవిష్కృతం కావాలి. నూతన సంవత్సరంలో సమైక్య వామపక్ష శక్తి సమర్థతతో సకల ప్రజాస్వామిక శక్తులనూ కూడగట్టగలగాలి. హిందూత్వ కార్పొరేట్ పాలక వ్యవస్థను ఓడించేందుకు లౌకిక ప్రజాస్వామిక శక్తులు చేస్తున్న పోరాటాన్నిది బలోపేతం చేస్తుంది.2025 ఏప్రిల్‌లో 24వ జాతీయ మహాసభకు సిపిఐ(ఎం) సమాయత్తమవుతోంది. తన స్వతంత్ర శక్తిని పార్టీ ప్రజా పునాదిని పెంచుకోవడం కోసం అది తన సమర్థతనంతటినీ మలుచుకోవాలి. తద్వారా వామపక్ష ప్రజాస్వామిక ప్రత్యామ్నాయ ప్రయత్నాలు దృఢతరమవుతాయి.

# ఎన్నాళ్లీ మారణహోమం?



ఉధృతమైన మారణహోమంగా 2024 సంవత్సరం చరిత్రలో నిలిచిపోయినా కానీ, కొన్ని ధనిక, అత్యంత శక్తివంతమైన సంస్థలు మాత్రం ఈ మారణహోమం సాధారణమైనదే అన్న భావనతో ఉంటున్నాయి. ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణహోమానికి పాశ్చాత్య ప్రభుత్వాలు నివారించే ప్రయత్నాలు చేపట్టడం లేదు. ప్రపంచంలో అగ్రరాజ్యం అమెరికా కూడా ఇజ్రాయెల్ రణజ్వాలలతో చలికాచుకుంటోంది. ప్రధాన స్రవంతి మీడియా సైతం గాజాలోని ఇజ్రాయెల్ మారణహోమాన్ని ప్రేక్షకునిలా చూస్తోంది. మొత్తం మీద ఏ దేశమూ ఇజ్రాయెల్‌కు యుద్ధ విరమణకు పిలుపు ఇవ్వకుండా వెనుకంజ వేస్తున్నాయి. 14 నెలలుగా గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఆపలేకుంటున్నాయి.ఆక్రమిత పాలస్తీనా భూభాగం వెస్ట్‌బ్యాంక్ నుంచి అణచివేతలను అడ్డుకోలేకుంటున్నాయి. అలాగే ఎలాంటి హెచ్చరికలు లేకుండా లెబనాన్‌లో సాగుతున్న దాడులను నిలువరించలేకుంటున్నాయి.

ఈ 14 నెలల్లోనే 45,000 మంది కన్నా ఎక్కువ సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వీరిలో అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులే ఉండడం గమనార్హం. ఈ దారుణాలపై ప్రపంచ దేశాలు మౌనం పాటించడం బాధ్యతారాహిత్యమైన సంక్లిష్టతే కాదు ఎంతో నష్టదాయకం. దీనికి తోడు మరో వాస్తవ విషయం ఏమిటంటే ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులకు కావలసిన ఆయుధాలు సరఫరా చేస్తున్నది అమెరికాయే. ఇటీవల యెమెన్ నుంచి వచ్చిన హౌతీ బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకోవడానికి మొట్టమొదటిసారి థాడ్ (టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్) అనే బ్రహ్మాస్త్రాన్ని ఇజ్రాయెల్ ప్రయోగించింది. థాడ్ భారీ క్షిపణి వ్యవస్థను రూపొందించింది అమెరికాయే.దీన్ని బట్టి ఇజ్రాయెల్ మారణహోమానికి పరోక్షంగా అమెరికా ఏ విధంగా సహకరిస్తోందో తెలుస్తుంది. ఈ మారణహోమం రెండో ప్రపంచ యుద్ధకాలం నాటి బీభత్సకాండను గుర్తుకు తెస్తోందని శాంతికాముకులు ఆక్షేపిస్తున్నారు. పాలస్తీనాకు ప్రత్యేక పాత్రికేయులుగా వ్యవహరిస్తున్న ఫ్రాన్‌కెస్కా అల్బనీస్ ఇజ్రాయెల్ హత్యలకు కచ్చితమైన పదం మారణహోమమేనని వ్యాఖ్యానించారు. డిసెంబర్ 26న ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అథనామ్ ఘెబ్రోయెసెస్, ఆయన బృందం యెమెన్‌లోని సనా విమానాశ్రయం వద్ద ఉండగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరగడం అత్యంత దారుణం.

దాడుల నుంచి కొన్ని మీటర్ల దూరంలోనే తప్పించుకుని వీరు బయటపడడం మానవతా వాదులందరికీ ఆందోళన కలిగించింది. యెమెన్‌లోని సనా విమానాశ్రయాన్ని ఇజ్రాయెల్ టార్గెట్ చేసుకోవడం వల్లనే ఈ సంఘటన జరిగింది.

ఈ దాడిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్న దానికి ఉదాహరణ ఇది మొదటిసారి కాదు, సెప్టెంబరులో ఇజ్రాయెల్ అక్రమంగా ఆక్రమించుకున్న తన ఆక్రమిత ప్రాంతాల నుంచి తక్షణం వైదొలగాలన్న ఐక్యరాజ్య సమితి తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందినా ఫలితం కనిపించలేదు. ప్రపంచ సమస్యల పరిష్కారంలో ఐక్యరాజ్యసమితి ప్రయత్నాలు ఏమాత్రం ఫలించని నిరుత్సాహపరిచే నిష్క్రియకు ఇది మరో తార్కాణంగా నిలిచిపోయింది. ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెతన్యాహుపై అవినీతి ఆరోపణలు కోర్టు వరకు అతన్ని దోషిగా తీసుకువచ్చినా ఆ దేశ శాసన వ్యవస్థ నుంచి ఆయనకు కొంత మినహాయింపు కనిపిస్తోంది. నెతన్యాహుపై అవినీతి, మోసం, నమ్మకద్రోహం వంటి కేసులు ఉన్నా అతడ్ని ఏమీ చేయలేకపోతున్నాయి. తనపై అవినీతి ఆరోపణలు అర్థరహితమని, తాను నిబద్ధతగల నాయకుడినని, ఇజ్రాయెల్ ప్రయోజనాల రక్షకుడినని నెతన్యాహు తన వాదాన్ని బలంగా వినిపిస్తున్నారు.ఇజ్రాయెల్ దేశాన్ని రక్షించే క్రమంలో ఇలాంటి ఆరోపణలు చేయడమంటే సముద్రంలో నీటి చుక్కను వేయడమేనని వ్యాఖ్యానించారు. భద్రతా కారణాల దృష్టా రహస్య బంకర్‌లో ఆయన ఇటీవల విచారణకు హాజరయ్యారు. కీలకమైన యుద్ధ సమయంలో ప్రధానిగా బాధ్యతలను నిర్వహిస్తూనే విధిగా కోర్టుకు హాజరయ్యానని తన సాహసాన్ని మరోసారి చెప్పుకున్నారు. ఇజ్రాయెల్ చట్టాల ప్రకారం దోషిగా తేలినా ప్రధాని రాజీనామా చేయవలసిన అవసరం లేదు. గాజాలో ఏర్పడిన మానవతా సంక్షోభాన్ని నివారించాలంటూ భారత్ కూడా పలుమార్లు పిలుపునిచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా పాలస్తీనియన్ల సంక్షేమం కోసం 2.5 మిలియన్ డాలర్ల (రూ. 20.83 కోట్లు) సాయం విడుదల చేసింది. పాలస్తీనా శరణార్థుల కోసం పని చేసే ఐక్యరాజ్యసమితి సంస్థ (యుఎన్‌ఆర్‌డబ్లుఎ)కు భారత్ విరాళం అందజేసింది. యుఎన్‌ఆర్‌డబ్లుఎకు వార్షికంగా 5 మిలియన్ డాలర్ల సాయం అందజేస్తామని భారత్ 2018లోనే హామీ ఇచ్చింది.ఇందులో భాగంగానే 2023 24 సంవత్సరానికి సంబంధించి తొలి విడతగా 2.5 మిలియన్ డాలర్లను అందజేసింది. విద్య, వైద్యం వంటి వాటికి ఐక్యరాజ్య సమితి సంస్థ ఈ నిధులను వెచ్చించనుందని వెస్ట్‌బ్యాంక్ రామల్లాలోని భారత ప్రతినిధి తెలిపారు. పాలస్తీనాకు సహాయం అందించే అలాంటి ఐరాస సంస్థను వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్ తీర్మానించడం గర్హనీయం. పాలస్తీనా రాజ్యస్థాపనకు ఇజ్రాయెల్ వ్యతిరేకిస్తోంది. ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్ మారణహోమాన్ని నివారించడానికి చొరవ తీసుకోకుంటే మరింత అధ్వాన పరిస్థితులు ఏర్పడి మానవత్వమన్నది అసలు చిరునామా లేకుండాపోతుంది. 2024 అత్యంత విషాద ఘట్టంగా గడిచిపోయింది. ఇప్పుడీ కొత్త సంవత్సరంలోనైనా ఇజ్రాయెల్ వంటి రణపిపాస దేశాలకు తగిన ప్రాయశ్చితం కలగాలని మేధావులు కాంక్షిస్తున్నారు.

# గచ్చిబౌలి స్టేడియంలో 11వ తెలంగాణ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్

## పోటీలను ప్రారంభించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ









### - స్పీచ్ పాయింట్స్

**సత్యమేవ జయతే- హైదరాబాద్ :** క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అథ్లెటిక్ పోటీలను నిర్వహిస్తున్న నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్‌కు (NMAA) అభినందనలు, ఇక్కడ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు. క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి, తోటి క్రీడాకారుల నుంచి కొత్త టెక్నిక్స్ నేర్చుకోవడానికి ఇలాంటి ఈవెంట్స్ ఎంతగానో ఉపయోగపడుతాయి.క్రీడలంటే గెలుపు, ఓటముల కోసమే కాదు. శారీరక, మానసిక ఉల్లాసం, ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశం.
చదువుల్లో రాణించాలంటే ఎంత శ్రద్ధ అవసరమో, అంతకంటే ఎక్కువ శ్రద్ధ, ఫోకస్, క్రమశిక్షణ క్రీడల్లో రాణించడానికి అవసరం. ఒకప్పుడు క్రీడలకు, చదువుకు సమప్రాధాన్యత ఉండేది. ఇప్పుడు చదువులు, కెరీర్ అంటూ పిల్లలను ఆటలవైపు వెళ్లినవ్వడం లేదు. ఈ పద్ధతి మంచిది కాదు.ఇప్పుడున్న ఆధునిక జీవన విధానంలో, ఇంతకుముందు కంటే ఎక్కువగా ఇప్పుడే క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నది.
ఆటలు ఆడే పిల్లల్లో పోటీతత్వం, గెలుపోటములను తట్టుకునే శక్తి ఉంటాయి. శారీరకంగా, మానసికండగా దృఢంగా ఉంటారు.
ఇప్పుడున్న కాంపిటీటివ్, సెడెంటరీ లైఫ్ స్టైల్‌లో ఫిజికల్ యాక్టివిటీ పూర్తిగా తగ్గిపోయి, జనాలు బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక



జబ్బులు(లైఫ్ స్టైల్ డిసీజెస్) బారిన పడుతున్నారు.
రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది బీపీ, షుగర్ పేషెంట్లు ఉన్నారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతూనే ఉంది.

ప్రజలు ఆరోగ్యంగా ఉన్న సమాజమే, అన్ని రంగాల్లోనూ పురోగతి సాధిస్తుంది. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పిల్లలు, పెద్ద వాళ్లందరినీ ఆటలు, ఫిజికల్ యాక్టివిటీస్‌లో పాల్గొనేలా ప్రోత్సహించడం ప్రోత్సహించడం చాలా అవసరం.
సీఎం రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలోని మా ప్రభుత్వం ముందు చూపుతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.ఈ యూనివర్సిటీ క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రైనింగ్ అందిస్తుంది. క్రీడల వైపు పిల్లలను, యువతను ఎంకరేజ్ చేసేలా ఉంటుంది.
తల్లిదండ్రులు తమ పిల్లల ఇష్టాలను గ్రహించి, ఆటలు, ఇతర సాంస్కృతిక అంశాల్లో రాణించేందుకు అవసరమైన తోడ్పాటును అందించాలి. చాంపియన్‌షిప్‌లో పిల్లలతో పాటు, పెద్ద వయసు వారు కూడా పాల్గొంటుండడం ఆనందంగా ఉంది.అందరికీ ఆరోగ్యం, ఆటలు అవసరం. ఆటల ద్వారా ఆరోగ్యం అన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
ఆటలు, ఆరోగ్యం ప్రాధాన్యతను వివరించాలి.ఈ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న అందరికీ ఆల్ ది బెస్ట్, ఇక్కడ విజేతలుగా నిలిచి, కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుకుంటున్నాను.జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించేందుకు క్రీడాకారులకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం ద్వారా అందిస్తాం.

# ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం


**సత్యమేవ జయతే - కొందుర్గ్ :** రాష్ట ప్రభుత్వం వర్గీకరణ అమలోకి తీసుకురావాలి. ఎంఆర్పీఎస్ నిర్వహిస్తున్న వెయ్యి గొంతులు లక్ష డప్పులు ప్రదర్శనకు బీసీ సేన పూర్తి మద్దతుతెలంగాణ ఉద్యమంలో కూడా ఎంఆర్పీఎస్ పాత్ర బలంగా ఉంది. ఆఖరి వరకు అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించుకున్న మాదిగ సోదరులకు ఉద్యమాభి వందనాలు. బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ఈరోజు కొందుర్గ్ మండల కేంద్రంలో
ఎంఆర్పీఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఈ సమ్మేళనంలో పాల్గొన్న బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ ఎంఆర్పీఎస్ ఉద్యమం దాదాపు 30 సంవత్సరాలు ఎన్ని ఇబ్బందులు ఒచ్చిన ఎన్ని కష్టాలు ఒచ్చిన ఎంత మంది అవమానించిన ఎక్కడ



వెనకడుగు వెయ్యకుండా అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించుకున్న మిత్రులకు ఉద్యమాభి వందనాలు తెలియజేస్తున్నాను ఎంఆర్పీఎస్ చేయబోయే వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమానికి బీసీ సేన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము తెలంగాణ ఉద్యమంలో కూడా ఎంఆర్పీఎస్ పాత్ర బలంగా ఉన్నదని కెసిఆర్ దీక్ష చేసినప్పుడు మందకృష్ణ గారే జ్యూస్ ఇచ్చి విరమించారని కానీ కేసీఆర్ కి అ కృతజ్ఞత లేదని అందుకే 10 సంవత్సరాలలోనే వారికి ప్రజలు బుద్ధి చెప్పారని రేవంత్ రెడ్డి కూడా అసెంబ్లీలో ఎంత ప్రేమ ఉన్నట్టు మాట్లాడారని అది ఆచరణలో చూపిస్తే బాగుంటుందని వారు అన్నారు అదే ఆరోగ్య శ్రీ పథకం వొచ్చిందే ఎంఆర్పీఎస్ వలన అని ఎంఆర్పీఎస్ అన్ని వర్గాల కోసం పని చేసిందని కావున ఎంఆర్పీఎస్ కి మా మద్దతు కూడా సంపూర్ణ ఉంటుందని వారు అన్నారు ..

## టీపీటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సత్యమేవ జయతే:మెదక్ :** తెలంగాణ పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటిఎఫ్) హవేలీఘన్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం ఎంఈఓ మధుమోహన్ మండల వనరుల కేంద్రం కూచన్ పల్లిలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మధుమోహన్ మాట్లాడుతూ నేడు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న అనేక సౌకర్యాలు ఉపాధ్యాయ సంఘాల పోరాట ఫలితమేననన్నారు.అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి పోరాడితేనే మరిన్ని ఆశించిన ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం టీపీటిఎఫ్ హవేలీ ఘన్పూర్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాచం రాజశేఖర్, కొమ్మ శ్రీనివాస్, టిపిటిఎఫ్ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు కాముని రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సర కాలం గడిచిన ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన అనేక సమస్యలు పెండింగ్ ఉన్నాయని వాటిలో పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలు తొందరగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలనికోరారు. సంవత్సర కాలంగా




ఉపాధ్యాయులకు బకాయిలుగా ఉన్న జిపిఎఫ్ పార్ట్ ఫైనల్, లోన్స్, మెడికల్, సరెండర్ బిల్లులు తొందరగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ బాధ్యులు ఓంకార్ ,స్వామి, శశి కుమార్,పి శ్రీనివాస్,కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజేందర్రెడ్డి, గంగమ్మ భరత్ కుమార్ , సందీప్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి మహోత్సవానికి హాజరైన మాజీ జడ్పీటీసీ, జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు...



**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల :** బాసు శ్యామల, హనుమంతు నాయుడు గారు ఈరోజు గద్వాల పట్టణంలోని రాజీవ్ మార్గ్ నందు టిటిడి కళ్యాణ మండపంలో లిగద్వాల మున్సిపల్ చైర్మన్ దంపతులు శ్రీమతి.శ్రీ బి.యస్.కళావతి కేశవ్ స్వామి అధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి కోటి పుష్పభిషేకం మహోత్సవంలో పాల్గొని,స్వామి వారి మహా మంగళహారతిని తీసికొని,స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.. అనంతరం,మున్సిపల్ చైర్మన్ దంపతులు,బాసు శ్యామల, హనుమంతు నాయుడు ను సత్కరించారు.... ఈ కార్యక్రమంలో మోనేష్,శ్రీ రాములు,తిరుమలేష్,పచర్ల శ్రీనివాసులు,ముని మౌర్య,మల్లపురం రవి,శ్రీను,పరశురాముడు,చాకలి శ్రీను, కామేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.....

## సమ్మెకు సంగిభావం తెలిపిన వట్టె జానయ్య యాదవ్



**సత్యమేవ జయతే - సూర్యాపేట జిల్లా :** సర్వ శిక్ష అభియాన్ గత 26 రోజుల నుండి వారి హక్కుల కై రిలే నిరాహార దీక్షలు చేస్తున్నటువంటి ఒప్పంద ఉద్యోగులందరికీ సంగిభావం తెలియజేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీ సి యం ఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ గారు (బీసీల ప్రతినిధి )వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో మీరు ఇచ్చినటువంటి వాగ్దానాలను.. టీ తాగే లోపు పరిష్కరిస్తామని ఆనాటి ప్రతిపక్ష నేత ఈ నాటి రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎందుకు నెరవేర్చడం లేదు అని ప్రశ్నిస్తూ అధికార పక్షంలో ఉన్నటువంటి యంఎల్ఏ లు యంపి లు వారి యొక్క జీత బత్యాలు పెంచుకుంటూ పోతు వారు విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు కాని వారికీ ఓట్లు వేసిన మనం మాత్రం ర్యాలీలు ధర్నాలు చేస్తూ చాలి చాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకోస్తున్న మనకి సుప్రీం కోర్టు ఇచ్చినటువంటి సమాన వేతనం అమలు చేయడానికి న్యాయ పరమైనటువంటి చిక్కులు ఉన్నాయని దాటవేస్తూ ఈ ప్రభుత్వం కాలం వెళ్ళపుచుతున్నది అని ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్ గారు. కుంభం నాగరాజు గారు. మీర్ అక్బర్ గారు.వల్లాల సైదులు గారు. వైఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ గారు. చాంద్ పాషా గారు ఆవుల అంజయ్య యాదవ్ గారు.లింగాల సైదులు గారు. మామిడి ఉదయ్ గారు. తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మంద కృష్ణ మాదిగ - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గార్ల కలయిక



**సత్యమేవ జయతే - హైదరాబాద్ :** హైదరాబాద్ లో యం.ఆర్.పి.ఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ గారు మరియు బీ.ఎస్.పి మాజీ అధ్యక్షులు, ప్రసుత బీ.ఆర్.ఎస్ నేత, ఐ.పి.ఎస్ అధికారి డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారు సమావేశమయ్యారు. మూడు దశాబ్దాలుగా సాగిన యం.ఆర్.పి.ఎస్ ఉద్యమం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా అనేక అడ్డంకులను దాటుకొని విజయాన్ని సాధించుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకొచ్చుకోవడానికై మాదిగ నేతలను, మేధావులను, ఉన్నత అధికారులను ఐక్యం చేయడంలో భాగంగా యం.ఆర్.పి.ఎస్ అధినేత శ్రీ మంద కృష్ణ మాదిగ గారు %=ా% ప్రవీణ్ కుమార్ గారితో సమావేశం కావడం జరిగింది.మాదిగ జాతి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తన వంతు పాత్రను నిర్వహించాలని మంద కృష్ణ మాదిగ గారు ప్రవీణ్ కుమార్ గారికి తెలియజేశారు.ఎస్సీ వర్గీకరణ డిమాండ్ న్యాయమైనదని , సామాజిక న్యాయం అన్ని కులాలకు దక్కడం కోసం వర్గీకరణ అమలులోకి రావాలని అందుకు తన వంతు పాత్రను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ గారు ,మిట్టపల్లి సురేందర్, దరువు ఎల్లన్న, నలిగంటి శరత్, పాటమ్మ రాంబాబు, ముప్పురి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి –( యం.ఆర్.పి.ఎస్ )

## ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం

### - పురుడు పోసిన తోటి మహిళా



**జిల్లా జనవరి 04 :** ఆర్టీసీ బస్సులో ప్రయాణి స్తున్న క్రమంలో మరియ మ్మకు పురిటి నొప్పులు వచ్చాయి. ఈ విషయాన్ని గమనించిన తోటి ప్రయాణికులు డ్రైవర్కు చెప్పి బస్సును రోడ్డు పక్కన నిలిపివేశారు.ఈ క్రమంలో మరియమ్మకు పురిటి నొప్పులు తీవ్రం కావడంతో బస్సులోనే మహిళలందరూ కలిసి ఆమెకు పురుడు పోశారు. సాటి మహిళా ప్రయాణికు ల సాయం చేసి ఆమెకు సాధారణ ప్రసవం చేశారు. ఈ ఘటన గద్వాల జిల్లా నందిన్నే గ్రామ సమీపంలో చోటుచేసుకుంది,అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆర్టీసీ సిబ్బంది 108 అంబులెన్స్లోని వారిని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి కు తరలించారు. దీంతో తల్లీబిడ్డలు క్షేమం ఉన్నారు.
గతంలోనూ ఈ తరహా ఘటనలు ఆర్టీసీ బస్సులో జరిగాయి.సత్యమేవ జయతే- గద్వాల ఆర్టీసీ బస్సులో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ గర్భిణికి ఆర్టీసీ కండక్టర్, తోటి మహిళా ప్రయాణికుల సాయంతో పురుడు పోశారు. దీనికి స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వారిని అభినందించారు..

## హైడ్రాలో 970 ఔట్ సోర్సింగ్ పోస్టులు..

### ఫుట్‌పాత్‌లతో పాటు ఆక్రమణలను తొలగించడమే లక్ష్యం




**సత్యమేవ జయతే - హైడ్రా:** హైడ్రాలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీకి అడుగులు వేస్తోంది. అతి త్వరలో 970 కాంట్రాక్ట్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు హైడ్రా అధికారులు తెలిపారు. కొత్తగా వచ్చే అధికారులకు ఎలాంటి బాధ్యతలు ఇవ్వాలో కూడా నిర్ణయించినట్లు తెలిసింది. ఈ ఏజెన్సీ ఒక సంవత్సరం పాటు అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన 203 మంది మేనేజర్లు, 767 మంది అసిస్టెంట్లను నియమించనున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల హైడ్రా పరిధిలో ఉన్న నీటి వనరులు, పార్కులు, ప్రభుత్వభూములు, నాలాలను రక్షించడంలో హైడ్రాకు సహాయం చేయడం, అనధికార నిర్మాణాలు, ఆక్రమణలను గుర్తించడం వీరి బాధ్యతగా నిర్ణయించారు. హైదరాబాద్‌లోని ఫుట్‌పాత్‌లతో పాటు జలవనరులు, ప్రభుత్వస్థలాల్లో వెలసిన ఆక్రమణలను తొలగించడంలో వీరిదే కీలకపాత్ర అని అధికారులు చెప్పారు. ఎంపికైన అభ్యర్థులను ఏడు ప్యాకేజీలుగా విభజిస్తారు. మేనేజర్లకు రెండు, అసిస్టెంట్లకు ఐదు ప్యాకేజీలు ఉంటాయి. వీరి జీతాల కోసం మొత్తం ఖర్చు సంవత్సరానికి రూ.31.70 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

## టీపీసిసి చీఫ్‌ను కలిసిన సీనియర్ నేత మ్యాడం బాలకృష్ణ



**సత్యమేవ జయతే మెదక్ :** టీపీసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో సీనియర్ నేత, టీపీసిసి మాజీ అధికార ప్రతినిది మ్యాడం బాలకృష్ణ కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించినట్లు మ్యాడం బాలకృష తెలిపారు. అయన వెంట పలువురు మెదక్ కాంగ్రెస్ నేతలున్నారు.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం కాలమానిని ఆవిష్కరించిన కలెక్టర్



**సత్యమేవ జయతే – నారాయణఖేడ్:** ఉమ్మడి మెదక్ జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం కాలమానిని శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వల్లూరి క్రాంతి కాలమానిని ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ వల్లూరి క్రాంతి మరియు అడిషనల్ కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ కు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంగం సంగారెడ్డి–మెదక్ జిల్లా తరపున జిల్లా అధ్యక్షులు జట్ల. భాస్కర్, చింత బలరాం జిల్లా అడిట్ అధికారి కలసి పుష్పగుచ్ఛములు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాస్, కోశాధికారి న్యాలం శివకుమార్,ఉప అధ్యక్షులు కొండి రాజు, ప్రచార కార్యదర్శి పుల్గం శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి గోంటాల వెంకటేశం, కార్యనిర్వాక కార్యదర్శిలు ముత్యాల సాయిప్రసాద్, రుమాండ్ల వెంకటేశం, కార్యవర్గ సభ్యులు కోట వరప్రతాప్, కంతి రాఘవేందర్,గుజ్జెటి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు..



**సత్యమేవ జయతే, కుత్బుల్లాపూర్ ప్రతినిధి :–** నూతన సంవత్సర సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర శాసనసభ –స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి.

## జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్




**సత్యమేవ జయతే– సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు... నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కలెక్టర్‌తో చర్చించారు...నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తిచేయాలని కలెక్టర్ ను కోరారు...గత ప్రభుత్వంలో మంజూరైన నిధులను విడుదల చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కలెక్టర్ ను కోరారు ...

## ఎమ్మెన్నార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**సత్యమేవ జయతే /హత్నూర:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సిరిపురం గ్రామంలో ఎమ్మెన్నార్ హాస్పటల్ మెద్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెద్వాన్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మెన్నార్ హాస్పటల్ వారి సౌజన్యంతో వివిధ రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సిరిపుర మాజీ ఎంపీటీసీ నరేందర్, మాట్లాడుతూ ఎమ్మెన్నార్ ఆస్పత్రి సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమని అభినందించారు. ఈ ఉచిత క్యాంపు వల్ల 150 మంది పరీక్షలు నిర్వహించి పదిమంది శాస్త్ర చికిత్స నిమిత్తం ఎమ్మెన్నార్ ఆస్పత్రికి రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టరు మెడ్విన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలి 216వ జన్మదిన వేడుకలు.

### దివ్యాంగుల ప్రజావాణి కి 14 దరఖాస్తులులి

### ఈనెల 8న దివ్యాంగుల కొరకు ప్రత్యేక జాబ్ మేళా ... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .





**సత్యమేవ జయతే– సంగారెడ్డి** సంగారెడ్డి ,జనవరి 04:– జిల్లా మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖఆధ్వర్యంలో అంధుల అక్షర ప్రదాత లూయీ బ్రెయిలీ 216 వ జన్మదిన వేడుకలు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరై కలెక్టరేట్లోని లూయీ బ్రెయిలీ విగ్రహానికి పూలలంకరణ గావించి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లూయి బ్రెయిలీ తనకు అంధత్వం వచ్చిందని బాధపడకుండా అంధులు చదువుకోడానికి వీలుగా ప్రత్యేక లిపిని కనుగొన్నారని అన్నారు. బ్రెయిలి లిపి ద్వారా అంధులు చదవగలగటం ప్రారంభించి, తమ జీవితాల్లో స్వావలంబన సాధించారు. బ్రెయిలి లిపి ఆధారంగా కంప్యూటర్లలో బ్రెయిలి స్క్రీన్ రీడర్‌లు, టచ్ స్క్రీన్ బ్రెయిలి పరికరాలు అభివృద్ధి చెందాయని తెలిపారు . బ్రెయిలి లిపి ఒక సింపుల్ కాన్సెప్ట్ అయినా, అంధుల చదవడం, వ్రాయడం, విద్యను స్వేచ్ఛతో పొందడంలో గణనీయమైన మార్పు తీసుకొచ్చింది. ఈ లిపి 6 బిందువుల ఆధారంగా రూపొందించబడింది, ఇది అక్షరాలు, సంఖ్యలు, సంగీతం వంటి వివిధ అంశాలను సులభంగా ప్రదర్శించగలుగుతుంది. బ్రెయిలీ లిపి ఆధారంగా ఎంతోమంది అంధులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు . సివిల్ సర్వీసులల్లో ర్యాంకులు సాధించి కలెక్టర్లు అవుతున్నారని గుర్తు చేశారు . అంధులు సామాన్యులకు కూడా తీసిపోకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అంధులు అందరూ తమ వైకల్యాన్ని మరచి, మనోధర్యంతో పట్టుదల వదలకుండా కృషిచేసి విజయం సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. జిల్లాలో అందులో కోసం ప్రత్యేకంగా సౌండ్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు .లూయిస్ బ్రెయిలి అందరికి మార్గదర్శనం, అంధుల పట్ల శ్రద్ధ, అభిరుచి ,సేవా భావంతో చేసిన పనులు మనందరికీ స్ఫూర్తి. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి తన లక్ష్యాన్ని చేరుకునే శక్తి నిచ్చింది. లూయిస్ బ్రెయిలి పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచి అంధుల హక్కుల కాంతి వంతమైన చిహ్నంగా నిలుస్తుందని , లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు సందర్భముగా అంధులకు జ్ఞాపకం అందజేశారు. అనంతరం బ్లైండ్ స్టిక్స్ ను పంపిణీ చేశారు. జిల్లాలోని దివ్యాంగుల సమస్యలు పరిష్కారానికి ప్రతి నెల మొదటి శనివారం ప్రత్యేక ప్రజావాణిని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా శనివారం నిర్వహించిన ప్రజావాణిలో 14 దరఖాస్తులు అందాయని తెలిపారు. అందులో పెన్షన్ల కొరకు, ఉపకరణముల కొరకు దరఖాస్తుల అందాయని తెలిపారు .

ఈ ప్రత్యేక ప్రజావాణి దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికై ఇక నుండి ప్రతి నెల మొదటి శనివారం ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దివ్యాంగుల కొరకు ప్రైవేట్ రంగంలో జాబులు కొరకు జిల్లా ఉపాధి అధికారి ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ఆడిటోరియంలో యందు ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా లోని నిరుద్యోలైన దివ్యాంగులు తగిన విద్యార్థులు గల ధృపత్రాలతో హాజరై ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు . ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, జడ్పి సీఈవో జానకి రెడ్డి , జిల్లా సంక్షేమ అధికాణి, శ్రీమతి కె లలిత కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా అంధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎస్. ప్రవీణ్ కుమార్ ,ఏ లక్ష్మణ్ , కే మహేష్ ,జ్ఞానేశ్వర్ , విట్టల్, జుబేదా, రాంశెట్టి , తదితరులు పాల్గొన్నారు

# ప్రజల యొక్క భద్రతే మా లక్ష్యం

### అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి.

### - మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు.



**సత్యమేవ జయతే: టేక్మాల్ ప్రతినిధి** వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి హెచ్చరించారు. రోడ్డు సేఫ్టీ 33వ భద్రతా వారోత్సవాలలో భాగంగా మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో రోడ్డు నిబంధనలపై హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపినట్లు అయితే ప్రమాదం జరిగే కష్టాలను కళ్ళకు కట్టినట్లు వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా రోడ్డుపైనకు రావద్దని. కాగితాలు లేని నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ప్రైవేటు వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని సూచించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం ప్రమాదకరమని వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ ఎవరు మాట్లాడకూడదని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడడం అత్యవసరమైతే వాహనాన్ని రోడ్డు పక్కకు నిలుపుకొని ఫోన్ మాట్లాడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. నిబంధనలు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజూ పోలీసులు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో టేక్మాల్ ఎస్సై రాజేష్, ఏఎస్సై తుక్కయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మంత్రికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**సత్యమేవ జయతే – నారాయణఖేడ్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను శనివారం మినిస్టర్ క్వాటర్స్ లో కలిసి నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోకు అదనపు నూతన బస్సులను మంజూరు చేయాలని కోరారు.నారాయణఖేడ్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రతి సోమవారం ఫిర్యాదులు స్వీకరిస్తాం... ఆధారాలతో రావాలి: హైడ్రా కమిషనర్ రంగనాథ్

### ఉదయం 11 నుంచి సాయంత్రం 5 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తామని వెల్లడి

### మధ్యలో 2 నుంచి 3 గంటల వరకు బ్రేక్!

### ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ



అక్రమ నిర్మాణాలకు సంబంధించి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి ప్రతి సోమవారం హైదరాబాద్ నగర ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లోని హైడ్రా కార్యాలయం ఉన్న బుద్ధ భవన్‌లో ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, ఆ తర్వాత 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అయితే ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని సూచించారు. ఈ విషయంలో అనుమానాలు ఉంటే హైడ్రా కార్యాలయాన్ని సంప్రదించవచ్చని చెప్పారు. 040-29565758, 040-29560596 నెంబర్లకు ఫోన్ చేసి కూడా అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.మరోవైపు, మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా ఇక్కడ వంద అడుగుల రోడ్డును అనుకొని 5 అంతస్తుల బిల్డింగ్ అక్రమంగా నిర్మిస్తున్నట్లు హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

# “మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు



సత్యమేవ జయతే – తుప్రాన్ : తూప్రాన్ : డబ్బుల కోసం సహజీవనం చేస్తున్న మహిళను హత్య చేసిన కేసును పోలీసులు ఛేదించారు. సీఐ రంగా కృష్ణ ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం%ౌ% బీహార్ రాష్ట్రానికి చెందిన సూరజ్ కుమార్ చంద్ర వంశీ అనే వ్యక్తి నీతూ దేవిని వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. 2022లో బీహార్ ముజఫర్ పూర్ రిక్షా నడుపుతుండగా రజినీ దేవి అనే మహిళ తో పరిచయం ఏర్పడి శారీరక సంబంధం పెంచుకుని సహజీవనం చేశాడు. అక్కడి నుంచి హైదరాబాద్ లో కొన్ని రోజులు ఉండి 2023 అక్టోబర్ లో మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కళ్ళకాల్ శివారులో గీత ప్యానెల్ ప్రొడక్ట్ కంపెనీ కి వచ్చి భార్యాభర్తలుగా చెప్పి అక్కడే ఉండి కంపెనీలో పని చేశారు. ఈ సమయం లో ఇద్దరికీ డబ్బుల విషయంలో గొడవ జరగడంతో 18 అక్టోబర్ రోజు మద్యం సేవిస్తూ డబ్బులు ఇవ్వాలని అడగగా ఆమె నిరాకరించింది. ఇంకోరితో అయిన ఉంటా కానీ నీకు డబ్బులు ఇవ్వను అనడంతో ఆవేశానికి గురయిన సూరజ్ కుమార్ ఆమె గొంతుకు చున్ని కట్టి చంపేసి ఆమె దగ్గర ఉన్న రూ.7,000 తీసుకుని అందులో నుండి రూ.1500 లతో ఫోన్ కొనుగోలు చేసి మిగతా రూ. 5500 వేల రూపాయలతో ఢిల్లీలో తన వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేశారు. డబ్బులు అయిపోగానే మళ్ళీ తిరిగి పనికోసం వస్తుండగా తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, ఎస్ఐ సుభాష్ గౌడ్ తమ సిబ్బందితో కలిసి చాకచక్యంగా పట్టుకుని అతని వద్ద నుంచి సెల్ ఫోన్ రికవరీ చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.

# చికిత్స నిమిత్తం 100000/ ఒక లక్ష రూపాయల ఎల్ఓసీ ని అందజేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి.




సత్యమే జయతే/ న్యూస్ శివంపేట. శివంపేట మండలం పెద్దగొట్టి ముక్కుల గ్రామానికి చెందిన జే .రిషి అనారోగ్యంతో హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపతిలో చికిత్స పొందుతున్నారు ఇందుకుగాను ఆపరేషన్ నిమిత్తం మంజూరైన ఒక లక్ష రూపాయల ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే సునితారెడ్డి శనివారం నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో పెద్ద గొట్టిముక్కుల తాజా మాజీ సర్పంచ్ చంద్రకళా శ్రీశైలం యాదవ్ కి అందజేశారు, ఈ సందర్భంగా సునితారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక స్థితిగతులు బాగాలేక వైద్యం చేయించుకునే స్థోమత లేక అనేక మంది అప్పులు చేసి ఇబ్బందుల పాలవుతున్నారు కావున వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడూరు యధాగౌడ్,మర్రి మహేందర్ రెడ్డి ,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, పట్టణ బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, సత్యం గౌడ్ ,షేక్ హుస్సేన్,ప్రసాద్ మండల పార్టీ అధ్యక్షులు భోగ శేకర్, హైమద్,సద్దాం,సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా తెలంగాణ రాష్ట్రంపై పడే ప్రభావాన్ని హైదరాబాద్ ఐఐటీకి చెందిన బృందంతో అధ్యయనం

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా తెలంగాణ రాష్ట్రంపై పడే ప్రభావాన్ని హైదరాబాద్ ఐఐటీకి చెందిన బృందంతో అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు.

ఐఐటీ బృందంతో సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించి నెల రోజుల్లో సమగ్ర అధ్యయన నివేదిక తయారు చేయించాలని చెప్పారు. ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన నీటి పారుదల శాఖపై సమావేశంలో పరిస్థితిని సమీక్షించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, నీటి పారుదల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌లతో పాటు ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం



చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. 2022లో 27 లక్షల క్యూసెక్‌ల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు అధికారులు వివరించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు )తో పాటు కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ముఖ్యమంత్రిఆదేశించారు. వరద జలాల ఆధారంగా బనకచర్ల నిర్మిస్తున్నట్టుగా ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందనీ, ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు వివరించినప్పుడు తక్షణం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ అభ్యంతరాలను తెలియజేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.

# జిల్లా స్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్.

### ఫలితాలు వెల్లడించి బహుమతులు అందజేసిన డిఈఓ



సత్యమేవజయతే: మెదక్ మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ ను శనివారం నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన ప్రశ్నపత్రాల సీల్డ్ కవర్ ను మండల విద్యాధికారి నీల కంఠం గారి చేతుల మీదుగా విడుదల చేయగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిఈఓ డాక్టర్ రాధా కిషన్ బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో టి.సంజన, ద్వితీయ స్థానంలో డి.విశాల్ తృతీయ స్థానం జి . సుజాత, ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ స్థానంలో జి. మానస ద్వితీయ స్థానంలో కే.అక్షయ్ తృతీయ స్థానంలో బి. కావేరి. రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ స్థానం లో ఎన్. దశరథ్ ద్వితీయ స్థానంలో కావేరి టీజి ఎంఎస్ తృతీయ స్థానంలో సంజయ్ రామస్వామి ఎంజెపి,ప్రైవేట్ స్కూల్స్ విభాగం నుండి ప్రథమ స్థానంలో కే. సృజన, ద్వితీయ స్థానంలో సాయి కష్యప్ . తృతీయ స్థానంలో మహాలక్ష్మిలు నిలిచారు. వీరికి డిఈఓ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు అనంతరం డిఈఓ డాక్టర్ రాధా కిషన్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడానికి, పర్యావరణ పరిరక్షణకు, మంచి పౌరులకు తీర్చిదిద్దడానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉపయోగపడే విధంగా బోధించాలని వారన్నారు.

ఈ కార్యక్రమంలోఏ.ఎం. ఓ సుదర్శన్ మూర్తి,టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కొండల్ రెడ్డి, మెదక్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తిరునగిరి నర్సింలు , ఫోరం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ, టి పి టి ఎఫ్ యుటిఎఫ్ అధ్యక్షులు యాదగిరి, పద్మారావు, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ దేవయ్య, సోషల్ ఫోరం సభ్యులు రవిబాబు, సిద్ధిరాములు, శివరాజ్, కృపాకర్ రెడ్డి, సత్యనారాయణ,దేవి సింగ్,శ్రీనివాస్ ,ప్రసాద్ రెడ్డి, సంజీవ్,సాయిలు లింగం,ఆంజనేయులు, స్వరూప రాణి, పోచయ్య, వీరేశం, రఫీ, , రాధ కృష్ణ పాల్గొన్నారు

# రేగోడు లో నూతన 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన మండల కాంగ్రెస్ నాయకులు

సత్యమేవజయతే :రేగోడు: మండల కేంద్రమైన రేగోడులో నూతన 108అంబులెన్స్ ను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రారంభించారు. రేగోడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటివరకు అంబులెన్స్ లేకపోవడంతో అత్యవసర సమయంలో ప్రజలు ఇబ్బంది పడే వారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకుని రేగోడుకు నూతన 108 అంబులెన్స్ ను మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబరావ్, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మాజీ ఆప్షన్స్ సభ్యులు చోటు బాయ్, వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు శంకరప్ప, నాయకులు పెట్రోల్ బంక్ కృష్ణ, చక్రపాణి, మల్లికార్జున్, డిశాబ్ తదితరులు పాల్గొన్నారు,



## రోడ్డు పనులు పరిశీలించిన వైస్ చైర్మన్, మాజీ ఎంపిటీసీలు



సత్యమేవ జయతే / నారాయణఖేడ్: నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని చాంద్ ఖాన్ పల్లి శివారు నుండి కంగ్టి రహదారి వరకు జరుగుతున్న ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని కరసగుత్తి రహదారి నుండి కంగ్టి రహదారి, చాంద్ ఖాన్ పల్లి నుండి కంగ్టి రహదారి వైపు వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ వల్ల దూరభారం తగగడంతో పాటు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో జరుతున్న రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, అంజిరెడ్డి, బాబురావు, నగేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 813 వ అజ్మీర్ ఉర్స్ ఉత్సవాలు



సత్యమేవ జయతే – సంగారెడ్డి బ్యూరో జహీరాబాద్ పట్టణంలో 813 వ ఉర్సు ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ ఎం.పీ సురేష్ సెట్కర్,చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ చైర్మన్ టాన్వీర్ ఎంపిటిసి సభ్యులు షేక్ హాఫీజ్, అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొని జహీరాబాద్ పట్టణంలోని 813 వ ఉర్సు ఉత్సవాలకార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు. ఎస్సై రాజేష్.



సత్యమేవ జయతే: టేక్మాల్ మండల కేంద్రమైన టేక్మాల్ లో శనివారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపితే చర్యలు తప్పవని అన్నారు. వాహనదారులు సరైనా నెంబర్ ప్లేట్, సరైనా ధ్రువపత్రాలు లేని పక్షంలో వాహనాలను సిజ్ చేస్తామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై తుక్కయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఈనెల ఆరవ తేదీన నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆసిఫాబాద్ పర్యటన



సత్యమేవ జయతే –నిజామాబాద్ నిజామాబాద్ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత గారి ఆసిఫాబాద్ నియోజకవర్గ పర్యటన వివరాలు

తేది 06/01/2025

1. ఉదయం 9.30 నిమిషాలకు నర్నూర్ రోడ్ వద్ద కార్యకర్తల స్వాగతం , బైక్ ర్యాలీ
2. జైనుర్ మండలంలో కార్యకర్తల స్వాగతం , బైక్ ర్యాలీ
3. జైనుర్ మండలంలోని దేవుగూడ గ్రామంలో మెస్రం నీల బాయి బాధితురాలు వారి కుటుంబాన్ని పరామర్శ కార్యక్రమం
4. జైనుర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన
5. జైనుర్ మండలంలోని ఆశ్రమ బాలికల పాఠశాల సందర్శన
6. కేరమేరి మండల కార్యకర్తల స్వాగతం , బైక్ ర్యాలీ
7. ఆసిఫాబాద్ మండల కార్యకర్తల స్వాగతం , బైక్ ర్యాలీ వాంకిడి మండలం వరకు
8. వాంకిడి మండల కార్యకర్తల స్వాగతం బైక్ ర్యాలీ
9. వాంకిడి మండలంలోని దాబా గ్రామంలో విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శ కార్యక్రమం
10. లంచ్ గౌరవ ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మి గారి నివాసంలో
11. రెబ్బెన మండల కార్యకర్తల స్వాగతం బైక్ ర్యాలీ తదనంతరం గోలేటిలోని %ఐదీ+ఖా% కార్యాలయంలో సింగరేణి కార్మికులతో సమావేశం

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు IFSC కోడ్ మారింది.. చెక్ డిటెయిల్స్..!!




**సత్యమేవ జయతే- హైదరాబాద్** దేశంలోని అతిపెద్ద గ్రామీణ బ్యాంకుల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (Telangana Grameena Bank) ఒకటి. అయితే ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (PGVB) ఉన్న తెలంగాణలోని బ్యాంకు శాఖలన్నింటిని టీజీబీ(TGB)లో విలీనం చేశారు జనవరి 1, 2025 నుంచి విలీనం అమల్లోకి వచ్చింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్న కస్టమర్లకు సంబంధించి ఏటీఎం కార్డులు, చెక్ బుక్కులు, బ్యాంకింగ్ యాప్ లు, ఆన్ లైన్ బ్యాకింగ్ ఇలా చాలా కస్టమర్ సర్వీసుల్లో కొన్ని మార్పులు జరిగాయి. అవేంటో చూద్దాం..పాత ఏటీఎం కార్డులు మార్చుకోవాలంటే.. ఖాతా ఉన్న శాఖలో సంప్రదించాలి.కొత్ చెక్ బుక్కులు ఇప్పటికే జారీ చేశారు. పాత చెక్ బుక్కులు ఉంటే.. బ్రాంచ్ లో అప్పగించాలిచెక్కులు ఇదివరకే జారీ చేసి ఉంటే.. 90 రోజుల్లో చెల్లుబాటు అవుతాయి.ఇక మొబైల్ బ్యాంకింగ్ కు సంబంధించి.. కస్టమర్లు ప్లేస్టోర్ లేదా యాపిల్ స్టో ర్ నుంచి %TGB Mobile banking app% ను డౌన్ చేసుకొని మరోసారి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.ఇంటర్నెట్ బ్యాంకింగ్ కు కస్టమర్లు www.tgbhyd.in%ను సందర్శించి ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలను కొనసాగించొచ్చు.RTGS, NEFT% లావాదేవీలకు ఉపయోగించే IFSC కోడ్ కూడా మారింది. ఇకపై SBIN0RRDCGBను వినియోగించాలి.టీజీబీ వాట్సాప్ బ్యాంకింగ్ అండ్ మిస్ కాల్ అలర్ట్ సేవల కోసం నంబర్ 92780 31313ను సంప్రదించాలి.

### పటాన్చెరు డివిజన్ పరిధిలోని నందన్ రతన్ ఫ్రైడ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్









**సత్యమేవ జయతే -పటాన్చెరు** నందన్ రతన్ ఫ్రైడ్ కాలనీలో వర్షాకాలం వచ్చిందంటే కాలనీ మొత్తం చెరువులా మారిపోయేదని, కానీ ఈ విషయమై తాను %+ఎవీజ% కౌన్సిల్ మీటింగ్ లో సమస్యను లేవనెత్తి ప్రత్యేక బాక్స్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మింపజేసి వరద నీరు నిలవకుండా తొలగిపోయేలాగ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టులో దేవేందర్ రాజు గారితో కలిసి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు కాసేపు షటిల్ ఆడారు.



**సత్యమేవ జయతే -యాదగిరిగుట్ట**: యాదగిరిగుట్ట శ్రీ శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహా స్వామి వారి దివ్య స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేక మహెూత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఆహ్వానించారు. ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు యాదగిరిగుట్టలో దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక కార్యక్రమం జరగనుంది.దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారు, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్ గారితో పాటు యాదగిరిగుట్ట ఆలయ ఈవో, అర్చకులు సచివాలయంలో ముఖ్యమంత్రి గారిని కలిసి ఈ మేరకు ఆహ్వానాన్ని అందజేశారు.

### నూతన సంవత్సర శుభాకాంక్షలు



**సత్యమేవ జయతే -సంగారెడ్డి** సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన మల్కాపూర్ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి కొల్చారం మాజీ జేపీటీసీ రవితేజ రెడ్డి బీ.సీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి

# అంధుల హక్కుల సాధన కోసం ఉద్యమం

### ప్రభుత్వ సమాచారం బ్రేయిలి లిపి లో ముద్రించాలి

### NPRD ఆధ్వర్యంలో లూయిస్ బ్రేయిలి 216వ జయంతి ఉత్సవాలు



**సత్యమేవ జయతే - సంగారెడ్డి బ్యూరో** :అంధుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని %చీూ=ణ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, అంధుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్, %చీూ=ణ% జిల్లా అధ్యక్షులు యం బస్వరాజు అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు కేవల్ కిషన్ భవన్లో అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రేయిలి 216వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూయిస్ బ్రేయిలి 1809 సం. జనవరి 4 న పారిస్ దగ్గరలోని "క్రూవే" గ్రామంలో జన్మించారాని అన్నారు.చిన్న తనంలోనే ప్రమాదవశాత్తు రెండు కళ్ళను కోల్పోయి తన 4వ ఏట పూర్తిగా అందునిగా మారినరాని అన్నారు.పారిస్‌లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలలో చదువుకున్నారని, బ్రెయిల్ అసాధారణ ప్రతిభ సామర్థ్యాలు గల వ్యక్తిగా రాణించినరని తెలిపారు.పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రులు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే లిపి తయారీకై కృషిచేసారని పేర్కొన్నారు.1821 లో ఛార్లెస్ బార్బియర్ అనే సైనికాధికారి, తన సైనికులు చీకటిలో కూడా తాను పంపిన సమాచారం గుర్తించేందుకు 12 ఉబ్బెత్తు చుక్కలతో సంకేత లిపిని తయారు చేసారని అన్నారు.దీని గురించి తెలుసుకున్న బ్రెయిలీ 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను అంకెలను, సంగీత చిహ్నాలను రూపొందించి, అంధుల జీవితాల్లో వెలుగులు నింపినరాని అన్నారు.ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమ%శీ% పట్టించుకోవడం లేదన్నారు.ప్రభుత్వ సమాచారం అంధులకు అందుబాటులో ఉండేందుకు బ్రేయిలి లిపిని విస్తృతం చేయాలని డిమాండ్ చేశారు.సామూహిక ప్రాంతాలు అంధులకు అందుబాటులో ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంధుల కోసం ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగుల చట్టాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందినయని అన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తుందని ఆరోపించారుఈ కార్యక్రమంలో అంధుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బిక్షపతి, లింగం, లక్ష్మణ్, చంద్రయ్య, రాములు, %చీూ=ణ% జిల్లా ఉపాధ్యక్షులు జయలక్ష్మి,లలిత, రాంచందర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్, వెంకన్న, కృపవరం, తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి




**రామచంద్రాపురం:**రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల అన్నారు. శుక్రవారం రాత్రి తెల్లాపూర్ లో అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు కొల్లూరి సత్తయ్య, కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో చేపట్టిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపాలిటీ లో పనిచేసే 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు స్వేటర్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మహిళలను కోటీశ్వరులను చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని. ఇచ్చిన మాటల ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని తెలిపారు. మహిళలు చదువుతూనే అన్ని రంగాల్లో రాణిస్తారు అన్న లక్ష్యంతో నాడు సావిత్రిబాయి పూలే మహిళలు చదువుకునే విధంగా ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. నాటి ఆమె కృషివలని నేడు తాము చదువుకొని ఈ స్థాయిలో ఉన్నామని తెలిపారు. అలాంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కొల్లూరి సత్తయ్య ఎడ్యుకేషనల్ సోసైటీని ఏర్పాటు చేసి కుల మతాలు కతీతంగా పేద విద్యార్థులకు విద్యను అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. పేదల అభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషి హర్షదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, అరుణ్ గౌడ్, మవీన్ గౌడ్, తూర్పు శ్రీనివాస్, తెల్లాపూర్ పిఎసిఎస్ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా భవన్స్ భవనోత్సవ్..

### అందర్నీ ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన



**రామచంద్రాపురం:**రామచంద్రాపురంలోని భేల్ టౌన్షిప్ లో గల భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం సాయంత్రం భవనోత్సవ్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భేల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భరణిధర్ రాజా, విశిష్ట అతిథిగా భవన్స్ హైదరాబాద్ కేంద్ర వైస్ చైర్మన్ గోపాలకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ భవన్స్ పాఠశాల చదువుతోపాటు విద్యార్థులకు అన్ని రకాల శిక్షణను అందిస్తూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నారని అన్నారు. నేడు చదువు, క్రీడలు, ఇతర నైపుణ్యాలతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరం అని అన్నారు. భవనోత్సవ్ కార్యక్రమం సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేసిన కళా ప్రదర్శన, సాంస్కృతి కార్యక్రమాలు అక్కడికి వచ్చిన వారందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథులు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమా శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ శ్రీవాణి, హెడ్ మిస్సెస్ భాను నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్టిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ





**సత్యమేవ జయతే :మెదక్** టిఆర్టిఎఫ్ డైరీ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రాధాకిషన్ లు శనివారం కలెక్టరేట్ లో వేర్వేరుగా ఆవిష్కరించారు. కొత్త సంవత్సరం లో జిల్లాలో విద్యారంగం మరింత బలోపేతానికి కృషిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో టీఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్, జిల్లా ప్రధాన ఖార్యదర్శి బి.ఐలయ్య జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధిరములు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మోహన శర్మ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాలను నిర్భయంగా వ్రాసే దిన పత్రిక నవతెలంగాణ

### నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన శ్రీ లక్ష్మి నరసింహా స్వామీ దేవస్థానం చైర్మెన్ నరసింహా రాజ్



సత్యమేవ జయతే.ఐడిఏ బొల్లారం నిజాలను నిర్భయంగా వ్రాసే దిన పత్రిక నవతెలంగాణ అని శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం చైర్మెన్ నరసింహా రాజ్ అన్నారు.శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,కడప జిల్లా ప్రొద్దుటూరులోని శ్రీ లక్ష్మి నరసింహా స్వామీ దేవస్థానం లో నవతెలంగాణ దిన పత్రిక నూతన 2025 సంవత్సరం క్యాలెండర్ ను చైర్మెన్ నరసింహా రాజ్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిరంతరం ఎన్నో సమస్యల్ని వెలికితీసి ముందు ఉండే నవతెలంగాణ దిన పత్రిక సంస్థ కు, సిబ్బంది కి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, ఆలయం ప్రధాన అర్చకులు సంతోష్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# హష్ మనీ కేసులో జైలుకు వెళ్లనున్న ట్రంప్! న్యాయమూర్తి ఏమన్నారంటే?

డొనాల్డ్ ట్రంప్‌పై దాఖలైన హుష్ మనీ కేసును కోర్టు విచారించింది. ఈ కేసులో కోర్టు ఏమి చెప్పిందో అర్థం చేసుకునే ముందు, హుష్ మనీ కేసు ఏమిటో తెలుసుకోవడం ముఖ్యం. జనవరి 10 న ఈ కేసులో ట్రంప్‌నకు జైలు శిక్ష విధించడం జరుగుతుందా? లేదా అన్నదీ ఆసక్తికరంగా మారింది. మరోవైపు, ట్రంప్‌పై ఇప్పటి వరకు మరో మూడు కేసులు నమోదయ్యాయి. ఒకటి క్లాసిఫైడ్ డాక్యుమెంట్‌లకు సంబంధించినది. రెండోవది 2020 ఎన్నికలలో తన ఓటమిని తిప్పికొట్టడానికి అతను చేసిన ఆరోపణలకు సంబంధించినవి.అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌నకు హుష్ మనీ కేసులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హుష్ మనీ కేసులో డొనాల్డ్ ట్రంప్ శిక్షను జనవరి 10న న్యాయమూర్తి ప్రకటించనున్నారు. ఒకవైపు జనవరి 20న ట్రంప్ దేశ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనుండగా, మరోవైపు ప్రమాణ స్వీకారానికి కొద్ది రోజుల ముందు ట్రంప్ న్యాయమూర్తి ఎదుట హాజరుకావాల్సి ఉంది.అమెరికా కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాపార రికార్డులను తప్పుడు గణనలపై మే నెలలో దోషిగా నిర్ధారించారు. ఈ విషయం 2016 సంవత్సరానికి సంబంధించినది. 2016 అధ్యక్ష ఎన్నికలకు ముందు పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు ట్రంప్ రహస్యంగా 1,30,000 డాలర్లు చెల్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. ట్రంప్‌తో తనకున్న సంబంధానికి సంబంధించి స్టార్మీ డేనియల్స్ తనను బెదిరిస్తున్నందున ట్రంప్ ఈ చెల్లింపు చేసినట్లు సమాచారం. అయితే ఈ కేసులో ట్రంప్ మాత్రం ఈ ఆరోపణలు అవాస్తవమని, తానేమీ తప్పు చేయలేదని అంటున్నారు.న్యాయమూర్తి జువాన్ మెర్చాన్ అమెరికా ఎన్నికల సమయంలో ఈ కేసుపై విచారణను నిలిపివేశారు. ట్రంప్ రక్షణ, ప్రాసిక్యూషన్ కేసు భవిష్యత్తును పరిగణనలోకి తీసుకునేలా శిక్షను నిరవధికంగా వాయిదా వేశారు. దీని తర్వాత, ఈ విషయంపై మరోసారి చర్యలు తీసుకుంటూ, న్యూయార్క్‌లో డొనాల్డ్ ట్రంప్ తన రహస్య డబ్బు కేసులో జనవరి 10 న శిక్ష విధించాలని కోర్టు ఆదేశించింది. అయితే జనవరి 20న దేశాధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేయాల్సి ఉండగా, జనవరి 10న హుష్ మనీ కేసులో శిక్ష ఖరారు కానుంది.జనవరి 10న ట్రంప్‌నకు ఎలాంటి శిక్ష వేస్తారు. అధ్యక్షుడయ్యేలోపు జైలుకెళ్లే అవకాశం ఉందా అన్నదే ప్రస్తుతం అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న. అయితే, ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమిస్తూ న్యాయమూర్తి కొన్ని సూచనలు కూడా ఇచ్చారు. న్యాయమూర్తి జువాన్ మెర్చాన్



ట్రంప్‌నకు జైలు శిక్ష, పరిశీలన లేదా జరిమానా విధించడం లేదని, బదులుగా అతనికి షరతులు లేని డిశ్చార్జ్ ఇస్తానని సూచించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ వ్యక్తిగతంగా లేదా వాస్తవంగా విచారణకు హాజరుకావచ్చని కూడా న్యాయమూర్తి తెలిపారు.కొత్తగా ఎన్నికైన ప్రెసిడెంట్ ట్రంప్‌ను శిక్షించేందుకు తనకు చాలా ఆప్షన్‌లు ఇచ్చారని, ఇందులో తాను ఈ కేసుతో చెదిరిపోకుండా అధ్యక్షుడి బాధ్యతలను నిర్వహించగలనని జస్టిస్ మార్చన్ అన్నారు. 2029లో అధ్యక్ష పదవీకాలం పూర్తికాగానే ట్రంప్ (78)కు శిక్ష విధించాలనేది తనకు ఇచ్చిన మొదటి ఆప్షన్ అని న్యాయమూర్తి తెలిపారు. లేదా జైలుకు వెళ్లకుండా ఉండే శిక్షను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గత నెల, జస్టిస్ మెర్చన్ ట్రంప్ హుష్ మనీ నేరారోపణ చెల్లుబాటు అవుతుందని తీర్పు ఇచ్చారు. ప్రస్తుతం పదవిలో ఉండగానే నేరస్థుడిపై శిక్ష పడిన తొలి అధ్యక్షుడిగా ట్రంప్ రికార్డులకెక్కనున్నారు. శిక్ష తర్వాత, అతను ఈ నిర్ణయంపై అప్పీల్ చేయవచ్చు. అంతకుముందు, నవంబర్ 26 న హుష్ మనీ కేసులో ట్రంప్‌కు శిక్ష విధించాల్సి ఉంది. అయితే ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన తర్వాతన్యాయమూర్తి మార్చన్ ఈ తేదీని వాయిదా వేశారు.గతంలో, ట్రంప్ తన ఎన్నికల విజయాన్ని ఉపయోగించి ఈ కేసును కొట్టివేయడానికి ప్రయత్నించారు. అయితే, మెర్సీ కేసును వెంటనే కొట్టివేయాలని, శిక్షను పొడిగిస్తూ న్యాయమూర్తి తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ తరుపు న్యాయవాదుల బృందం విమర్శించింది. జడ్జి నిర్ణయాన్ని ట్రంప్ బృందం వ్యతిరేకిస్తోంది. శుక్రవారం, ట్రంప్ ప్రతినిధి, న్యాయమూర్తి మెర్చన్‌కు శిక్ష విధించడాన్ని విమర్శించారు. ట్రంప్ ఎటువంటి శిక్షను ఎదుర్కోకూడదని అన్నారు.

ఇదిలావుంటే, వ్యాపార రికార్డులను తప్పుదారి పట్టిస్తే %ఖా%లో నాలుగు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుంది. కానీ కనీస శిక్ష లేదు. జైలు శిక్ష అవసరం లేదు. తన ఎన్నికల విజయానికి ముందు, న్యాయ నిపుణులు ట్రంప్ వయస్సు, అతని చట్టపరమైన రికార్డును బట్టి జైలు శిక్ష అనుభవించే అవకాశం లేదని భావించారు. మరోవైపు, ట్రంప్‌పై ఇప్పటి వరకు మరో మూడు కేసులు నమోదయ్యాయి. ఒకటి క్లాసిఫైడ్ డాక్యుమెంట్‌లకు సంబంధించినది. రెండోవది 2020 ఎన్నికలలో తన ఓటమిని తిప్పికొట్టడానికి అతను చేసిన ఆరోపణలకు సంబంధించినవి.

# చైనా నిర్మిస్తున్న అతి పెద్ద హైడ్రోపవర్ ప్రాజెక్టు వల్ల భారత్‌పై ఎలాంటి ప్రభావం పడుతుంది?



ప్రపంచంలో అతి పెద్ద జలవిద్యుదుత్పత్తి కేంద్రం, రిజర్వాయర్ నిర్మించేందుకు చైనా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీని వల్ల భారత్, బంగ్లాదేశ్‌పై పర్యావరణ ప్రభావం పడటంతో పాటు టిబెట్‌లో భారీగా ప్రజలు నిరాశ్రయులవుతారనే ఆందోళనలు వినిపిస్తున్నాయి.చైనాలో యార్లంగ్ త్సాంగ్పో (బ్రహ్మపుత్ర) నదిపై ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న ఈ డ్యామ్, ప్రస్తుతం ప్రపంచంలో అతి పెద్ద విద్యుదుత్పత్తి కేంద్రమైన త్రీ గార్జెస్ డ్యామ్ ద్వారా ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ కంటే మూడు రెట్లు అధికంగా ఉత్పత్తి చేస్తుందని చెబుతున్నారు.'ఇది సురక్షితమైన పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేసే ప్రాజెక్టు' అని చైనా అధికారిక మీడియా అభివర్ణించింది. ఈ ప్రాజెక్టు స్థానికంగా ప్రజలకు సంపదను అందించడంతోపాటు చైనా పర్యావరణ సమతుల్యత లక్ష్య సాధనకు తోడ్పుతుందని తెలిపింది. 2020 చివరి రోజుల్లో బ్రహ్మపుత్ర నదిపై డ్యామ్ నిర్మాణం గురించి చైనా ప్రకటన చేసింది. దీని వల్ల స్థానికంగా లక్షల మంది నిరాశ్రయులు అవుతారనే భయాలు ఏర్పడ్డాయి.డ్యామ్ నిర్మాణం పూర్తయితే అక్కడ సహజ వనరులు, జీవావరణం అంతా అస్తవ్యస్తం అవుతుంది. టిబెట్ పీఠభూమిలో ఇది చాలా వైవిధ్య భరితమైన ప్రాంతంగా గుర్తింపు పొందింది.

టిబెట్‌కు సంబంధించిన ప్రాంతాల్లో చైనా ఇప్పటికే అనేక ఆనకట్టల్ని కట్టింది. 1950ల్లో చైనా ఆక్రమించినప్పటి నుంచి టిబెట్ వివాదాస్పద ప్రాంతంగా ఉంది.ముఖ్యంగా టిబెట్, అక్కడి బౌద్ధులు అనేక ఏళ్లుగా చైనా అణచివేతను ఎదుర్కొంటున్నారు. చైనాకు వ్యతిరేకంగా గొంతెత్తిన వేలమందిని చంపేశారని కొందరు హక్కుల కార్యకర్తలు భావిస్తున్నారు.ఈ ఏడాది ఆరంభంలో చైనా నిర్మించతలపెట్టిన తాజా ఆనకట్ట నిర్మాణానికి వ్యతిరేకంగా ఉద్యమించిన వేలమంది టిబెటన్లను చైనా ప్రభుత్వం నిర్బంధించింది.గంగుటో డ్యామ్, హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మించాలన్న చైనా ప్రణాళికలను వారు వ్యతిరేకించారు.ఈ నిర్మాణం వల్ల అనేక గ్రామాలతో పాటు పురాతన బౌద్ధ ఆరామాలు, అందులో తాము పవిత్రంగా భావించే అవశేషాలు నీట మునుగుతాయని వారు ఆందోళన చెందుతున్నారు.అయితే చైనా మాత్రం నీట మునిగిపోయే వారికి పునరావాసం కల్పిస్తామని, నష్టపరిహారం చెల్లిస్తామని, పురాతన విగ్రహాలు, మత పరమైన వాటికి రక్షణ కల్పిస్తామని చెబుతోంది. బ్రహ్మపుత్ర నది మీద నిర్మిస్తున్న ఆనకట్ట వల్ల పర్యావరణం మీద పెద్ద ప్రభావం ఏమీ పడదని చైనా అధికారులు వాదిస్తున్నారు. కానీ, ఈ ప్రాజెక్టు వల్ల ఎంత మంది నిరాశ్రయులు అవుతారనే విషయాన్ని బయటకు చెప్పడం లేదు.త్రీ గార్జెస్ డ్యామ్ నిర్మాణం వల్ల కోటి 40 లక్షల



మందికి పునరావాసం కల్పించాల్సి వచ్చింది.

హైడ్రో పవర్ డ్యామ్ నిర్మాణం కోసం భారీ స్థాయిలో పనులు చేపట్టాల్సి ఉంటుందని నివేదికలు చెబుతున్నాయి. టిబెట్‌లో అతి పొడవైన నదిగా గుర్తింపు పొందిన యార్లంగ్ త్సాంగ్పో (బ్రహ్మపుత్ర) నది ప్రవాహాన్ని దారి మళ్లించడానికి నంచాబర్వా పర్వతాల్లో 20 కిలోమీటర్ల పొడవున్న నాలుగు సొరంగాల్ని తవ్వాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఈ ఆనకట్ట నిర్మాణంతో అంతర్జాతీయ సరిహద్దుల గుండా ప్రవహించే నదీ ప్రవాహాన్ని చైనా నియంత్రించగలుగుతుందని నిపుణులు, అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బహ్మపుత్ర నది టిబెట్ నుంచి భారతదేశంలోని అరుణాచల్ ప్రదేశ్, అస్సాం గుండా బంగ్లాదేశ్‌లోకి ప్రవహిస్తుంది.'టిబెట్ పీఠభూమిలోని నదుల్ని నియంత్రించడం ద్వారా చైనా భారత ఆర్థిక వ్యవస్థను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది" అని 2020లో ఆస్ట్రేలియాకు చెందిన లోవీ ఇన్‌స్టిట్యూట్ ప్రచురించిన నివేదిక వెల్లడించింది.బ్రహ్మపుత్ర నది మీద భారీ ఆనకట్ట నిర్మాణానికి సంబంధించి చైనా 2020లో తన ప్రణాళికను ప్రకటించిన తర్వాత భారత ప్రభుత్వంలో సీనియర్ అధికారి ఒకరు రాయిటర్స్ వార్తా సంస్థతో మాట్లాడారు. చైనా నిర్మిస్తున్న డ్యామ్ ప్రభావం తగ్గించడానికి భారత ప్రభుత్వం కూడా భారీ జలాశయం, హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మించే అంశాన్ని పరిశీలిస్తోందని చెప్పారు. ఆనకట్ట నిర్మాణంపై భారత్ వ్యక్తం చేసిన ఆందోళనలపై స్పందించిన చైనా విదేశాంగ శాఖ, బ్రహ్మపుత్ర నది మీద తమకు 'చట్టబద్ధమైన హక్కు' ఉందని, భారత ఆందోళనలను అర్థం చేసుకున్నామని గతంలో స్పందించింది.పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధిలో భాగంగా చైనా ప్రభుత్వం బ్రహ్మపుత్ర నది మీద గత పదేళ్లలో అనేక ప్రాజెక్టులు, విద్యుదుత్పత్తి కేంద్రాలను నిర్మించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా భారీగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. భూమి మీద లోతైన లోయ గుండా ప్రవహిస్తున్న బ్రహ్మపుత్రలో ఒక భాగం 50 కిలోమీటర్ల పరిధిలో 2వేల మీటర్ల లోతుకు పడిపోతుంది. భౌగోళికంగా ఈ నదికున్న ప్రత్యేకత వల్ల దీని నుంచి భారీ స్థాయిలో జల విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంది.ఈ నది ఉన్న ప్రాంతం దృష్ట్యా ఇక్కడ చేపట్టే నిర్మాణాల విషయంలో ఇంజనీరింగ్ పరంగా అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది.ప్రస్తుతం చైనా తలపెట్టిన ఈ ఆనకట్ట, ఆ దేశం ఇప్పటి వరకు నిర్మించిన, నిర్మిస్తున్న వాటిలో ప్రతిష్టాత్మకమైనది.డ్యామ్ నిర్మించే ప్రాంతం భూకంపాలు వచ్చే ప్రాంతంలో ఉంది. ఆనకట్ట నిర్మాణం కోసం చేపట్టే భారీ తవ్వకాలు, ఇరుకుగా, లోతుగా ఉండే ప్రాంతంలో చేపట్టే నిర్మాణాల వల్ల కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని చైనా పరిశోధకులు గతంలో హెచ్చరించారు.

"భూకంపాలతో పాటు కొండచరియలు విరిగిపడటం, నదీ ప్రవాహంలో మట్టి పెళ్లలు, రాళ్లు వచ్చి చేరడం వంటి వాటిని మనం నియంత్రించలేము. అంతే కాకుండా అవి ప్రాజెక్టుకు భారీ ముప్పుగా పరిణమిస్తాయి" అని సిచువాన్ ప్రావిన్స్‌కు చెందిన జియోలాజికల్ బ్యూరోలో సీనియర్ ఇంజనీర్ ఒకరు 2022లో చెప్పారు.ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ట్రిలియన్ యువాన్లు ( 127 బిలియన్ డాలర్లు) ఖర్చవుతుందని చోంగీ జలవనరుల సంస్థ అంచనా వేసింది.టిబెట్‌లో ఉన్న కైలాసపర్వతంలోని యాంగ్సీ హిమానీ నదం నుంచి పుట్టిన బ్రహ్మపుత్ర నది 3వేల కిలోమీటర్లు ప్రవహిస్తుంది.అక్కడ యార్లంగ్ త్సాంగ్‌పో అని పిలిచే నది భారత్‌లోకి ప్రవేశించిన తర్వాత బ్రహ్మపుత్రగా మారుతుంది. ఇది అస్సాం గుండా ప్రవహించి బంగ్లాదేశ్ చేరుతుంది. బంగ్లాదేశ్‌లో ఈ నదిని జమున అని పిలుస్తున్నారు. ఆ తర్వాత గంగానదిలో కలుస్తుంది.బంగ్లాదేశ్‌కు అవసరమైన నీటి వనరుల్లో 90 శాతం సరిహద్దుల నుంచే వస్తున్నాయి. వేసవి కాలంలో బ్రహ్మపుత్ర నుంచి 70 శాతం నీరు అందుతుంది. బంగ్లాదేశ్‌కు బ్రహ్మపుత్ర నది ఎంత కీలకమో చెప్పడానికి ఈ అంకెలు చాలు.అందుకే చైనా నిర్మిస్తున్న ఆనకట్ట భారత్, బంగ్లాదేశ్‌లకు కీలకమైన అంశం.బ్రహ్మపుత్ర నది మీద చైనా నిర్మిస్తున్న ఆనకట్టను చైనాలోని మెకాంగ్ నదిపై నిర్మించిన డామ్‌తో పోల్చవచ్చని బెంగళూరులోని తక్షశిల ఇన్‌స్టిట్యూట్‌లో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ నిత్యానందం చెప్పారు."మెకాంగ్ నది మీద చైనా ఆనకట్టలు కట్టింది. ఈ ఆనకట్టల్లో నీటిని నిల్వ చేసి అవసరమైనప్పుడు కిందకు వదలడం లేదని మనం చదివాం. దీంతో పాటు ప్రవాహల్లో వచ్చే పూడిక రిజర్వాయర్లలోకి చేరుతుంది. ఈ పూడికను ఏం చేయాలనే దానిపై చైనా వద్ద ఎలాంటి ప్రణాళిక లేదు. బ్రహ్మపుత్ర మీద నిర్మించే ప్రాజెక్టు విషయంలోనూ ఇలాగే జరగవచ్చని భారత్, బంగ్లాదేశ్ ఆందోళన చెందుతున్నాయి" అని నిత్యానందం చెప్పారు.భారతదేశంలో ఈశాన్య రాష్ట్రాలు, బంగ్లాదేశ్ ఏటా తీవ్రమైన వరద పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నాయి. వాతావరణ మార్పుల వల్ల ఈ ప్రాంతాలు రానున్న రోజుల్లో కొండ చరియలు విరిగిపడటం, భూకంపాలు, ఆకస్మిక వరదలు లాంటి ఉపద్రవాల్ని ఎదుర్కొనే ప్రమాదం ఉంది.అరుణాచల్ ప్రదేశ్‌కు కొండ చరియలు విరిగిపడటం, భూకంపాల నుంచి ముప్పు పొంచి ఉంది. బ్రహ్మపుత్ర మీద భారీ ఆనకట్ట నిర్మించడం వల్ల ఈ ప్రాంతంలో జీవ వైవిధ్యం దెబ్బ తింటుంది. దీని వల్ల ఊహించని పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది.ఈ ప్రాజెక్టు విషయంలో చైనా, భారత్, బంగ్లాదేశ్ పరస్పరం సహకరించుకుంటే అందరికీ మేలు జరుగుతుందని షినువా యూనివర్సిటీలో హైడ్రాలిక్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కొంతమంది శాస్త్రవేత్తలు 2023లో నిర్వహించిన అధ్యయనం తేల్చింది.ఆనకట్ట నిర్మాణంతో బ్రహ్మపుత్ర వరదల్ని నియంత్రించవచ్చని దీని వల్ల, భారత్‌లో 32.6 శాతం ప్రాంతాలకు, బంగ్లాదేశ్‌లో 14.8 శాతం ప్రాంతానికి వరద ముప్పు తగ్గుతుందని అధ్యయనంలో తేలింది.

## థాయ్ లాండ్ మహిళా ప్రధాని ఎంత సంపన్నురాలో...!

**గతేడాది ఆగస్టులో థాయ్ ప్రధానిగా గద్దెనెక్కిన పెటోంగ్టార్న్ షినవ్రత**

**ఆమె వయసు 38 సంవత్సరాలు**

**ఆస్తుల విలువ రూ.3,430 కోట్లకు పైమాటే!**



థాయ్ లాండ్ ప్రధాని గా పెటోంగ్టార్న్ షినవ్రత గత ఏడాది ఆగస్టులో బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆమె మేనత్త ఇంగ్లక్ షినవ్రత తర్వాత థాయ్ లాండ్ ప్రధాని పీఠం అధిష్ఠించిన రెండో మహిళ గా పెటోంగ్టార్న్ షినవ్రత నిలిచారు. ఆమె తండ్రి తక్సిన్ షినవ్రత కూడా థాయ్ ప్రధానిగా వ్యవహరించారు. టెలికాం రంగ వ్యాపార దిగ్గజం అయిన తక్సిన్ షినవ్రత థాయ్ లాండ్ లోని టాప్-10 బిలియనీర్లలో ఒకరు. ఆయన చిన్న కుమార్తె పెటోంగ్టార్న్ షినవ్రత వయసు కేవలం 38 సంవత్సరాలే. తాజాగా, ఆమె ఆస్తులకు సంబంధించిన ఆసక్తికర వివరాలు వెల్లడయ్యాయి. ప్రధాని పెటోంగ్టార్న్ షినవ్రత తన ఆస్తుల విలువ రూ.3,430 కోట్లకు పైనే అని ప్రకటించారు. కొంతమేర అప్పులు కూడా ఉన్నాయట. జపాన్, బ్రిటన్ లోనూ ఈ మహిళా ప్రధానికి ఆస్తులు ఉన్నాయి.


ఇక, పెటోంగ్టార్న్ షినవ్రత ఫ్యాషన్ రంగాన్ని ఫాలో అవుతుంటారని తెలుస్తోంది. ఆమె వద్ద ఖరీదైన 200 డిజైనర్ బ్యాగులు, 75 లగ్జరీ వాచ్ లు, 67 నెక్లెస్ లు, 205 జతల చెవి కమ్మలు, 108 ఉంగరాలు, 6 బ్రేస్ లెట్లు, 167 ఫ్యాషన్ దుస్తులు ఉండడమే అందుకు నిదర్శనం. ఈ మేరకు తన ఆస్తుల వివరాలను ప్రధాని పెటోంగ్టార్న్ షినవ్రత జాతీయ అవినీతి వ్యతిరేక కమిషన్ కు సమర్పించారు.

## ఫేస్‌బుక్ ప్రేమ.. యువతి కోసం పాక్‌కు భారత యువకుడు.. ట్విస్ట్ ఇచ్చిన ప్రేయసి!

**ఆమెను పెళ్లి చేసుకునేందుకు అక్రమంగా పాకిస్థాన్‌లోకి**

**అతడిని పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని ట్విస్ట్ ఇచ్చిన యువతి**

**భారత యువకుడిని అరెస్ట్ చేసిన పాకిస్థాన్ స్థానిక పోలీసులు**



ప్రేమించిన యువతి కోసం ఓ భారత యువకుడు పాకిస్థాన్‌కు వెళ్లగా అక్కడి అధికారులు అతనిని అరెస్ట్ చేశారు. తాను వివాహం చేసుకోవాలనుకున్న ఫేస్‌బుక్ స్నేహితురాలిని కలవడానికి అక్రమంగా పాకిస్థాన్‌లోకి ప్రవేశించాడు. కానీ, అతడిని పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని ఆ యువతి స్థానిక పోలీసులకు చెప్పి ట్విస్ట్ ఇచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్ జిల్లాకు చెందిన బాదల్ బాబు (30)ను గత వారం పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లోని మండి బహౌద్దీన్ జిల్లాలో (లాహోర్‌కు 240 కిలోమీటర్ల దూరం) అక్రమంగా సరిహద్దు దాటినందుకు స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఆ సమయంలో తాను తన ఫేస్‌బుక్ స్నేహితురాలిని పెళ్లి చేసుకోవడానికి వచ్చినట్లు పోలీసులతో చెప్పాడు.దాంతో ఫేస్‌బుక్ స్నేహితురాలు సనా రాణి (21)ని పోలీసులు పిలిచి వాంగ్మూలం తీసుకున్నారు. ఆ సమయంలో ఆమె బాదల్ ను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని చెప్పింది. "బాదల్, తాను గత రెండున్నరేళ్లుగా ఫేస్‌బుక్‌లో స్నేహితులమని, అయితే అతడిని పెళ్లి చేసుకునేందుకు ఆసక్తి లేదని సనా రాణి పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో చెప్పింది" అని పంజాబ్ పోలీసు అధికారి నసీర్ షా చెప్పారు. ఈ మేరకు గురువారం పీటీఐ తన కథనంలో పేర్కొంది.బాదల్ బాబు అక్రమంగా సరిహద్దు దాటి మండి బహౌద్దీన్‌లోని మాంగ్ గ్రామానికి సనా రాణిని కలవడానికి చేరుకోగా, అక్కడ చట్టాన్ని అమలు చేసే అధికారులు అరెస్టు చేశారని పోలీసు అధికారి పేర్కొన్నారు. ఇక రాణిని బాదల్ కలిశాడా అని అడిగినప్పుడు, ఈ విషయాన్ని తాను ధ్రువీకరించలేనని నసీర్ షా చెప్పారు.

రాణి తన కుటుంబ సభ్యుల ఒత్తిడి మేరకు బాదల్ తో పెళ్లికి నిరాకరిస్తూ పోలీసులకు స్టేట్‌మెంట్ ఇచ్చిందా అనేది కూడా తెలియాల్సి ఉంది. అయితే, బాదల్ తో ఉన్న సంబంధాలపై రాణితో పాటు ఆమె కుటుంబ సభ్యులను ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులు ప్రశ్నించినట్లు విశ్వసనీయ సమాచారం ఉందని పీటీఐ పేర్కొంది.ఇక అరెస్ట్ అయిన తర్వాత బాదల్ బాబు తన ప్రేమ కథను పోలీసులకు వివరించాడు. ఎలాంటి చట్టపరమైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్నందున బాబును పాకిస్థాన్ విదేశీ చట్టం సెక్షన్లు 13, 14 కింద అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని కోర్టు ముందు హాజరుపరచగా 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. తదుపరి విచారణ జనవరి 10కి వాయిదా వేసింది.

## బ్రిటన్‌లో బాలికలకు భద్రత కరువైంది.. ప్రభుత్వాన్ని రద్దు చేయండి : ఎలన్ మస్క్

బ్రిటన్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్. బ్రిటన్‌లో గ్రూమింగ్ గ్యాంగ్స్ అరాచకాలపై గళం విప్పారు. అమాయక బాలికలను కాపాడలేని కీర్ స్టార్మర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని బ్రిటన్ రాజుకు విజ్ఞప్తి చేశారు. బ్రిటన్ అధికారులు చేస్తున్న తప్పులకు వారిని జైలుకు పంపాలన్నారు మస్క్. ఎలాన్ మస్క్ వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా దుమారం రేపాయి.%బ్రిటన్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు టెస్లా, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్. దేశంలో గ్రూమింగ్ గ్యాంగ్స్ రెచ్చిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. బాలికలను వేధించే ముఠాలను అదుపు చేయలేని ప్రభుత్వం ఉంటే ఎంత లేకపోతే ఎంత అంటూ అసహనం వ్యక్తం చేశారు. బ్రిటన్ కింగ్ చార్లెస్ -త్రీ పార్లమెంట్‌ను రద్దు చేసి ఎన్నికల నిర్వహణకు ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు మస్క్. బ్రిటన్ బాగుపడాలంటే దేశ పార్లమెంట్‌ను రద్దు చేసి.. ఎన్నికలకు ఆదేశించాలా? అంటూ బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌ను ఉద్దేశించి ఎక్స్‌లో ఓ నెటిజన్ పెట్టిన పోస్టుపై మస్క్ స్పందించారు. గ్రూమింగ్ గ్యాంగ్‌లను అదుపు చేయడంలో కీర్ స్టార్మర్ విఫలమయ్యారని ఆరోపించారు మస్క్. 2008-2013 మధ్య ఈ ముఠాలు ఎంతోమంది యువతుల జీవితాలను నాశనం చేశాయన్నారు. అప్పుడు క్రౌన్ ప్రాసిక్యూషన్ అధిపతిగా ఉన్న కీర్ స్టార్మర్ ఏం చేయలేకపోయారన్నారు. ప్రభుత్వం నుంచి కఠిన చర్యలు లేకపోవడంతో గ్రూమింగ్ గ్యాంగ్‌లు మరింత రెచ్చిపోయాయన్నారు.

సత్యమేవ జయతే



## ఈ నెల 21న రాశి మార్చుకోనున్న కుజుడు.. ఈ మూడు రాశులు ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది.



నవ గ్రహాల్లో అంగారకుడు ఒక గ్రహం. ఎరుపు రంగులో ఉంటాడు. అంగారకుడు ఉగ్ర స్వభావం కలవాడని జ్యోతిష్య శాస్త్రం పేర్కొంది. అంగారకుడు కొత్త సంవత్సరంలో మిథునరాశిలోకి ప్రవేశించబోతున్నాడు. తిరోగమన దిశలో కుజుడు మిథునరాశిలోకి ప్రవేశించనున్నాడు. ఈ కదలిక వలన అనేక రాశులు గొప్ప ప్రయోజనం పొందనున్నారు. అదే సమయంలో ఈ సమయంలో కొన్ని రాషులవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆ రాశులు ఏమిటో తెలుసుకుందాం.%జ్యోతిషశాస్త్రంలో అంగారకుడిని గ్రహాల కమాండర్ అని పిలుస్తారు. అంగారక గ్రహం ధైర్యం, శక్తికి కారకంగా పరిగణించబడుతుంది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం,ప్రతి 45 రోజులకు అంగారకుడు తన రాశిని మార్చుకుంటాడు. అంగారకుడి రాశిలో మార్పు జ్యోతిషశాస్త్రంలో ఒక ముఖ్యమైన సంఘటనగా వర్ణించబడింది. 2025లో కుజుడు కర్కాటకరాశిని విడిచి మిథునరాశిలోకి ప్రవేశించనున్నాడు. జనవరి 21న కుజుడు మిథునరాశిలోకి ప్రవేశించనున్నాడు. తిరోగమనంలో కుజుడు మిథున రాశిలో అడుగు పెట్టనున్నాడు. ఇలా ఏప్రిల్ 7 వరకు ఈ రాశిలోనే సంచరించనున్నాడు. మిథునరాశిలో అంగారకుడి సంచారం వల్ల మొత్తం 12 రాశులు ప్రభావితమవుతాయి. ఈ సమయంలో కొన్ని రాశులకు మంచి జరుగుతుంది.. అదే సమయంలో కొన్ని రాశులు అష్టకష్టాలు ఎదుర్కొంటాయి. ఈ రోజు అంగారక గ్రహ సంచారం ఎవరికి ఇబ్బంది కలిగిస్తుందో ఆ మూడు రాశులు ఏమిటో తెలుసుకుందాం.మిథున రాశి: కుజుడు మిథునరాశికి 6వ , 11వ గృహాలకు అధిపతిగా పరిగణించబడతాడు. కుజుడు సంచారము మిథునరాశి లగ్న గృహంలో ఉంటుంది. ఈ సమయంలో ఈ రాశికి చెందిన వ్యక్తుల ఆందోళనలు పెరగవచ్చు. వీరు చేపట్టిన ప్రతి పనిలో ప్రతికూల ఫలితాలను పొందవచ్చు. అప్పులు చేయాల్సి రావచ్చు. వ్యాపారం చేసే వ్యక్తులు అనేక ఇబ్బందులు పడతారు. గౌరవం దెబ్బతింటుంది. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవలసి రావచ్చు.

వృశ్చిక రాశి: కుజుడు వృశ్చిక రాశికి లగ్నానికి, ఆరవ ఇంటికి అధిపతి. ఈ రాశి వారి కుండలిలో 8వ ఇంట్లో మిథునరాశిలో కుజుడు సంచరించనున్నాడు. దీని వలన ఈ రాశి ప్రభావితమవుతుంది. ఈ సమయంలో వీరు చేపట్టిన ఏ పని అయినా సరే సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ రాశికి చెందిన వ్యక్తులు తమ ఇష్టానికి వ్యతిరేకంగా పర్యటనలు చేయాల్సి ఉంటుంది. ఉద్యోగంలో మార్పు రావచ్చు. ఈ మార్పులు ఈ రాశి వారికి అనుకూలంగా ఉండకపోవచ్చు. వీరు కలత చెందే అవకాశం ఉంది.ధనుస్సు రాశి: ధనుస్సు రాశి ఐదవ, 12 వ గృహాలకు అంగారకుడు అధిపతి. వీరి ఏడవ ఇంట్లో మిథునరాశిలో కుజుడు సంచరించడం వల్ల ప్రభావితమవుతుంది. ఈ సమయంలో ఈ రాశికి చెందిన వ్యక్తులకు తమ స్నేహితులతో ఉన్న సంబంధాలలో ఉద్రిక్తత ఏర్పడవచ్చు. అంతేకాదు పిల్లల గురించి కూడా ఆందోళన పడతారు. అనేక సమస్యలు ఏకకాలంలో చుట్టుముట్టి మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చు. ఈ సమయంలో ఉద్యోగస్తులకు అసంతృప్తిగా ఉంటుంది. అయితే ఈ సమయంలో ధైర్యంగా వ్యవహరించాల్సి ఉంటుంది.

## కొత్త సంవత్సరంలో త్వరలో రాశిని మార్చుకోనున్న శనీశ్వరుడు.. ఈ రాశులకు అపారమైన ఆర్థిక ప్రయోజనాలు..

నవ గ్రహాల్లో శనీశ్వరుడు ఒక గ్రహం. కర్మ ఫలితాలను ఇచ్చే శనీశ్వరుడు కొత్త సంవత్సరంలో మీన రాశిలో సంచరించబోతున్నాడు. ఈ సంచారం మొత్తం 12 రాశులను ప్రభావితం చేసినప్పటికీ, కొన్ని రాశులకు చెందిన వ్యక్తులకు శనీశ్వరుడి సంచారము ఆనందాన్ని కలిగిస్తుంది.%శనీశ్వరుడు అన్ని గ్రహాలలో అత్యంత క్రూరమైన గ్రహంగా పరిగణించబడుతుంది. వ్యక్తి చేసిన కర్మలను బట్టి తగిన ఫలితాలను ఇస్తాడని అంటారు. అన్ని గ్రహాల మాదిరిగానే.. శనీశ్వరుడు కూడా ఒక రాశి నుంచి మరొక రాశిలోకి సంచరిస్తూ ఉంటాడు. ఇది మొత్తం 12 రాశుల వ్యక్తులపై సానుకూల, ప్రతికూల ప్రభావాలను కలిగి ఉంటుంది. ఈసారి మీనరాశిలో శనీశ్వరుడు సంచారంతో కొన్ని రాశుల వారికీ అదృష్టం కలుగుతుంది.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం శనీశ్వరుడు 2025 డిసెంబర్ నెలలో పూర్వాభాద్రపద నక్షత్రంలోకి ప్రవేశించాడు. ఈ నక్షత్రంలో శనీశ్వరుడు 28 ఏప్రిల్ 2025 వరకు ఉండబోతున్నాడు. దీనితో పాటు శనీశ్వరుడు మార్చి 29, 2025 న మీన రాశిలోకి ప్రవేశించనున్నాడు.మేష రాశి: మీన రాశిలో శనీశ్వరుడు సంచారం మేష రాశి వారికి బంగారు రోజుల ప్రారంభాన్ని సూచిస్తుంది.

# 2025లో మొదటి వైకుంఠ ఏకాదశి ఎప్పుడు?

# ఉపవాస విరమణ సమయం ప్రాముఖ్యత ఎప్పుడంటే



హిందూ మతంలో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున శ్రీ మహా విష్ణువు, లక్ష్మీదేవిలను పూజిస్తారు. ఈ రోజున ఉపవాసం ఉండడం వల్ల మరణానంతరం వైకుంఠ ధామంలో స్థానం లభిస్తుందని కూడా నమ్ముతారు. ఈ రోజు వైకుంఠ ఏకాదశి ఎప్పుడు వచ్చింది? పూజా శుభ సమయం ఎప్పుడు? ఉవాస విరమణ సమయం తెలుసుకుందాం..%సంవత్సరంలో మొత్తం 24 ఏకాదశి తిథులు ఉంటాయి. హిందూ మతంలో ప్రతి ఏకాదశి తిథికి దాని సొంత ప్రాముఖ్యత ఉంది. అదేవిధంగా వైకుంఠ ఏకాదశి రోజున లోక పోషకుడైన విష్ణువును పూజించడం, ఏకాదశి వ్రతం చేయడం శుభ ప్రదం అని నమ్మకం. వైకుంఠ ఏకాదశి రోజున ఉపవాశం చేసి వ్యక్తి విష్ణులోకంలో స్థానం పొందుతాడు. అలాగే జనన మరణ చక్రం నుంచి విముక్తి పొందుతాడు. పురాణ గ్రంథాల ప్రకారం వైకుంఠ ఏకాదశి రోజున వైకుంఠ లోక ప్రధాన ద్వారం తెరిచి ఉంటుంది. ఈ సంవత్సరంలో వైకుంఠ ఏకాదశి వ్రతం ఎప్పుడు ఆచరించాలో తెలుసుకుందాం.హిందూ క్యాలెండర్ ప్రకారం వైకుంఠ ఏకాదశిని మార్గశిర మాసంలోని కానీ పుష్య మాసంలో గానీ వచ్చే శుక్ల పక్షంలోని ఏకాదశి తిథి (11వ రోజు) రోజున జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో 2025 సంవత్సరంలో వైకుంఠ ఏకాదశి తిథి జనవరి 9, గురువారం మధ్యాహ్నం 12:22 గంటలకు ప్రారంభమవుతుంది. ఇది శుక్రవారం జనవరి 10 ఉదయం 10:19 గంటలకు ముగుస్తుంది. ఉదయ తిథి ప్రకారం జనవరి 10న వైకుంఠ ఏకాదశి ఉపవాసం ఉండనున్నారు.

వైకుంఠ ఏకాదశి ఉపవాసం మరుసటి రోజు అంటే ద్వాదశి తిథి రోజున విరమించాల్సి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో జనవరి 11వ తేదీ శనివారం ఉదయం 7:15 నుంచి 8:21 వరకు ఏకాదశి ఉపవాసం విరమణ కు శుభ సమయం ఉంటుంది. శుభ ముహూర్తంలో ఉపవాసాన్ని విరమించడం వలన ఉపవాసం చేసిన పూర్తి ఫలితాలు లభిస్తాయని నమ్ముతారు.వైకుంఠ ఏకాదశి ఉపవాసం మార్గశిర మాసంలోని కానీ పుష్య మాసంలో శుక్ల పక్షంలోని ఏకాదశి తిథి నాడు ఆచరిస్తారు. వైకుంఠ ఏకాదశిని మోక్షద ఏకాదశి, పౌష పుత్రద ఏకాదశి అని కూడా అంటారు.

# నేను రామానుజదాసుడను!



ఒకానొక సందర్భంలో నేను 'రామానుజ దాసుడను' అని తనకు తాను రామానుజా చార్యులకు దాసుడని పేర్కొన్నారు శ్రీరంగనాథస్వామివారు. ఎందుకంటే రామా నుజులవారి భక్తికి ఎంతో పరవశులయ్యేవారు స్వామి. మహోన్నత భక్తులు%ా% సమ తామూర్తి%ా% మానవతావాది శ్రీ రామానుజాచార్యులు అంటే శ్రీరంగనాథస్వామికి అంత ఇష్టం%ా%. అభిమానం. అందుకే రామానుజాచార్యుల నిర్యాణం అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కూడా తన ఆలయంలోనే వుంచుకున్నారు రంగనాథస్వామి. రామానుజాచార్య నికి రంగనాథస్వామి దాసుడిని అని పేర్కొన్న కథ ఒకటి శ్రీరంగంలో ప్రచారంలో వుంది. కొన్ని శతాబ్దాల క్రితం కూడా శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో స్వా మివారి ప్రసాదానికి భక్తులు బారులు తీరి వుండేవారు. ప్రతీ రోజు ప్రసాదం కొరకు ఎదురు చూస్తూ బారులు తీరిన భక్తులలో ఒక పేద వైష్ణవుడు వుండేవాడు. ఆయన రోజూ వరుసలో అందరికంటే ముందు నిలబడేవాడు. ఆయన తన కోసమేకాక, తన ఆరుగురు కొడుకుల కొరకు కూడా ప్రసాదం తీసుకెళ్ళేవాడు. ఆలయ అధికారులు అంతమందికి ప్రసాదాన్ని ఒకే వ్యక్తికి ఇవ్వడం సరికాదని అనేవారు. ఆయన మాత్రం ప్రసాదం ఇవ్వమని పట్టుపట్టేవాడు. ఇలా రోజూ ఆలయ అధికారులకి అతనికి కొంత వాదులాట జరిగేది.

"ప్రసాదం అంతా నీకే ఇచ్చేస్తే నీ వెనుక వున్న మిగిలిన భక్తులందరికి కొంచెమే ప్రసాదం లభిస్తుంది" అని ఆలయ అధికారులు ఆ వైష్ణవుడిని మందలించేవారు. అయినా కూడా ఆ పేద వైష్ణవుడు "నా ఆరుగురు కొడుకులు ఆహారం లేక బక్క చిక్కిపోయారు, వారు ఆకలితో అలమటిస్తూ వుంటారు. నేను తీసుకువెళ్ళే ప్రసాదానికై ఎదురుచూస్తూ వుంటారు. కనుక మీరు ఆలయ ప్రసాదం ఇవ్వకపోతే వారు నాకు దక్కరు" అని ఆయన ప్రాధేయపడేవాడు.ఒకరోజు రామానుజుల వారు వైష్ణవుడు ఆలయ అధికారులకు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను చూసి అక్కడకు వచ్చారు. "ఏమి జరిగింద"ని అడిగారు.ఆలయ అధికారులు ఆ పేద వైష్ణవుణ్ణి చూపించి రోజూ అధిక ప్రసాదం కావాలని ఆయ న గొడవ చేస్తున్నాడని తెలియచేస్తారు. రామానుజులు ఆ వైష్ణవుడి దగ్గరకు వెళ్ళి "నాయనా నీవు ఆలయములో కొన్ని కైంకర్యములు చేసి ఎక్కువ ప్రసాదాన్ని పొందవచ్చు కదా" అని అడుగుతారు. దానికి ఆ వైష్ణవుడు–

"స్వామీ! నా బక్క చిక్కిన కొడుకులని మీరే చూడండి, రోజంతా వారికి సేవలు చేయడ ములోనే నాకు సమయం సరిపోతుంది, వీరిని వదిలేసి నేను ఆలయంలో ఏ కైంకర్యం చేయ లేను. పైగా నేను వేదాలను గాని, దివ్య ప్రబంధములను గాని నేర్చుకోలేదు, అందువల్ల నేను ఆలయ సేవ కాలములలో కూడా ఏ కైంకర్యం చేయలేను, నాకు కొన్ని విష్ణు సహస్ర నామం లోని శ్లోకాలు తప్ప ఏమి రావు, నేనేమి చేయగలను." అని బదులిచ్చాడు ఆ పేద వైష్ణవుడు.

"సరే నీకు తెలిసిన విష్ణు సహస్రనామ శ్లోకాలని చెప్పు" అన్నారు రామానుజులవారు.

ఆ వైష్ణవుడు ఎంతో ఇబ్బందిగా "విశ్వం విష్ణు వషట్కారో భూత భవ్య భవత్ ప్రభు:, భూత కృత్ భూత భృత్.." అని ఆపేసి, "నాకు అంతవరకే వచ్చు స్వామీ!" అని చెప్పాడు.

అతని ఇబ్బంది చూసి రామానుజులవారు "సరే నీకు 'భూత భృత్' అనే భగవన్నామ ము తెలుసుకదా! ఆ నామాన్నే జపించు, ఇక నీకు ఇక్కడికి ఆహారార్థియై రావలసిన అవసరం ఉండదు" అని సెలవిచ్చారు.

ఆనాటి నుండి ఆ వైష్ణవుడు ఇంకెప్పుడూ కోవెల ప్రసాద వితరణ ప్రాంతంలో కనిపిం చలేదు. ప్రసాదపు వరుసలలో గొడవలు ఆగిపోయాయి. అయితే ఇంకో విచిత్రమైన సమస్య మొదలయింది. రోజూ రంగనాథులకు సమర్పిస్తున్న ప్రసాదంలో చాలా భాగం మాయమై పోతుంది. పంచడానికి కొంచెమే వుంటోంది. ఆలయంలో ప్రసాదం దొంగల బారిన పడు తుందేమో అని భద్రత పెంచారు కూడా. అయినా రంగనాథులకు సమర్పించిన దానిలో చాలా ప్రసాదం మాయమైపోతున్నది. ఆ పేద బ్రాహ్మణుడే దొంగిలిస్తున్నాడేమో అని అనుమానం వస్తున్నది అందరికి. చివరకు రామానుజులకి ఈ సమస్య గురించి తెలియచేసా రు. ఆ పేద బ్రాహ్మణుణ్ణి పిలుచుకు రమ్మని రామానుజుల వారు మనుషులని పంపారు. వారు తిరిగి వచ్చి ఆయన ఆలయానికి దగ్గరగా వున్న తన పాత నివాసంలో ఉండటంలేదని తెలిపారు. ఆ తరువాత కూడా ఆ వైష్ణవుడు ఎక్కడ ఉంటున్నాడో ఎవరికీ సమాచారం తెలియలేదు.

కొంత కాలం తర్వాత, రామానుజులు ఏదో కార్యక్రమానికై కొల్లిడం నది (శ్రీరంగం దగ్గర కావేరి పాయ) దాటుతుండగా ఈ వైష్ణవుడు "స్వామీ%ా% స్వామీ" అని రామానుజులని బిగ్గరగా పిలుస్తూ వారిని సమీపించాడు. రామానుజుల పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసాడు. ఆయన కనుల నుండి ధారగా కన్నీరు రాసాగింది.

"స్వామీ! మీ కటాక్షం వలన ఆ పిల్లవాడు రోజూ నాకు ప్రసాదం అందచేస్తున్నాడు. అం దువల్ల నా పిల్లలు సరిపడినంత పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులయ్యారు. ఇక ఆల య అధికారులతో గొడవలు ఎందుకని కోవెల దగ్గర గృహం నుండి నేను ఇక్కడికి వచ్చేసా ను. నేను మీకు సదా కృతజ్ఞుడను. మీరు చెప్పిన విధంగా రోజూ నేను "భూతభృతే నమ:" జపాన్ని చేస్తున్నాను." అన్నాడు.

అతని మాటలు విన్న రామానుజులు ఆశ్చర్యచకితులయ్యారు. "ఎవరా పిల్లవాడు? వాని పేరేమిటి?" అని అడిగారు.

"ఆ పిల్లవాడు తాను రామానుజాదాసుడనని చెప్పాడు స్వామీ" అన్నాడు వైష్ణవుడు. రామానుజాచార్యులవారికి అంతా అర్థమయింది. 'భూత భృత్' నామానికి అర్థం 'సమస్త జీవుల'ని పోషించువాడు అని అర్థంకదా! రామానుజుల వారి ఆజ్ఞానుసారం 'భూత భృత్'ను పఠించిన వైష్ణవుడి ఆకలి బాధలను తీర్చారు ఆ రంగనాథస్వామి.

ఇంతకీ ఆ బాలుడు ఇంకెవ్వరు సాక్షాత్ శ్రీరంగనాథుడే అని తెలుసుకున్నారు శ్రీరామా నుజాచార్యులు. బాలుడి రూపంలో రంగనాథుడి దర్శనం రోజూ పొందుతున్న ఆ వైష్ణవు డి అదృష్టానికి పరవశులయ్యారు రామానుజులవారు.

# పాదోదకం పావనం శుభం





సనాతన సంస్కృతిలో తీర్థానికి విశిష్టమైన స్థానం ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో, ప్రత్యేకించి భక్తి ప్రపంచంలోను, ముఖ్యంగా భక్తుల హృదయాలలోను తీర్థానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అయితే అన్ని ప్రసాదాలు అన్నిటిలోను అతి విశిష్టమైనది తీర్థ ప్రసాదం అని చెబుతా రు. ఇంట్లో పూజ, అభిషేకం, ఆరాధన, వ్రతంలాంటి దైవ సంబంధిత కార్యాలు చేసుకున్న తర్వాత తీర్థాన్ని తీసుకుంటాం. అదేవిధంగా దేవాలయాలలో దైవాన్ని దర్శించుకున్న తర్వాత అర్చక స్వాములు యిచ్చే తీర్థాన్ని తీసుకుంటాం. దేవాలయాలలోను, అదే రకంగా ఇళ్ళలోను అర్చన తర్వాత తీసుకునే పవిత్ర జలాన్ని లేక పాలను తీర్థ ప్రసాదం అని అంటా రు. తలపైన శఠగోపం పెట్టించుకున్న తర్వాత, దేవుణ్ణి అభిషేకించిన పాలో, ఉదకమో, పెరు గో, పంచామృతాలో, కళ్ళకు అద్దుకుని తీర్థ ప్రసాదంగా భక్తి ప్రపత్తులతో తీసుకుంటారు."అకాల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం శ్రీ పరమేశ్వ ర పాదోదకం పావనం శుభం." అనే మంత్రాన్ని అర్చక స్వామి జపిస్తూ, తీర్థాన్ని భక్తులకు ఇస్తాడు. అయితే "శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శుభం" అనే మంత్రంలో, పరమేశ్వర దగ్గర, ఏ దేవునికి మనం పూజ/ అర్చన/ అభిషేకం చేసామో, ఆ దేవుని పేరును చదవాలనే విషయం ఇక్కడ గమనించాలి."అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం" అనే మం త్రోచ్చారణ వలన అనంతమైన, అమోఘమైన, పవిత్రమైన మంత్రశక్తి తీర్థానికి ఆపాదింప బడి, ఆ మంత్ర బలం తీర్థానికి సంపూర్ణంగా వస్తుంది.తీర్థం అంటే తరింప చేసేది అని శాస్త్రం చెబుతున్న అర్థం. తీర్థాన్ని మూడుసార్లు తీసుకో వడం ప్రశస్తం అని పెద్దలు చెబుతారు. మొదటిసారి తీర్థం తీసుకోవడం వలన శారీరక, మా నసిక శుద్ధి జరుగుతుంది. రెండవసారి తీసుకోవడం వలన న్యాయ, ధర్మ పరివర్తన జరుగు తుంది. మూడోసారి తీసుకునేటప్పుడు పరమేశ్వర పధం అనుకుంటూ తీర్థాన్ని తీసుకోవా లని పెద్దలు చెబుతారు. అదేవిధంగా "కేశవాయ స్వాహా" అనుకుంటూ మొదటిసారి, "నారాయణ స్వాహా" అంటూ రెండోసారి, "మాధవాయ స్వాహా" అనుకుంటూ మూడోసారి తీర్థాన్ని తీసుకోవా లి.

ఈవిధంగా తీర్థప్రసాదాన్ని మూడుసార్లు తీసుకోవడం వలన జ్ఞానేంద్రియాలను, కర్మేం ద్రియాలను (అంటే శరీరాన్ని), ముఖ్యమైన మనసునూ సిద్ధం చేయడం, శుద్ధం చేయడము అవుతుందనేది అంతర్లీనంగా దాగున్న అంతరార్థ ఆధ్యాత్మిక రహస్యం అని చెబుతారు. తీర్థం తీసుకున్నాక కుడిచేతిని కొందరు తలకు తుడుచుకుంటారు. అలా చేయకూడదని శా స్త్రం చెబుతోంది. ఎందుకంటే తలపైన బ్రహ్మదేవుడు ఉంటాడు కాబట్టి మన ఎంగిలిని బ్రహ్మకు అర్పణ చేసినట్లు అవుతుందని.వివిధ రకాల తీర్థాలు: జలతీర్థ ప్రసాదం, కషాయతీర్థ ప్రసాదం, పంచామృత తీర్థ ప్రసా దం, పానకతీర్థ ప్రసాదం అని తీర్థ ప్రసాదాలు నాలుగు రకాలు. ఇవే కాకుండా తులసి తీర్థం, పచ్చకర్పూర తీర్థం, బిల్వ తీర్థం యిలా రకరకాల తీర్థాలు కూడా ఉన్నాయి.

### తీర్థం ఇలా తీసుకోవాలి

ఎడమ అరచేతిలో కుడి అరచేతిని పెట్టి, కుడిచేతి చూపుడు వేలు మధ్యలోకి బొటన వేలుని మడిచి ( అంటే%.గోముఖ ముద్రలో ) తీర్థాన్ని భక్తుడు తీసుకోవాలి.మరికొంత విపులంగా చెప్పాలంటే, తీర్థాన్ని మగవారైతే తన భుజంపై ఉండే ఉత్తరీ యం లేదా కండువాను, ఆడవారైతే తమ చీర లేదా చున్నీ పైకొంగును ఎడమ చేతిలో నాలు గు మడతలు వచ్చే విధంగా వేసుకోవాలి. వేసుకున్నాక ఎడమ చేతిలో ఉన్న మడతపై కుడిచే తిని ఉంచి, చూపుడు వేలు ఏమాత్రం తగలకుండా, బొటన వేలుని నడిమి వేలు క్రింది కణుపు నకు గట్టిగా నొక్కిపెట్టి, తీర్థం క్రిందన పడకుండా, నోటి నుంచి జుర్రుకుంటున్నట్టు శబ్దం రాకుండా చూసుకుంటూ, సంబంధిత దైవ నామాలను స్మరించుకుంటూ భక్తి శ్రద్ధలతో తీర్థాన్ని తీసుకోవాలి.

### తీర్థాన్ని తీసుకోకూడని సందర్భాలు

నొసట విభూతిగానీ కుంకుమగానీ లేనప్పుడు తీర్థ ప్రసాదాన్ని తీసుకోకూడదు. అంటు, పురుడు, మైల ఉన్నప్పుడు తీర్థం తీసుకోకూడదు. స్త్రీలు నెలసరి సమయంలో తీసుకోకూడదు. అపరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటే స్నానాదికాలు ముగించుకోకుండాను, మల మూత్రాదులు అయినాక కాళ్ళు చేతులు కడుక్కోకుండాను తీర్థ సేవనం చేయకూడదు. తీర్థప్రసాదం ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నా అతి పవిత్రమైనది. లాభకరమైనది మంగళకరమైనది.

# 40 ఏళ్ల తర్వాత భోపాల్ గ్యాస్ దుర్ఘటన విషవ్యర్థాల తరలింపు, ఎక్కడ కాల్చుతారంటే






నలభై ఏళ్ల తర్వాత, 1984 నాటి భోపాల్ గ్యాస్ దుర్ఘటనకు సంబంధించిన విషపూరితమైన వ్యర్థాలను బుధవారం రాత్రి నగరం బయటకు తరలించారు.మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఉన్న యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలో ఈ ఘోర విపత్తు సంభవించింది. ప్రపంచంలో అత్యంత ఘోర పారిశ్రామిక విపత్తులలో ఇదొకటి.
అమెరికాకు చెందిన యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్‌కు చెందిన పెస్టిసైడ్ ఫ్యాక్టరీ నుంచి 1984 డిసెంబర్ 3 ఉదయం విషవాయువు లీకైంది. ఆ గ్యాస్ నగరం అంతటా వ్యాపించింది. దాని ప్రభావంతో ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లోని ప్రజల్లో చాలామంది ఎక్కడి వారక్కడే కూలిపోయారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ గ్యాస్ లీక్‌తో 5 వేల మంది చనిపోయారు. కానీ, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు చెప్పిన ప్రకారం 10 వేల మంది వరకు చనిపోయి ఉంటారని అంచనాలున్నాయి.బుధవారం రాత్రి ఈ దుర్ఘటనకు చెందిన విషపూరితమైన వ్యర్థాలను 12 ట్రక్కులలోకి లోడ్ చేసి భోపాల్‌కు 230 కిలోమీటర్ల దూరంలో ఉన్న పీథమ్‌పుర్‌కు తరలించారు.
కట్టుదిట్టమైన పోలీసు భద్రతతో, 40 వాహనాల కాన్వాయ్ బుధవారం రాత్రి 9.30కు దుర్ఘటన స్థలం నుంచి బయలుదేరి, అధికారులు అప్పటికే సిద్ధం చేసిన గ్రీన్ కారిడార్ ద్వారాఉదయం 6 గంటలకు పీథమ్‌పుర్ చేరుకుంది.ఈ విషపూరిత వ్యర్థాలను డంప్ చేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామని, వ్యర్థాలను ఉంచిన ప్రాంతం నుంచి వచ్చే దుమ్మును కూడా పీథమ్‌పుర్ వైపు మళ్లించామని అధికారులు చెప్పారు.ఈ వ్యర్థాల సేకరణకు పీపీఈ కిట్లు ధరించిన 50 మందికి పైగా కార్మికులను డిప్లాయ్ చేశామని, ప్రతి 30 నిమిషాలకు ఒకసారి కార్మికులను మార్చామని అధికారులు తెలిపారు.2015లో ఈ వ్యర్థాలను నాశనం చేసేందుకు ట్రయల్ రన్ చేపట్టారు. గంటలో 90 కేజీల వ్యర్థాలను కాల్చారు. దీని ప్రకారం చూసుకుంటే, 337 టన్నుల వ్యర్థాలను కాల్చేందుకు 5 నెలలకు పైగా సమయం పడుతుంది."దేశంలో పారిశ్రామిక వ్యర్థాలను తరలించేందుకు, రవాణా చేసేందుకు అమలులో ఉన్న అత్యంత సురక్షితమైన నిబంధనల ప్రకారం యూనియన్ కార్బైడ్ వ్యర్థాలను బుధవారం రాత్రి పీథమ్‌పుర్‌కు తరలించారు. వచ్చే కొన్ని నెలల్లో ఈ వ్యర్థాలను కాల్చి, పూర్తిగా నాశనం చేయనున్నాం" అని మధ్యప్రదేశ్ గ్యాస్ రిలీఫ్, రిహాబిలిటేషన్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ స్వతంత్ర కుమార్ సింగ్ చెప్పారు.ఈ విషపూరిత వ్యర్థాల తొలగింపుపై మాట్లాడిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. ఈ వ్యర్థాలను కాల్చివేతలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎన్నో సంస్థలు పాల్గొంటున్నాయని చెప్పారు."గత 40 ఏళ్లుగా, భోపాల్ ప్రజలు ఈ వ్యర్థాలతోనే కలిసి నివసిస్తున్నారు. ఈ విషపూరిత వ్యర్థాలను డిస్పోజ్ చేయడంతో పర్యావరణంపై ఎలాంటి ప్రభావం పడదు. ప్రశాంతమైన వాతావరణంలో ఈ ప్రక్రియంతా సాగుతుంది. ఈ అంశాన్ని రాజకీయం చేయకుండా చూసేందుకు మేం ప్రయత్నించాం" అని వివరించారు.భోపాల్ గ్యాస్ విషాదం: వేలాదిమంది చనిపోయిన 40 ఏళ్ల నాటి దుర్ఘటన చిత్రాలలో..సుదీర్ఘకాలంగా సాగిన న్యాయపోరాటం వ్యర్థాలను తొలగించాలని 2004 ఆగస్టులో భోపాల్‌కు చెందిన అలోక్ ప్రతాప్ సింగ్ తొలుత హైకోర్టులో పిటిషన్ వేశారు.అనంతరం 2005లో హైకోర్ట్ ఆదేశాల మేరకు ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటైంది. ఈ ప్రక్రియను సక్రమంగా అమలు చేసేందుకు కమిటీ పలు సూచనలు చేసింది.ఆ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 345 మెట్రిక్ టన్నుల విష వ్యర్థాలను ఫ్యాక్టరీ నుంచి సేకరించి పోగు చేశాయి.2006: 346 మెట్రిక్ టన్నుల విష వ్యర్థాలను గుజరాత్‌లోని అంకలేశ్వర్‌కు తరలించాలని మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది.అయితే, కొంతకాలం తర్వాత గుజరాత్ ప్రభుత్వం దీనిపై తన అభ్యంతరాలను తెలియజేసింది.2010 నుంచి 2015 మధ్య కాలంలో: పీథమ్‌పుర్‌లోని ఒక ఫ్యాక్టరీ వద్ద ఈ వ్యర్థాలను కాల్చివేసేందుకు పలు పరీక్షలు నిర్వహించారు. చివరి పరీక్షలో పర్యావరణ ప్రమాణాలను చేరుకున్నారు.ఈ సందర్భంగా ట్రయల్ రన్‌లో భాగంగా పీథమ్‌పుర్‌లో వ్యర్థాలలో కొంత కాల్చారు.2021: మిగిలిన 337 టన్నుల విష వ్యర్థాలను కాల్చివేసే ప్రక్రియ కోసం రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది.2024 జులై: ఈ వ్యర్థాలను ప్రమాద స్థలం నుంచి తరలించి, కాల్చివేసే అధికారం పీథమ్‌పుర్ ఇండస్ట్రియల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు దక్కింది.పీథమ్‌పుర్‌లో ఈ వ్యర్థాలను ధ్వంసం చేస్తున్నట్టు 2022లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనికోసం, మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి అంచనా ఖర్చు కింద రూ.126 కోట్ల బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం అందించింది.024 డిసెంబర్ 4: రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించిన మధ్యప్రదేశ్ హైకోర్టు, నాలుగు వారాల్లోగా వ్యర్థాలను తరలించాలని ఆదేశించింది.ఆ తర్వాత, డిసెంబర్ 29న వ్యర్థాలను పీథమ్‌పుర్‌కు తరలించే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. నాలుగు రోజుల పాటు ఈ విషపూరితమైన వ్యర్థాలను సేకరించి, బ్యాగులలో 337 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను నింపి పీథమ్‌పుర్‌కు తరలించింది.
ఈ సమయంలో ప్రభుత్వం పూర్తి గోప్యతతో వ్యవహరించింది. మంగళవారం రాత్రి నుంచే వ్యర్థాల సంచులను కంటైనర్లలోకి లోడ్ చేయడం ప్రారంభించింది. బుధవారం మధ్యాహ్నానికల్లా మొత్తం వ్యర్థాలను నింపి, పోలీసుల భారీ భద్రతతో రాత్రికిరాత్రే పీథమ్‌పుర్‌కు తరలించింది.మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు, శుక్రవారం (జనవరి 3న) ప్రభుత్వం తన రిపోర్టును సమర్పించాల్సి ఉంది. ఈ కారణంతో, బుధవారం రాత్రే వ్యర్థాలను తరలించింది ప్రభుత్వం."మధ్యప్రదేశ్‌లోని పారిశ్రామిక యూనిట్లలో ఉత్పత్తి అయిన రసాయనాలు, ఇతర వ్యర్థాలను ధ్వంసం చేసేందుకు ధార్ జిల్లాలోని పీథమ్‌పుర్‌లో మాత్రమే ఒక ప్లాంట్ ఉంది. ఇక్కడ విషపూరితమైన వ్యర్థాలను రక్షిత విధానంలో కాల్చుతుంటారు" అని మధ్యప్రదేశ్ గ్యాస్ రిలీఫ్, రిహాబిలిటేషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డైరెక్టర్ స్వతంత్ర కుమార్ సింగ్ చెప్పారు."సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (సీపీసీబీ) మార్గదర్శకాల ప్రకారం ఈ ప్లాంట్ నిర్వహిస్తారు. నిర్దేశిత ప్రమాణాలు, భద్రతా చర్యలను చేపట్టి సీపీసీబీ పర్యవేక్షణలో 2015లో 10 టన్నుల వ్యర్థాలను కాల్చివేసే ప్రక్రియ ట్రయల్ రన్ నిర్వహించాం" అని తెలిపారు. పీథమ్‌పుర్‌లాగా దేశంలో 42 ప్లాంట్లు ఉన్నాయని, అక్కడ రసాయన వ్యర్థాలను కాల్చివేస్తారని స్వతంత్ర కుమార్ సింగ్ చెప్పారు.భోపాల్ నుంచి పీథమ్‌పుర్‌కు తరలించిన వ్యర్థాలను తొలుత అత్యధిక ఉష్ణోగ్రతల్లో దహనం చేస్తారు. వ్యర్థాలను కాల్చేటప్పుడు వచ్చే పొగలో ఉండే హానికరమైన కారకాలు వాతావరణంలో కలవకుండా చూస్తారు.వ్యర్థాలను కాల్చివేసిన తర్వాత, ఆ అవశేషాలను పరీక్షిస్తారు. హానికర రసాయనాలు పూర్తిగా నాశనమయ్యేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగిస్తారు. ఆ తర్వాత, ఏమైనా మిగిలి ఉంటే, వాటిని భూమిలో పాతిపెడతారు.
భూమిలో పాతిపెట్టే సమయంలో కూడా, ప్రత్యేక జాగ్రత్తలు పాటిస్తారు. ఆ బూడిద నీటి వనరులు, ఇతర ప్రదేశాల్లోకి చేరకుండా కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. "మధ్యప్రదేశ్‌లో సుమారు 150 రసాయన ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీటి వ్యర్థాలను పీథమ్‌పుర్‌లో ఉన్న ప్లాంట్‌లో కాలుస్తారు. యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ వ్యర్థాలను కాల్చేందుకు ఇదే సరైన ప్రదేశం" అని మధ్యప్రదేశ్ పర్యావరణవేత్త, మాజీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ సుభాష్ సీ పాండే చెప్పారు."దీని వల్ల సమస్యలు వస్తాయని చాలా మీడియా కథనాలు వస్తున్నప్పటికీ, యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ వ్యర్థాల కంటే ఎక్కువ ప్రాణాంతకమైన, ప్రమాదకరమైన రసాయన వ్యర్థాలను పీథమ్‌పుర్‌లో నాశనం చేస్తున్నారని అనుకుంటున్నాను" అని అన్నారు."సుప్రీంకోర్టు, సీపీసీబీ పర్యవేక్షణలో ఈ పని జరుగుతున్నప్పుడు, నిర్లక్ష్యానికి తక్కువ అవకాశం ఉంటుంది" అని చెప్పారు.పీథమ్‌పుర్‌కు వ్యర్థాలను తీసుకెళ్లే విషయంలో స్థానికుల్లో అయోమయం నెలకొంది.దీని గురించి ప్రజలకు తొలుత ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయాలి, ఆ తరువాతే ప్రక్రియను పూర్తి చేయాలని ఒక స్థానిక వ్యక్తి అన్నారు."భోపాల్ గ్యాస్ ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. కానీ, అలాంటివి జరగకుండా ఇక్కడ ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు.ఇక్కడ డిస్పోజ్ చేయడం వల్ల సమస్య వస్తే, మేమెక్కడి వెళ్లాలి?" అని ప్రశ్నించారు.ఈ విషపూరితమైన వ్యర్థాలను డంప్ చేసే విషయంపై దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పీథమ్‌పుర్ బచావో సమితి నిరసనలు చేపట్టింది. పలు ఇతర కార్మిక సంస్థలు కూడా బంద్‌కు పిలుపునిచ్చాయి.
"గత కొన్ని రోజులుగా, వ్యర్థాల కాల్చివేయడంపై ఇక్కడ చర్చలు జరుగుతున్నాయి. పీథమ్‌పుర్ ప్రజలు కూడా నిరసనలు చేస్తున్నారు. పీథమ్‌పుర్‌లో ఈ వ్యర్థాలను కాల్చే నిర్ణయంపై పునరాలోచించాలని నేను భావిస్తున్నా" అని అన్నారు."ఇది పీథమ్‌పుర్‌కు, ఇండోర్‌కు, రాష్ట్రానికి కూడా మంచిది. ఎందుకంటే, తొలుత గుజరాత్‌లో ఈ వ్యర్థాలను కాల్చాలనుకున్నారు. కానీ, దాన్ని రద్దు చేసుకున్నారు. ఆ తర్వాత జర్మనీ పంపాలనుకున్నారు.
అది కూడా రద్దు చేసుకున్నారు. ప్రస్తుత నిర్ణయాన్ని పునరాలోచించాలని కోరుతున్నా" అని చెప్పారు. అయితే, వ్యర్థాలను కాల్చివేసిన తర్వాత పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందనే దాన్ని ప్రభుత్వం ఖండిస్తోంది. భద్రతకు పూర్తి హామీ ఇస్తోంది. కానీ, పీథమ్‌పుర్, సమీప ప్రాంతాల ప్రజలు మాత్రం ఇంకా దీనిపై అనుమానాలు, ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

# పిల్లలకు నో సోషల్ మీడియా.. ఇకపై తల్లిదండ్రుల పర్మిషన్ ఉండాల్సిందే..!



**న్యూఢిల్లీ:** సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై కేంద్రం సీరియస్ అయింది. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు. ఇక పిల్లలు సోషల్ మీడియా ఖాతాలను క్రియేట్ చేసుకోవడానికి తల్లిదండ్రుల నుండి తప్పనిసరి అనుమతి తీసుకోవాలి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ముసాయిదాను సిద్ధం చేసింది.సోషల్ మీడియా.. ఇప్పుడు ఇదో పెద్ద వేదిక. జనాలతో కమ్యూనికేట్ అవ్వాలన్నా.. మనుషులను తప్పుదారి పట్టించాలన్నా.. వెబ్ దునియాలో ఉన్న మెయిన్ ప్లాట్ ఫామ్ ఇది. అధునిక యుగంలో ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఫోన్ ఉంటుంది.
యువత, వృద్ధులే కాదు పిల్లలు కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. సోషల్ మీడియా ప్రయోజనాలతో పాటు కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. అయితే ఇప్పుడు 18 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాలో ఖాతాను క్రియేట్ చేయాలంటే తల్లిదండ్రుల సమ్మతి తీసుకోవాలి. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ (%ఇూాఇూ%) నిబంధనల కోసం ముసాయిదాను విడుదల చేసింది. ఫిబ్రవరి 18 వరకు దీనికి సంబంధించి వచ్చిన అభ్యంతరాల ఆధారంగా సమావేశంలో మార్పులు చేయనున్నారు.వ్యక్తిగత డిజిటల్ డేటా రక్షణ నియమాలకు కాలం చెల్లాయి. అయితే ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదాలో నిబంధనలను ఉల్లంఘిస్తే ఎలాంటి శిక్షార్హమైన చర్యల గురించి ప్రస్తావించలేదు. నిబంధనలను జారీ చేయడం ద్వారా ప్రభుత్వం దీనిపై ప్రజల అభిప్రాయాన్ని కోరింది. ఫిబ్రవరి 18 తర్వాత దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇందులో ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. పర్సనల్ డిజిటల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్-2023లోని సెక్షన్ 40లోని సబ్-సెక్షన్లు (1) (2) కింద అధికారాలను వినియోగించుకోవడంలో, కేంద్ర ప్రభుత్వం అమలులోకి వచ్చిన తేదీ లేదా ఆ తర్వాత చట్టం, ప్రతిపాదిత నిబంధనల ముసాయిదాను ప్రజల సమాచారం కోసం విడుదల చేశారు.ముసాయిదా రూల్స్‌లో, వ్యక్తుల సమ్మతి ప్రాసెసింగ్, డేటా ప్రాసెసింగ్ బాడీల పనితీరు, డిజిటల్ డేటా ప్రొటెక్షన్ రూల్స్‌కు సంబంధించిన నిబంధనలు పరిష్కరిస్తారు.

# పానీపూరీ వ్యాపారి సంవత్సరం ఆదాయం చూసి.. కళ్లు తేలేసిన అధికారులు





పానీ పూరీ అమ్మే వ్యక్తి నోటీసు వచ్చింది. తమిళనాడులో ఈ ఘటన వెలుగుచూసింది. గత ఆర్థిక సంవత్సరంలో అతను లక్షల్లో ఆన్‌లైన్ లావాదేవీలు జరపడంతో అధికారులు నోటీసు పంపారు. దీనిపై నెట్టింట ఓ రేంజ్‌లో మీమ్స్ వైరల్ అవుతున్నాయి. పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి...తమిళనాడుకు చెందిన పానీపూరీ వ్యాపారికి జీఎస్టీ రిజిస్ట్రేషన్ కోసం నోటీసు పంపడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వార్షికాదాయం రూ.40 లక్షల కంటే ఎక్కువగా ఉండటంతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ నోటీసు పంపింది. దేశంలో రోడ్డు పక్కన ఉన్న దుకాణాలు జీఎస్టీ పరిధిలోకి రావు. స్ట్రీట్ వెండర్స్ నడుపుతున్న వ్యాపారులు, ముఖ్యంగా పానీపూరీవాలాలు జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే ఆన్‌లైన్ లావాదేవీల ప్రకారం.. ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే ఎక్కువ ట్రానాజక్షన్స్ జరిపే వ్యాపారులపై జీఎస్టీ విధిస్తున్నారు. దీని ప్రకారం తమిళనాడుకు చెందిన పానీపూరీ వ్యాపారికి కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ నోటీసు పంపింది.సదరు వ్యాపారి 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.40 లక్షలకు పైగా లావాదేవీలు జరిపాడు. అతను తన దుకాణంలో ఫోన్ పే, రోజర్ పే ద్వారా రూ.40 లక్షలు కస్టమర్స్ నుంచి స్వీకరించాడు. మొత్తం లెక్కతీయగా.. సంవత్సరంలో రూ.40,11,019 వచ్చినట్లు తేలింది. కేవలం ఆన్‌లైన్ ట్రాన్‌జాక్షన్స్ ద్వారానే అతను ఇంత సంపాదిస్తే.. ఇక క్యాష్ రూపంలో ఎంత తీసుకున్నాడో మీ ఊహకే వదిలేస్తున్నాం. దీన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయనకు జీఎస్టీ నోటీసు పంపింది. పానీ పూరీ వ్యాపారం వార్షిక ఆదాయం రూ.40 లక్షల కంటే ఎక్కువగా ఉన్నందున, ఆ వ్యాపారాలపై జీఎస్టీ పన్ను చెల్లించాలని పేర్కొంది. డిసెంబరు 17న ఆయనకు ఈ నోటీసు పంపారు.

# కుంభమేళా మొట్టమొదట ఎప్పుడు మొదలైంది? హర్షవర్ధన చక్రవర్తే ఆరంభించారా



మహా కుంభమేళా మొదలుకానున్న ప్రయాగ్‌రాజ్‌లో ప్రస్తుతం సుమారు 10 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రోజంతా పొగమంచు కురుస్తూనే ఉంటోంది. మధ్యాహ్నమైనా సూర్యుడి జాడ కనిపించని పరిస్థితి.అయినప్పటికీ భక్తులు పెద్దసంఖ్యలో రావడం కనిపిస్తోంది. త్రివేణి సంగమాన్ని దర్శించుకుని స్నానాలు చేస్తున్నారు.భక్తుల తాకిడి పెరగడంతో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళా జరిగే ప్రదేశానికి వెళ్లే దారుల్లో ఆంక్షలు విధించారు పోలీసులు.త్రివేణి సంగమం ఘాట్, హనుమాన్ ఆలయ కారిడార్, సరస్వతి ఘాట్, అరైల్ ఘాట్ మార్గాల్లో ఆంక్షలు కనిపిస్తున్నాయి. కుంభమేళాకు భారత్‌లోని వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా 123 దేశాల నుంచి ఈసారి 40 కోట్ల మంది వస్తారని అంచనా వేస్తున్నట్లు ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య చెప్పారు.చివరిసారిగా 2013లో ఇక్కడ జరిగిన కుంభమేళాకు దాదాపు 20 కోట్ల మంది వచ్చారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా.ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధిగా కేశవ్ ప్రసాద్ మౌర్య నెల రోజుల కిందటే ఏపీ, తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటించి మీడియా సమావేశాలు పెట్టి కుంభమేళాకు భక్తులు రావాలంటూ ప్రచారం చేశారు."కుంభమేళా నిర్వహణకు గతంలో రూ. 4,700 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పుడు ముందుగా అనుకున్న దాని ప్రకారం సుమారు రూ. 6,500 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందీ లేదు. కేంద్రం కూడా సహకారం అందిస్తోంది" అని ఆయన బీబీసీతో చెప్పారు. సాధువులు కుంభమేళా ప్రాంతానికి చేరుకుని అఖాడాలలో ఉంటున్నారు.మహా కుంభమేళా: ప్రయాగ్‌రాజ్ ఎక్కడుంది, తెలుగు రాష్ట్రాల నుంచి ఎలా చేరుకోవాలి? చివరిసారిగా 2013లో జరిగిన కుంభమేళా తర్వాత 2019లో అర్థ కుంభమేళా జరిగింది.ఇది ఆరేళ్లకోసారి జరిగే మేళా.ఈసారి జనవరి 13న పుష్య మాస పౌర్ణమి రోజు నుంచి కుంభమేళా ప్రారంభమై 45 రోజుల పాటు జరుగుతుంది.మహా కుంభమేళా పవిత్ర స్నానాల తేదీలుఫిబ్రవరి 26న మహా శివరాత్రితో ముగుస్తుంది. ఈ 45 రోజులలో ఆరు రోజులు ఎంతో విశిష్టమైనవిగా భక్తులు భావిస్తుంటారు.ఈ రోజుల్లో త్రివేణి సంగమంలో పవిత్ర (షాహి) స్నానాలు చేసేందుకు లక్షలాది భక్తులు వస్తారని అంచనా.సాధారణ భక్తులతోపాటు వీఐపీలు, నాగ సాధువులు, ఇతర సాధువులు, కల్పవాసీలు(నెల రోజుల దీక్ష పాటించేవారు), పీఠాధిపతులు, మఠాధిపతులు దీనికి హాజరవుతారు.కుంభమేళా హర్షవర్ధన చక్రవర్తి కాలం నుంచి మొదలైనట్లుగా చారిత్రక ఆధారాలు చెబుతున్నాయన్నారు అలహాబాద్ యూనివర్సిటీ ప్రాచీన చరిత్ర విభాగం ఆచార్యులు, ఆర్ట్స్ విభాగం డీన్ అనామిక రాయ్. "చైనా యాత్రికుడు హ్యుయెన్ త్సాంగ్ రాసిన ప్రకారం హర్షవర్ధనుడి పాలనలో సుమారుగా ఐదేళ్లకోసారి కుంభమేళా తరహాలో భారీ కార్యక్రమం నిర్వహించేవారు. ఇక్కడ ఐదేళ్లకోసారి అలాంటి మేళా నిర్వహించేటప్పుడు హర్షవర్ధనుడు ప్రయాగ వచ్చి కవులు, ఆధ్యాత్మికవేత్తలను సమావేశపరిచి దానాలు చేసేవారు. ఇదే కుంభమేళాకు సంబంధించి మొట్టమొదటి చారిత్రక ఆధారంగా చెప్పుకోవచ్చు" అన్నారు.హర్షవర్ధనుడి కంటే ముందు గుప్తుల కాలంలో కుంభమేళా జరిగినట్లుగా చారిత్రక ఆధారాలు లేవని ఆమె చెప్పారు."మాలాంటి చరిత్రకారులు ఆధారాలపైనే మాట్లాడతారు. గుప్తుల కాలంలో కుంభమేళా నిర్వహణకు సంబంధించి ఎక్కడా చారిత్రక ఆధారాలు లభించలేదు. ఇప్పటివరకు ఉన్న ఆధారాలు గమనిస్తే హర్షవర్ధనుడి కాలంలో జరిగినట్లు ఆధారాలు ఉండడంతో పాటు అనంతరం శంకరాచార్య కాలంలోనూ జరిగినట్లు ఆధారాలు సూచిస్తున్నాయి" అని ఆమె చెప్పారు.శంకరాచార్య కాలంలో జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించకపోయినా స్వామి కరపాత్రి రాసిన 'కుంభ తిథ్యాది నిర్ణయ' పుస్తకంలో ఆ మేరకు ప్రస్తావన ఉందని అనామిక రాయ్ బీబీసీతో చెప్పారు."శంకరాచార్య ఖగోళ పరిస్థితులను అనుసరించారు. ఎప్పుడైతే 12 ఏళ్లకోసారి నక్షత్రాల కలయిక జరుగుతుందో.. అదే సమయంలో కుంభమేళాను శంకరాచార్య జరిపించారు. ఆ క్రమంలో చరిత్రతో ఇది ముడిపడిందని చెప్పవచ్చు" అన్నారామె.ఆయన గత 12ఏళ్లుగా ప్రయాగ్‌రాజ్‌లో పౌరోహిత్యం చేస్తున్నారు.నాలుగు ప్రదేశాల్లోనే కుంభమేళా నిర్వహించడంపై పురాణాల్లో భిన్న కథనాలు ప్రచారంలో ఉన్నాయని ఆయన చెప్పారు."సామ, అథర్వణ వేదాలలో చెప్పిన ప్రకారం.. దేవతలు, రాక్షసులు సముద్ర మథనం చేస్తే అమృత కలశం బయటకు వస్తుంది. దాన్ని మొదట జయంతుడు అనే కాకి తన నోట కరచుకుని భూమి చుట్టూ తిరుగుతుంది.అప్పుడు అమృత కలశంలోని నాలుగు చుక్కలు ప్రయాగ్‌రాజ్, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లో పడ్డాయని, అందుకే ఈ ప్రదేశాలకు అంత విశిష్టత ఉందని చెబుతుంటారు" అని ప్రవీణ్ శర్మ వివరించారు.గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రదేశంలోనే కుంభమేళా జరుగుతుంది. "మనకు రోజు అంటే 24 గంటలు. అదే దేవతలకు రోజు అంటే సంవత్సర కాలానికి సమానం. ఆ పక్షి భూమి చుట్టూ 12 రోజుల పాటు తిరిగిందని పురాణాల్లో ఉంది. అందుకే 12 సంవత్సరాలకోసారి జరుపుకోవాలనేది ఆచారంగా వస్తోంది" అన్నారు.గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రదేశంలోనే కుంభమేళా జరుగుతుంది. సరస్వతి అంతర్వాహినిగా ప్రవహిస్తుందని పండితులు చెబుతున్నారు.త్రివేణి సంగమ ప్రదేశంలో స్నానం చేసిన తర్వాత దుస్తులు మార్చుకోవడానికి వీలుగా 'ఫ్లోటింగ్ చేంజింగ్ రూమ్స్'ను ఏర్పాటు చేస్తోంది యూపీ ప్రభుత్వం."సాధారణ భక్తులతోపాటు వీఐపీల కోసం 12 జెట్టీలపై దుస్తులు మార్చుకునే గదులు నిర్మిస్తున్నాం. భక్తులు జెట్టీలపైకి చేరుకుని మెట్ల మార్గంలో నదిలోకి దిగి స్నానాలు చేసి పైకి వచ్చి దుస్తులు మార్చుకోవచ్చు" అని వీటిని నిర్మిస్తున్న దాస్ అండ్ కుమార్ కంపెనీ భాగస్వామి యశ్ అగర్వాల్ బీబీసీకి చెప్పారు.ఇవి కాకుండా సంగమం ఒడ్డున తాత్కాలికంగా దుస్తులు మార్చుకునే గదులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఇప్పటికీ కుంభమేళా ప్రాంతంలో నదిలో చదును చేసే పనులు జరుగుతున్నాయి. ఫ్లోటింగ్ బ్రిడ్జిల నిర్మాణం కొనసాగుతోంది.గత కుంభమేళాకు 22 ఫ్లోటింగ్ బ్రిడ్జిలు నిర్మించగా.. ఈసారి 30 వంతెనలు నిర్మిస్తున్నారు. ఇందుకు 3,308 పాంటూన్లు వినియోగిస్తున్నట్లు మేళా అధికారులు చెబుతున్నారు.వీటిపై మనుషులు కాలినడకన వెళ్లడమే కాకుండా 5 టన్నుల బరువున్న వాహనాలు కూడా ప్రయాణించే వీలుంది.ఇందులో కొన్ని దారులను నదీగర్భంలోనే చదును చేసి వేశారు. వాహనాలు కూరుకుపోకుండా ఉండేందుకు 2,69,000 ఐరన్ షీట్ల (చెకర్డ్ ప్లేట్లు)ను దారుల పొడవునా పరిచారు.నదిలో భూమిని చదును చేసి ఇసుక బస్తాలు వేసే పనులు జరుగుతున్నాయి. జేసీబీలు ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేస్తూ మట్టిని ఎత్తి పోస్తూ చదును చేస్తున్నాయి.టెంట్ సిటీలో టెంట్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు.కుంభమేళా కోసం త్రివేణి సంగమం చుట్టుపక్కల 4 వేల హెక్టార్ల విస్తీర్ణంలో మేళా అధికారులు ఏర్పాట్లు చేశారు.
సంప్రదాయంగా వస్తున్న పద్ధతి ప్రకారమే భూ కేటాయింపులు చేశామని కుంభమేళా అదనపు అధికారి వివేక్ చతుర్వేది చెప్పారు .'నాలుగు వేల హెక్టార్ల భూమిని చదును చేసి.. అఖాడాలు, దండివాడ, అచారవాడ, శంకరాచార్య, మహామండలేశ్వర్లతోపాటు వివిధ సంస్థలకు ఉచితంగా కేటాయించాం. అక్కడ ప్రభుత్వం తరపున టెంట్లు, నీటి కనెక్షన్, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించాం" అని చెప్పారాయన. 2019లో జరిగిన అర్థ కుంభమేళా కోసం 80 వేల టెంట్లు వేయగా.. ఈసారి 1.60 లక్షల టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు.టెంట్ సిటీ పేరుతో భక్తులు ఉండేందుకు వీలుగా తాత్కాలిక టెంట్లు నిర్మిస్తున్నారు.ఉత్తరప్రదేశ్ టూరిజం శాఖతో పాటు ఐఆర్‌సీటీసీ సహా 11 ప్రైవేటు సంస్థలు టెంట్లు ఏర్పాటు చేస్తున్నాయి.డార్మిటరీ, డబుల్ బెడ్ రూం విల్లా, సింగిల్ బెడ్ రూం, మహారాజా కాటేజీ తదితర పేర్లతో బుకింగ్‌కు అవకాశం కల్పిస్తోంది టూరిజం శాఖ.వీటిల్లో బెడ్, అటాచ్డ్ బాత్ రూం, సోఫా లేదా కుర్చీ, భోజన వసతి కల్పిస్తున్నామని అధికారులు చెబుతున్నారు.అఖాడాల వద్ద ఏర్పాటు చేస్తున్న టెంట్లలో కొన్ని సంప్రదాయ పద్ధతిలో గడ్డితో నిర్మిస్తున్నారు.ఇక్కడ రోజుకు రూ.1,500 నుంచి మొదలుకుని రూ.1.10 లక్షల వరకు అద్దెతో టెంట్లు అందుబాటులో ఉన్నాయి.డోమ్ సిటీ పేరుతో ఏర్పాటు చేస్తున్న ప్రదేశంలో రోజుకు రూ.1.10 లక్షల అద్దె చెల్లించి ఉండే టెంట్లు నిర్మిస్తున్నారు. కుంభమేళా ప్రారంభానికి ముందుగానే యమున, గంగా నదిలో చెత్త, వ్యర్థాలు కనిపిస్తున్నాయి. భక్తులు పారవేసిన పూలు, ఇతర పూజా వ్యర్థాలు త్రివేణి సంగమం ఘాట్ వద్ద నదిలో కనిపిస్తున్నాయి.పారిశుద్ధ్య కార్మికులు నది వద్ద ఉంటూ శుభ్ర పరుస్తూ కనిపించారు. చెత్తాచెదారం నదిలో కలవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివేక్ చతుర్వేది చెప్పారు. నది స్వచ్ఛతకు సంబంధించి ఎన్జీటీ సూచనలకు తగ్గట్టుగా అన్ని చర్యలూ తీసుకుంటున్నామని తెలిపారు.పారిశుద్ధ్య మెరుగుదలకు అన్ని చర్యలూ తీసుకున్నట్లు ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య స్పష్టం చేశారు."ఈసారి కుంభమేళాను దివ్య-భవ్య-డిజిటల్ కుంభమేళాగా చెబుతున్నాం. 1.50 లక్షల మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నాం. పర్యావరణ పరిరక్షణతో పాటు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లేకుండా చర్యలు తీసుకుంటాం. 11 భాషల్లో అందుబాటులో ఉండే చాట్ బాట్ అందుబాటులోకి తీసుకువస్తున్నాం" అని మౌర్య వివరించారు.
"2700 ఏఐ ఆధారిత సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. ఇవన్నీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానమై ఉన్నాయి.

# పోస్టాఫీసులో అదిరిపోయే స్కీమ్..



పోస్టాఫీసులు రకరకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే స్కీమ్స్ ఎన్నో ఉన్నాయి. మంచి రాబడి వచ్చే పథకాల్లో మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒకటి. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే నెలనెల మంచి రాబడి అందుకోవచ్చు.పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ అనేది మీరు ప్రతి నెలా ఆదాయాన్ని ఆర్జించే పథకం. ఈ ప్రభుత్వ-హామీ డిపాజిట్ పథకం సింగిల్, జాయింట్ ఖాతా సౌకర్యాలను అందిస్తుంది. ఒకే ఖాతాలో గరిష్టంగా రూ.9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో గరిష్టంగా రూ.15 లక్షలు జమ చేయవచ్చు. పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ అనేది మీరు ప్రతి నెలా ఆదాయాన్ని ఆర్జించే పథకం. ఈ ప్రభుత్వ-హామీ డిపాజిట్ పథకం సింగిల్, జాయింట్ ఖాతా సౌకర్యాలను అందిస్తుంది. ఒకే ఖాతాలో గరిష్టంగా రూ.9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో గరిష్టంగా రూ.15 లక్షలు జమ చేయవచ్చు.

ఈ డబ్బు గరిష్టంగా 5 సంవత్సరాల వరకు డిపాజిట్ ఉంటుంది. మీరు ఈ మొత్తంపై పొందిన వడ్డీ నుండి సంపాదిస్తారు. అలాగే మీరు డిపాజిట్ చేసిన మొత్తం పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. జాయింట్ అకౌంట్ ద్వారా ఈ పథకం నుంచి రూ.9,250 వరకు పొందవచ్చు. ఈ పథకం పదవీ విరమణ చేసిన వారికి చాలా మంచిదని భావిస్తారు. భార్యాభర్తలు కలిసి పెట్టుబడి పెట్టినట్లయితే, వారు తమ నెలవారీ ఆదాయాన్ని పొందవచ్చు.ఈ డబ్బు గరిష్టంగా 5 సంవత్సరాల వరకు డిపాజిట్ ఉంటుంది. మీరు ఈ మొత్తంపై పొందిన వడ్డీ నుండి సంపాదిస్తారు. అలాగే మీరు డిపాజిట్ చేసిన మొత్తం పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. జాయింట్ అకౌంట్ ద్వారా ఈ పథకం నుంచి రూ.9,250 వరకు పొందవచ్చు. ఈ పథకం పదవీ విరమణ చేసిన వారికి చాలా మంచిదని భావిస్తారు. భార్యాభర్తలు కలిసి పెట్టుబడి పెట్టినట్లయితే, వారు తమ నెలవారీ ఆదాయాన్ని పొందవచ్చు.జాయింట్ ఖాతాలో ఎంత ఆదాయం: ప్రస్తుతం మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ (%ూవీ×ూ%) 7.4% వడ్డీని ఇస్తోంది. మీరు జాయింట్ ఖాతాలో 15 లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తే, మీరు 7.4 శాతం వడ్డీ రేటుతో ఒక సంవత్సరంలో 1,11,000 రూపాయల హామీతో కూడిన ఆదాయాన్ని పొందుతారు. అలాగే 5 సంవత్సరాలలో మీరు 1,11,000 5,5

5,000 రూపాయలు సంపాదిస్తారు. వడ్డీ నుండి. 1,11,000 వార్షిక వడ్డీ ఆదాయాన్ని 12 భాగాలుగా విభజించినట్లయితే, అది 9,250 అవుతుంది. అంటే మీరు ప్రతి నెలా 9,250 రూపాయలు సంపాదిస్తారు.జాయింట్ ఖాతాలో ఎంత ఆదాయం: ప్రస్తుతం మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ (7.4% వడ్డీని ఇస్తోంది. మీరు జాయింట్ ఖాతాలో 15 లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తే, మీరు 7.4 శాతం వడ్డీ రేటుతో ఒక సంవత్సరంలో 1,11,000 రూపాయల హామీతో కూడిన ఆదాయాన్ని పొందుతారు. అలాగే 5 సంవత్సరాలలో మీరు 1,11,000 %ఇ 5 =% 5,55,000 రూపాయలు సంపాదిస్తారు. వడ్డీ నుండి. 1,11,000 వార్షిక వడ్డీ ఆదాయాన్ని 12 భాగాలుగా విభజించినట్లయితే, అది 9,250 అవుతుంది. అంటే మీరు ప్రతి నెలా 9,250 రూపాయలు సంపాదిస్తారు. ఒకే ఖాతాలో ఎంత ఆదాయం పొందవచ్చు: మీరు పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో ఒకే ఖాతాను తెరిచి అందులో రూ.9 లక్షలు డిపాజిట్ చేస్తే, మీరు సంవత్సరానికి రూ. 66,600 వడ్డీని పొందవచ్చు. అలాగే ఐదేళ్లలో మీరు కేవలం వడ్డీతో రూ. 66,600 %ఇ 5 =% రూ. 3,33,000 సంపాదించవచ్చు. ఈ విధంగా, మీరు వడ్డీ నుండి మాత్రమే నెలకు రూ. 66,600 %ఇ 12 =% రూ. 5,550 సంపాదించవచ్చు.ఒకే ఖాతాలో ఎంత ఆదాయం పొందవచ్చు: మీరు పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో ఒకే ఖాతాను తెరిచి అందులో రూ.9 లక్షలు డిపాజిట్ చేస్తే, మీరు సంవత్సరానికి రూ. 66,600 వడ్డీని పొందవచ్చు. అలాగే ఐదేళ్లలో మీరు కేవలం వడ్డీతో రూ. 66,600 %ఇ 5 =% రూ. 3,33,000 సంపాదించవచ్చు. ఈ విధంగా, మీరు వడ్డీ నుండి మాత్రమే నెలకు రూ. 66,600 %ఇ 12 =% రూ. 5,550 సంపాదించవచ్చు.ఖాతా ఎవరు తెరవొచ్చు: దేశంలోని ఏ పౌరుడైనా పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ పథకంలో ఖాతాను తెరవవచ్చు. పిల్లల పేరు మీద కూడా ఖాతా తెరవవచ్చు. పిల్లల వయస్సు 10 సంవత్సరాల కంటే తక్కువ ఉంటే, అతని తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు అతని పేరు మీద ఖాతాను తెరవవచ్చు. పిల్లవాడు 10 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు, అతను ఖాతాను స్వయంగా నిర్వహించే హక్కును కూడా పొందవచ్చు. ాతా కోసం, మీరు తప్పనిసరిగా పోస్టాఫీసులో పొదుపు ఖాతాను కలిగి ఉండాలి. ఐడీ ప్రూఫ్ కోసం ఆధార్ కార్డు, పాన్ కార్డును అందించడం తప్పనిసరి.ఖాతా ఎవరు తెరవొచ్చు: దేశంలోని ఏ పౌరుడైనా పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ పథకంలో ఖాతాను తెరవవచ్చు. పిల్లల పేరు మీద కూడా ఖాతా తెరవవచ్చు. పిల్లల వయస్సు 10 సంవత్సరాల కంటే తక్కువ ఉంటే, అతని తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు అతని పేరు మీద ఖాతాను తెరవవచ్చు. పిల్లవాడు 10 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు, అతను ఖాతాను స్వయంగా నిర్వహించే హక్కును కూడా పొందవచ్చు. %వీ×ూ% ఖాతా కోసం, మీరు తప్పనిసరిగా పోస్టాఫీసులో పొదుపు ఖాతాను కలిగి ఉండాలి. ఐడీ ప్రూఫ్ కోసం ఆధార్ కార్డు, పాన్ కార్డును అందించడం తప్పనిసరి.

# వ్యాపారం

## అలర్ట్.. తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసా..?



బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో అనునిత్యం మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. అయితే, ఒక్కోసారి బంగారం, వెండి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి.. గత కొన్ని రోజులుగా పెరుగుతున్న బంగారం, వెండి ధరలు.. కొత్త ఏడాది ప్రారంభంలో కూడా చుక్కలు చూపిస్తున్నాయి.. తొలి రోజు మిన మిగతా రోజుల్లో ధరలు పెరిగాయి.. తాజాగా, గోల్డ్ ధర స్థిరంగా ఉండగా.. సిల్వర్ ధర తగ్గింది. ఆదివారం (05 జనవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.72,150, 24 క్యారెట్ల పసిడి ధర రూ.78,710 గా ఉంది. వెండి కిలో ధర రూ.91,500 లుగా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..

బంగారం ధరలు..

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.72,150, 24 క్యారెట్ల ధర రూ.78,710 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.72,150, 24 క్యారెట్ల ధర రూ.78,710 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.72,300, 24 క్యారెట్ల ధర రూ.78,860 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.72,150, 24 క్యారెట్ల ధర రూ.78,710 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.72,150, 24 క్యారెట్లు రూ.78,710 లుగా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.72,150, 24 క్యారెట్ల ధర రూ.78,710 గా ఉంది.

వెండి ధరలు..

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.99,000

విజయవాడ, విశాఖపట్నంలో రూ.99,000లుగా ఉంది.

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.91,500, ముంబైలో రూ.91,500, బెంగళూరులో రూ.91,500, చెన్నైలో రూ.99,000 లుగా ఉంది.

# క్రీడలు

## గులాబీ రంగులో భారత ఆటగాళ్లు.. మూడో రోజు స్పెషల్ ఏంటంటే?



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 5వ టెస్టులో ఆస్ట్రేలియాకు భారత్ 162 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో లంచ్ వరకు రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 3 వికెట్లకు 71 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా, ట్రావిస్ హెడ్ క్రీజులో ఉన్నారు. స్టీవ్ స్మిత్ (4 పరుగులు), మార్నస్ లాబుషాగ్నే (6 పరుగులు), సామ్ కాన్స్టాన్స్ (22 పరుగులు)లను ప్రసిద్ధ్ కృష్ణ పెవిలియన్‌కు పంపాడు.%సిడ్నీలో జరుగుతోన్న 5వ టెస్ట్ మూడో రోజున భారత జట్టు గులాబీ రంగులో కనిపిస్తోంది. అందుకు ఓ కారణం కూడా ఉంది. తొలి రోజు నుంచి కేవలం ఆస్ట్రేలియా ఆటగాళ్లే ఇలా కనిపించగా.. మూడో రోజు భారత ఆటగాళ్లు కూడా ఇలాగే కనిపించారు. గ్లెన్ మెక్‌గ్రాత్ భార్య జేన్ మెక్‌గ్రాత్ గౌరవార్థం మూడో రోజున భారత ఆటగాళ్లు పింక్ డ్రెస్‌లతో కనిపించారు.మూడో రోజు ఆట ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ గ్లెన్ మెక్‌గ్రాత్‌కు భారత జట్టు సంతకం చేసిన క్యాప్‌లను అందించింది. మెక్‌గ్రాత్ ఫౌండేషన్ కోసం డబ్బును సేకరించడానికి సిడ్నీ టెస్ట్ మూడవ రోజును పింక్ డే అని పిలుస్తుంటారు. ఇందుకోసమే భారత ఆటగాళ్లు కూడా గులాబీ రంగులో కనిపించారు.సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో కొత్త ఏడాదిలో నిర్వహించే తొలి టెస్టును కూడా 'పింక్ టెస్ట్' అని పిలుస్తుంటారు. మ్యాచ్ సమయంలో, స్టాండ్‌లు, వేదిక చుట్టూ ఉన్న సూచికలు, స్టంప్‌లు కూడా గులాబీ రంగులో ఉంటాయి.%రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడమే దీని ఉద్దేశం. గ్లెన్ తన భార్య జేన్‌ను ఇదే వ్యాధితో కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత 2005లో మెక్‌గ్రాత్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. రొమ్ము క్యాన్సర్ రోగులు, ప్రాణాలతో బయటపడిన వారికోసం అలాగే ఈ వ్యాధిపై అవగాహనతో, నిధులను సేకరించేందుకు ఈ ఫౌండేషన్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా సహకరిస్తుంది. ఈ క్రమంలో మూడో రోజు భారత జట్టు గులాబీ రంగులో కనిపించింది.

## 157 పరుగులకే భారత్ ఆలౌట్.. 6 వికెట్లతో చెలరేగిన బోలాండ్.. ఆస్ట్రేలియా టార్గెట్ 162..



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 5వ టెస్టులో ఆస్ట్రేలియాకు భారత్ 162 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఒక వికెట్ నష్టానికి 41 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాబుషాగ్నే క్రీజులో ఉన్నారు. శామ్ కాన్స్టాస్ (22 పరుగులు) ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో వాషింగ్టన్ సుందర్ చేతికి చిక్కాడు. ఆదివారం సిడ్నీలో జరుగుతున్న మ్యాచ్‌లో మూడో రోజు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 157 పరుగులకు ఆలౌటైంది.

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 5వ టెస్టులో ఆస్ట్రేలియాకు భారత్ 162 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఒక వికెట్ నష్టానికి 41 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాబుషాగ్నే క్రీజులో ఉన్నారు. శామ్ కాన్స్టాస్ (22 పరుగులు) ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో వాషింగ్టన్ సుందర్ చేతికి చిక్కాడు. ఆదివారం సిడ్నీలో జరుగుతున్న మ్యాచ్‌లో మూడో రోజు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 157 పరుగులకు ఆలౌటైంది. ఆ జట్టు 141/6 స్కోరుతో ఉదయం ఆట ప్రారంభించింది. జట్టు 17 పరుగుల వద్ద చివరి 4 వికెట్లు కోల్పోయింది. ప్రసిద్ధ్ కృష్ణ ఒక పరుగు చేసి నాటౌట్‌గా వెనుదిరిగాడు. కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా సున్నాకి ఔట్ కాగా, మహ్మద్ సిరాజ్ (4 పరుగులు)ను స్కాట్ బోలాండ్ అవుట్ చేశాడు. ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు తీశాడు. పాట్ కమిన్స్ వాషింగ్టన్ సుందర్ (12 పరుగులు), రవీంద్ర జడేజా (13 పరుగులు) వికెట్లు పడగొట్టారు.శనివారం ఆస్ట్రేలియా జట్టు 181 పరుగులకు ఆలౌట్ కాగా, భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులు చేసింది. దీంతో భారత్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 4 పరుగుల ఆధిక్యం లభించింది.

సిరీస్‌లో ఆస్ట్రేలియా 2-1తో ఆధిక్యం..

భారత్-ఆస్ట్రేలియా మధ్య నవంబర్ 22 నుంచి 5 టెస్టుల సిరీస్ మొదలైంది. పెర్త్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా విజయం సాధించగా, ఆ తర్వాత భారత జట్టు గెలవలేదు. మరోవైపు ఆస్ట్రేలియా రెండు, నాలుగో మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో నిలిచింది. బ్రిస్బేన్‌లో జరిగిన మూడో మ్యాచ్ డ్రా అయింది.

సిడ్నీ టెస్టుకు ఇరు జట్లు..

భారత్: జస్ప్రీత్ బుమ్రా (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.ఆస్ట్రేలియా: పాట్ కమిన్స్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాన్స్, మార్నస్ లాబుస్‌చాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ (వికెట్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, స్కాట్ బోలాండ్.

# కామగ్రీవుని విద్యలు

**మణిసిద్ధుడు అనే యతి తన దగ్గరున్న మణి ప్రభావంతో లోకంలో జరిగే సంగతులన్నీ తెలుసుకోగలడు. ఆయన తనకు తోడుగా కాశీకి వస్తున్న గోపాలుడికి దారిమధ్యలో కనిపించిన వింతలన్నిటి వెనుక ఉండే కథలను వివరిస్తుంటాడు. ఈ కాశీమజిలీ కథలను పన్నెండు సంపుటాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. ప్రస్తుతం మీరు చదవబోయేది ఆరో సంపుటంలోని కథ.**

**అది విప్రకూటమనే గ్రామం. ఆ గ్రామవీధుల్లో దాదాపు మిట్టమధ్యాహ్నం కావస్తుండగా అరవై ఏళ్లకు పైబడిన వృద్ధుడొకడు చేతికర్ర సాయంతో నడుస్తున్నాడు. అతని పేరు కామగ్రీవుడు. ఆ గ్రామానికి కొత్తవాడు. అతను బాటవెంట నడుస్తుంటే ఒకచోట ఒక ఇంటివద్ద పన్నెండేళ్ల బాలిక ఆడుకుంటూ కనిపించింది. ఆమెను చూస్తూనే కామగ్రీవుడు మనసులో.. 'ఓహో! ఎంత చక్కగా ఉంది?! ఈమెను పెళ్లాడితే ఆరు నెలలకే కాపరానికి వస్తుంది. ఏడాది లోపులోనే పిల్లలను ఎత్తుకోవచ్చు' అనుకున్నాడు. ఆ పిల్ల దగ్గరికి వెళ్లి.. "బాలామణీ! నీ పేరేమిటి? ఈ ఇల్లు మీదేనా?! ఈ పూట నాకు భోజనం పెట్టగలవా?" అని ప్రశ్నించాడు.**



"నాపేరు సావిత్రి తాతగారూ! ఒక్కపూటేమి?! పది దినాలైనా మీరు మా ఇంట ఉండవచ్చు" అంటూ చేయి పట్టుకుని, ఆ బాలిక అతణ్ని లోనికి తీసుకువెళ్లింది. 'తాతా!' అన్నందుకు మనసులో నొచ్చుకున్నాడు కామగ్రీవుడు. కాళ్లు కడుక్కోవడానికి నీళ్లిస్తే పట్టుతప్పి చెంబు చెయ్యిజారిపోయింది. ఆ పిల్ల మరోసారి నవ్వి.. "బాగా అలసిపోయినట్లున్నారు తాతగారు!" అంటూ తానే అతని కాళ్లు కడిగింది. తనను పదేపదే 'తాతా!' అనడంతో ఉడుక్కుంటూ.. "నేను మరీ అంత ముసలివాణ్ని కాదే పిల్లా! అది సరే కానీ, నా ఎరుకలో ఒక మంచి సంబంధం ఉంది. పెళ్లాడతావా?" అని అడిగాడు కామగ్రీవుడు.

పెళ్లి మాటెత్తడంతో సావిత్రి సిగ్గుపడి లోపలికి వెళ్లిపోయింది. ఆమె తండ్రి అయిన భట్టపాదుడు వచ్చి, కామగ్రీవుడికి అతిథి సత్కారాలు చేశాడు. భోజనాదికాలు పూర్తయిన తరువాత నడవలో కూర్చోబెట్టి..

"ఏదో సంబంధం ఉందని మా అమ్మాయితో చెప్పారట. వివరాలు చెబుతారా?" అని అడిగాడు భట్టపాదుడు.

అందుకు కామగ్రీవుడు.. "ఇక్కడ కాదు. మనకు కొంత రహస్యమైన ప్రదేశం కావాలి" అన్నాడు. భట్టపాదుడు సంశయిస్తూనే అతణ్ని ఒక గదిలోకి తీసుకువెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత కామగ్రీవుడు తన కథ చెప్పడం మొదలుపెట్టాడు.

.."అయ్యా! మాది కాంచీపురం. చిన్నతనంలోనే తల్లిదండ్రుల్ని కోల్పోయాను. దిక్కులేని నన్ను బంధువులు పోషించారు. చదువు అబ్బలేదు. ఉన్న ఊళ్లోనే యాయవారం చేసుకుంటూ బతికేవాణ్ని. కానీ, నా తోటివాళ్లంతా ఉద్యోగస్తులై, వృత్తిలో గొప్పవారై.. పెళ్లిళ్లు చేసుకుని, పిల్లాపాపల్ని సాకుతుంటే నాకు తినడానికి కూడైనా లేకపోయిందని ఎంతో దుఃఖించాను. మా గ్రామంలో ఒక పండితుణ్ని ఆశ్రయించి.. 'డబ్బు సంపాదించడం ఎలా?' అని ప్రశ్నించాను. అందుకు ఆ పండితుడు నవ్వి.. 'ఒరేయ్ అబ్బాయ్! డబ్బు ఉండి కూడా దానం చేయనివాణ్ని, డబ్బు లేనప్పుడు తపస్సు చేయనివాణ్ని మెడకు రాయికట్టి నీళ్లలో పారేయాలని శాస్త్రం చెబుతున్నది. ఈ వయసులో నీకు చదువురాదు. అందుచేత తపస్సు చేయి. తపస్సు వల్ల సాధ్యం కానిది ఏదీ లేదు. నువ్వు హిమాలయాలకు పో. అక్కడ ఏ తపస్వి అయినా మంత్రం ఉపదేశిస్తే.. నీ కోరిక నెరవేరుతుంది' అని చెప్పాడు. దాంతో నేను చాలాకష్టాలు పడి కాశీ మీదుగా హిమాలయాలకు పోయాను. గంగోత్రికి సమీపంలో చాలామంది తాపసులు కనిపించారు. వారిలో కొందరికి శుశ్రూషలు చేశాను. కానీ ఎవరికీ నాపై అనుగ్రహం కలగలేదు. ఒకపక్క వయసు మీరిపోతున్నది. 'ఛీ! కోరుకున్న సంపదలు పొందలేని జన్మ ఎందుకు?' అని ఆత్మహత్యకు సిద్ధపడ్డాను. ఒక ఎత్తయిన కొండనెక్కి.. 'వచ్చే జన్మలో అయినా నన్ను భాగ్యవంతుణ్ని చేయి దేవా!' అని ప్రార్థించుకుని కిందికి దూకబోయాను. అప్పుడు.. 'వద్దు వద్దు. సాహసం చేయవద్దు' అనే మాటలు వినవచ్చాయి. ఆ దిక్కుకు వెళ్లి చూశాను. ఒక చెట్టుకింద డొంకలలో జడధారి అయిన తాపసి ఒకడు కనిపించాడు. నేను ఆయన ముందు మోకరిల్లి నా కథంతా చెప్పుకొని, రక్షించమని వేడుకున్నాను.

అందుకాయన.. 'మూరుడా! శాశ్వతమైన మోక్షాన్ని కాదని, అస్థిరమైన సంపదల కోసం ఇంతగా చింతించడం ఎందుకు? విను.. నేను కూడా ఒకప్పుడు సంపదల కోసం ఆశపడి ఇరవైఏళ్ల పాటు గురుకుల వాసం చేశాను. ఇంద్రజాల విద్య నేర్చుకున్నాను. దేశాలన్నీ తిరిగి కోట్లకొద్దీ ధనం పోగేశాను. కానీ దానితో తృప్తి పడలేకపోయాను. ఈ అరణ్యంలో దీర్ఘతముడనే మహర్షిని ఆశ్రయించి, ఎనిమిదేళ్లు శుశ్రూష చేశాను. ఆయన ఏం కావాలో కోరుకోమనేసరికి, పరకాయ ప్రవేశవిద్య అనుగ్రహించమని వేడుకున్నాను. ఆయన దానికి నవ్వి.. 'మానవులు వచ్చిన స్వర్గంతో తృప్తి పొందక, రాని నరకం కోసం ఆశపడుతుంటారు. బహుశా నువ్వు ఈ విద్యవల్ల రాజభోగాలు లభిస్తాయని భావిస్తున్నట్లున్నావు. సరే నీ ఇష్టం' అంటూనే నాకు మంత్రోపదేశం చేశాడు. నేను కొంతకాలం శ్రద్ధగా మంత్రాన్ని సాధన చేశాను. సిద్ధి పొందేలోపుగా నాలో వైరాగ్యం ఉదయించింది. దాంతో నిష్కామంగా తపస్సు చేసుకుంటూ ఉండిపోయాను. నువ్వు కూడా నాలాగే మోక్షం కోరుకో. సుఖపడతావు' అని బోధించాడు.

నేను అప్పటికీ ఆయనకేమీ ఎదురు చెప్పకుండా కొంతకాలంపాటు ఆయనకు సేవలు చేస్తూ గడిపాను. నా భక్తికి ఆయనెంతో సంతోషించాడు. ఏం కావాలో కోరుకోమన్నాడు. 'స్వామీ! మీవద్దనున్న విద్యలు రెండూ నాకు ప్రసాదించండి. వాటితో నేను సంపన్నుణ్ని అవుతాను' అని కోరాను.

దానికాయన.. 'ఈ వయసులో కోరకూడని వాటిని కోరుకున్నావు. నేను ఉపదేశించిన వెంటనే నీకు విద్యలు పట్టుబడతాయి. అయితే ఒక విషయం గుర్తుంచుకో. నీ నోటినిండా పళ్లు ఉన్నప్పుడే ఈ విద్యలు రెండూ నీకు ఫలిస్తాయి. ఒక్క పన్ను ఊడినా ఏమాత్రం ఉపయోగించవు' అంటూ విద్యలు బోధించాడు. నేను ఎంతో ఆనందంగా గురువుకు మొక్కి, కాశీకి పోయాను. మణికర్ణికా ఘట్టంలో స్నానం చేయడానికి వెళుతుండగా కాలు జారిపడ్డాను. దాంతో ముందుపన్ను ఊడిపోయింది. నాకు పట్టరానంత దుఃఖం వచ్చింది. అందరూ దెబ్బ తగిలిందేమో అనుకున్నారు. కానీ, పన్ను పోయినందుకు ఏడుస్తున్నానని తెలిసి, ఎగతాళి చేశారు. పోయిన పన్నుకోసం ఏడ్చి ప్రయోజనం ఏముంది?!.

నా విద్యలు నాకెలాగూ పనికిరాకుండా పోయాయి. పెళ్లి చేసుకుని, నాకు పుట్టబోయే పిల్లలకు నా విద్యలు నేర్పాలని నిర్ణయించుకున్నాను. తగిన పిల్లకోసం వెతుక్కుంటూ ఇంతదూరం వచ్చాను. చూడండి.. ఒక్క పన్ను ఊడిందన్న మాటే కానీ, నేనేమీ ముసలివాణ్ని కాను. అందుచేత మీ అమ్మాయి సావిత్రిని నాకిచ్చి పెళ్లి చేస్తే మీ పేరు చెప్పుకొని వంశం నిలబెట్టుకుంటాను"..

అప్పటిదాకా కామగ్రీవుడు చెప్పిన కథ విని, భట్టపాదుడు తలపంకించాడు. కొంచెంసేపు మౌనం వహించాడు. ఆ తరువాత..

"వెనకటికి ఒకావిడకు 'నీ కూతురి కడుపున చక్రవర్తి పుడతాడు' అని ఎవరో జోస్యం చెప్పారట. ఆ మాట చాటుగా విన్నవాడొకడు.. తాను శివుడినుంచి వరం పొందానని, తనకు పుట్టబోయే కొడుకు చక్రవర్తి అవుతాడని నమ్మబలికాడట. ముక్కూమొఖం తెలియని అతనికి.. ఆ అమాయకపు తల్లి తన కూతురినిచ్చి పెళ్లి చేసింది. ఆనక వీడు దర్జాగా ఓ కొడుకుని కని.. 'చక్రవర్తి' అని పేరుపెట్టాడట. అలా తన వరం సార్థకమైందని నలుగురికీ చెప్పాడట. మీరు చెప్పింది కూడా అలాగే ఉంది. ఏవేవో విద్యలు తెలుసని చెబుతున్నారు. అందులో నిజమెంతో తెలియదు. తెలిసినా మీలాంటి వృద్ధుడికి.. నా కూతురిని ఇవ్వలేను" అని తెగేసి చెప్పాడు.

కామగ్రీవుడు చేసేదేం లేక, ఆ ఊరినుంచి కదిలాడు.

పొలిమేరలకు చేరుకునేసరికి, భట్టపాదుని శిష్యులిద్దరు భద్రుడు, శరభుడు అనేవాళ్లు కామగ్రీవుణ్ని కలుసుకున్నారు. వాళ్లిద్దరూ అంతకుముందు తమ గురువుతో అతను జరిపిన సంభాషణను చాటుగా విన్నారు. అతని వద్దనున్న విద్యలను ఆశించి వచ్చారు.

"ఏమిటి అబ్బాయిలూ! మీ గురువుగారు మనసు మార్చుకున్నాడా!? నాకు పిల్లనిస్తానంటున్నాడా?!" అని ప్రశ్నించాడు.

అందుకు భద్రుడు.. "లేదు స్వామీ! మీ సంబంధం చాలా మంచిదని, మా గురువుగారికి ఎంతో చెప్పిచూశాం. కానీ ఆయన మా మాటలు వినిపించుకోలేదు. మీకెలాగైనా పెళ్లి చేసితీరాలని మాకిద్దరికీ గట్టి సంకల్పం కలిగింది. అందుకే వెంటబడి వచ్చాం. దయచేసి మమ్మల్ని మీ శిష్యులుగా స్వీకరించండి. మీతో కూడా ఉండి, మీ గురించి గొప్పగా చెప్పి.. మీ పెళ్లి జరిగేలా చూస్తాం" అని చెప్పాడు. కామగ్రీవుడు అయిష్టంగానే అంగీకరించాడు. భద్ర, శరభులిద్దరూ కామగ్రీవుని వెంట అనేక గ్రామాలు తిరిగారు. ఎక్కడ మంచి సంబంధం ఉందని తెలిసినా వెళ్లి, తమ గురువు గురించి పెళ్లివాళ్ల వద్ద గొప్పగా పొగిడి చెప్పేవాళ్లు. కామగ్రీవుని పరోక్షంలో.. 'ఆయన ముసలివాడు. మీ పిల్లను ఇవ్వవద్దు' అని చెప్పేవాళ్లు.

ఎంతకాలం ప్రయత్నించినా కామగ్రీవునికి ఒక్క సంబంధమూ కుదరలేదు. చివరికి అతనికి అంత్యకాలం సమీపించింది. చనిపోయేముందు శిష్యులిద్దరూ బతిమాలుకున్నారు. దాంతో వృథా పోనివ్వడం ఎందుకని.. కామగ్రీవుడు తన ఇంద్రజాల విద్యను భద్రునికి, పరకాయప్రవేశ విద్యను శరభునికి ఇచ్చి తనువు చాలించాడు. ఆ తరువాత ఒకనాడు శరభుడు.. "మిత్రమా! నాకు మొదటినుంచీ ఇంద్రజాలం అంటే అభిమానం. కానీ, గురువుగారు ఆ విద్య నాకివ్వలేదు. మనం విద్యలు మార్చుకుందామా?" అని అడిగాడు.

అందుకు భద్రుడు.. "సరే.. ముందుగా నువ్వు నీ విద్యను నాకివ్వు. ఆ తరువాత నేనిస్తాను" అన్నాడు. "తీరా నేనిచ్చిన తరువాత.. నువ్వు ఇవ్వకుండా పారిపోతే నా గతేం కాను".. అనుమాన పడ్డాడు శరభుడు.

"ఎందుకొచ్చిన గోల?! గురువుగారు మనకు ఆ విద్యలే ఏరికోరి ఎందుకిచ్చారో తెలియదు. మధ్యలో మార్చుకోవడం ఎందుకు? ఇలాగే కొనసాగుదాం" అన్నాడు భద్రుడు చివరగా. కానీ, శరభుడు విడిచిపెట్టలేదు. వద్దన్న కొద్దీ వెంటబడసాగాడు.

కనాడు ఇద్దరూ అడవిమార్గం వెంట వెళుతుండగా.. భద్రుడు తన ఇంద్రజాల విద్యతో ఒక పట్టణాన్ని సృష్టించాడు. విశాలమైన రాజవీధులతో, రత్నాల మేడలతో, మనోహరమైన రథాలు, అశ్వాలు, పల్లకీలతో ఆ పట్టణం అలరారుతున్నది. రాజభటులు ఉద్వేగంతో పరుగులు పెడుతున్నారు. కొందరు శరభుని వద్దకు వచ్చి.. "అయ్యా! మీకేమైనా వైద్యం తెలుసా? మా మహారాజుగారికి ప్రాణాల మీదకు వచ్చింది. రక్షించగలరా?" అని అడిగారు. శరభుడు తనకు వైద్యం తెలుసునంటూ వారితోపాటు రాజభవనానికి వెళ్లాడు. అప్పటికే రాజు మరణించాడు. ఇదే మంచిసమయం అని భావించి, శరభుడు తన శరీరాన్ని వేరేచోట దాచిపెట్టి, ఆ రాజు శరీరంలో పరకాయ ప్రవేశ విద్యద్వారా ప్రవేశించాడుఅతని చర్యలన్నీ రహస్యంగా గమనిస్తున్న భద్రుడు.. దాచిపెట్టిన శరభుని శరీరాన్ని తలకిందులుగా ఒక చెట్టుకు కట్టేశాడు. తన దారిన తాను పోయాడు. ఒకరోజు గడిచింది. ఇంద్రజాలం ముగిసిపోయింది. కపటరాజు దేహం మాయమైపోయింది. శరభుడు నిలవలేక, తిరిగి తన దేహంలోకి వచ్చేశాడు. అప్పటికి తాను తలకిందులుగా వేలాడుతుండటాన్ని గమనించి..'అయ్యో! ఇది నిజమైన పట్టణమని నమ్మి ఎంత మోసపోయాను?! ఇక మీదట ఆ మాయలమారి భద్రుని వెంట తిరగకూడదు' అనుకున్నాడు.

## అరశేతుల ఎంటికలు ఎందుకు మొలవవో గమ్మతిగా జెప్పిన బీర్బల్



చెన్నాల్రామలింగంను కిష్ణదేవరాయలు ఎట్ల గొట్టుగొట్టుగ అడుగుతుండెనో.. అకుబరు గూడ బీరుబలును గట్లనే అడుగుతుండె. గట్లనె ఒకపారి అందరు దివానంల గూకొని ఉన్నరు. అందరు సలాం బెట్టినంక, అకుబరు.. "ఇగో బీరుబల్! నాకొక ముచ్చట దెల్సుకోవాలనుంది. నువ్వు మస్తు దిమాకున్నాయినెవు గదా! జరంత జెప్పు. నువ్వు అచ్చంగ జెప్తే ఇనాం గూడ ఇత్త" అన్నడు. బీరుబలుకు తప్పదాయె! "గట్లనే హుజూర్! అడుగుండ్లి.. కోషిశ్ జేత్త" అన్నడు బీరుబలు వంగివంగి సలాం జేసుకుంట. "ఏం లేదు! మస్తు దినాలకెల్లి నా మతిల ఓ ముచ్చటున్నది. ఎంతకు సమజయితలేదు. సోచాయించి.. సోచాయించి దిమాక్ ఖరాబ్ అయితంది. అందుకే ఆకరుకు నిన్నడుగుతున్న. నా పెయ్యి మీద అన్ని తావులల్ల ఎంటికెలుంటయి గద.. అంటె నెత్తి మీద జుట్టు.. కండ్ల బొమ్మలు.. చాతి మీద, చేతి మీద, చెవుల మీద, ముక్కు మీద.. ఇట్ల ఒక్కోల్లకు ఒక్కోతాన ఉన్నయి గదా! మరి నా అరిశేతులల్ల ఎందుకు లెవ్వు!?" అంట అడిగిండు. బీరుబలు దిమాక్ ఎక్వ ఉన్నోడాయె. ఏదన్నా రాజుతోని ముచ్చటనాయె.. "హుజూర్! దానాలు శేశి శేశి.. మీ అరిశేతులల్ల ఎంటికలు మొలుత్తలేవు. మీ దానాలు గసోంటియి మరి" అన్నడు. అకుబరు గూడా తెలివితక్వోడేం గాకపాయె.. "గట్లనా.. అయితే మరి నీ శేతులల్ల ఎంటికలు ఎందుకు లేవు!?" అంట అడిగిండు. ఎంటనే బీరుబలు.. "హుజూర్! మీరిచ్చిన దానాలు పట్టిపట్టి నా శేతులల్ల గూడ మొలువవలే! అంతా మీ దయ హుజూర్!" అంట అన్నడు. మస్తు మెచ్చిన అకుబరు బల్లె ఇనామిచ్చిండు బీరుబలుకు.


## ఎక్స్‌కర్షన్ వెళ్తానంటే.. నాన్న ఎప్పట్లాగే

# 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్మూ ఇచ్చాడు..

నేనెప్పుడూ మా డిప్యూటీ హెడ్‌మాస్టర్ వరదారెడ్డి సార్‌ను.. "ఎందుకు సార్ మన బళ్లె మమ్ములను ఎక్స్‌కర్షన్‌కు అసల్కే పంపరు?" అని అడిగేదాన్ని. దానికాయన నవ్వి.. "తరువాత చెప్త!" అంటూ చాలా కూల్‌గా దాటవేసేవారు. ఓసారి గట్టిగానే అడిగాను. "అన్ని స్కూళ్లలో పిల్లలనుఎక్కడికన్న ఎక్స్‌కర్షన్ పంపుతరట గద సార్! మీరు ఎందుకు పంపరు?" అని.

ఈసారి ఆయన దాటవేయలేదు. "మన బళ్లె మొగపిల్లలు, ఆడపిల్లలు కల్సి చదువుకుంటరు. మొగపిల్లలను పంపి.. ఆడపిల్లలను పంపకుంటె అదొక లొల్లి. పంపిస్తే వయసుల ఉన్న పోరలు ఆడపిల్లల ఎంబడి వడుదు, లవ్‌లెటర్లు.. ఇంకో లొల్లి! అది గాకుండ మనోళ్లు నీళ్లను జూస్తె ఆగరు. అండ్ల మునిగి సస్తే ఎవలు జిమ్మెదారీ?! చెట్లెక్కుతరు, గుట్టలెక్కుతరు.. మోరుదోపు ఏషాలేసి కాలో చెయ్యో ఇరగ్గొట్టుకుంటరు. ఊరు గాని ఊళ్లె ఎవలు సావాలె? నువ్వు చిన్నపిల్లవు, నీకు తెల్వదు. మీ నాన పెద్ద దొరేనాయె.. మీరు మీరు పోరాదుండి!".. అంటూ కడుపు నిండాక, పెరుగన్నం కలిపి నోట్లో పెట్టినంత వివరంగా చెప్పాడు. నాకు సగం అర్థం అయి సగం కాకపోయినా.. 'అయ్యో! సారుకు ఎంత కష్టం! ఎన్ని ఆలోచించాలె మా కోసం!' అనుకుని ఊరుకున్నాను. ఆ తరువాత నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు మాకు తెలుగు చెప్పే సదాశివరావు సార్, ఇంకా కొందరు విశ్వ హిందూ పరిషత్‌వాళ్లు కలిసి శ్రీశైలం, నాగార్జునసాగర్ ట్రిప్ ఏర్పాటు చేశారు. కొందరు టీచర్ల కుటుంబాలను కూడా తీసుకు వచ్చారు. అది స్కూల్ తరఫున ఏర్పాటుచేసిన ఎక్స్‌కర్షన్ కాదుగానీ, బస్సు నిండటం కోసం కొందరు విద్యార్థులను కూడా తీసుకెళ్లాలని నిర్ణయించి, గొప్ప డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చారు. పెద్దవాళ్లకు ఎంత తీసుకున్నారో చెప్పలేదు. విద్యార్థుల్లో ఎవరైనా వస్తే మాత్రం.. డబ్బు అయిదు రూపాయలు కడితే చాలు! తిండికీ, ఏవైనా కొనుక్కోవడానికీ ఎక్స్‌ట్రా ఎవరి డబ్బులు వాళ్లే పెట్టుకోవాలి. అయితే అప్పట్లో ఆ డబ్బు కట్టే స్తోమత కూడా చాలామందికి లేదు. మేమేమీ మినహాయింపు కాదు. ఆ ట్రిప్‌కు వెళ్లాలని నాకు ఎందుకో బాగా అనిపించింది. నాగార్జునసాగర్ గురించి సాంఘిక శాస్త్రంలో 'బహుళార్థ సాధక ప్రాజెక్టులు' అనే పాఠంలో చదువుకున్నాను గనుక తప్పకుండా చూడాలని కోరిక. అసలు అదనే కాదు.. ఎటైనా కొత్త ప్రదేశం వెళ్లాలని. ఏ ఊరైనా పర్వాలేదు.. ఓ కొత్త ప్లేస్ చూడాలి. అంతే! ఇంట్లో అడిగితే.. నాన్న ఎప్పట్లాగే 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్మూ ఇచ్చాడు. అదీ.. చాలా సున్నితంగా!

"ఇప్పుడు వరి కోతలయితున్నయ్! అంబ్బ నాక జీత గాళ్లకం జీతాలిచ్చి, కొన్ని ఒడ్లు బియ్యం పట్టిచ్చి, కడుమవి అమ్మినాక పైసలొస్తె అట్లనే పోదువు తియ్యి!" అన్నడు. మధ్యలో పీల్వయ్ సేటు (పంటకు ముందే అప్పిచ్చి.. పంట వచ్చాక ఎక్కువ వడ్లు వసూలుచేసే వ్యాపారి)కే ఎక్కువ డబ్బులు పోయే స్టెప్ నాన్న నాకు చెప్పలేదు. 'రాముడు మంచి బాలిక' (నా పేరు రాముడు కూడా) గనుక కన్విన్స్ అయి ఊరుకున్నాను.



ఈలోగా టీచర్ల పిల్లల్లో మా దోస్తులు కొందరు.. "ఏయ్ రమా! మేం ఎక్స్‌కర్షన్ పోతున్నం. నువ్ ఒస్తలేవా నోయ్?! అరె.. మంచిగుంటదట పోదాం రారాదబ్బా! నువ్ చూసినవన్ని రాస్తవ్ గద. కిటికీ పక్కన సీట్ తీసుకో కావాల్నంటె! మంచి డ్రెస్సులు తెచ్చుకో! తినేటందుకు అప్పాలు గిట్ల మేం తెస్తం తియ్యి!".. అంటూ నా కలలు కూడా వాళ్లే ఈస్ట్‌మన్ కలర్‌లో కనడం మొదలుపెట్టారు. నాకు ఇజ్జత్‌కే సవాల్ అయింది. అమ్మను ఆశ్రయించాను. ఎప్పుడూ అత్యవసర నిధి నుంచి గ్రాంట్ మంజూరు చేసే అమ్మ కూడా.. "ఏదో బట్టలు సదిరి పెడ్త. అప్పాలు చేసిస్త గనీ.. గన్ని పైసలు నా దగ్గర లెవ్వు బిడ్డా!" అని చేతులెత్తేసింది. వెంటనే నేనొక కార్యాచరణకు సిద్ధపడ్డాను. అలకలూ, అన్నం తినకుండా పడుకోవడాలూ మనకు జాన్తా నై! ఏదిచేసినా తిండి రొటీన్ దెబ్బతినకూడదు. ఆ ముందు నెలలోనే 'మల్లమ్మ కథ' అనే పాత సినిమా మా జయలక్ష్మీ టాకీసులో చూసిన అనుభవంతో.. ఇక 'జై శారదా!' అనుకుని.. లేచాక పళ్లు తోముకునే దగ్గరినుంచీ స్కూల్‌కు తయారవుతూ అమ్మతో జడలు వేయించుకున్నా, స్కూల్ నుంచి ఇంటికి వచ్చాకా, రాత్రి భోజనానికి పిలిచినా, పడుకునే ముందు కూడా.. ఓ మూడ్రోజులు "శ్రీశైలా మల్లయ్యా! దైవమే నీవయ్యా! శ్రీభ్రమరాంబతో వెలసిన జంగమయ్యా!" అంటూ ఆ సిన్మాలోని పాటను తారస్థాయిలో పాడటం మొదలుపెట్టాను.

ఈ రకమైన హింస వాళ్లు ఊహించలేదు. అయినా వాళ్లేమీ చేయలేకపోయారు. చివరికి ఆ గోల పడలేక మా నానమ్మ.. "చిన్నపిల్లను ఎంతకని సతాయిస్తరు?! పాపం ఊరికె మిడుకుతున్నది! బస్సుకు కట్టే పైసలు నేనిస్త తియ్యి! పై ఖర్చులు మీ నాన్ననో, అమ్మనో అడుక్కో!" అని దీక్షను విరమింపజేసింది. అలా.. మొత్తానికి నా ఎక్స్‌కర్షన్ ప్రయాణం ఖాయం అయింది.